REGISTERED No. 1118

ఆంధ్రపత్రిక

313776

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౨౪ Vol. 24

చెన్నపట్టణము 1937-వ సం॥ మే నెల 28-వ తేది శుక్రవారము
(ఈశ్వరనామ సంవత్సరము వైశాఖ బహుళ తృతీయ)
MADRAS FRIDAY 28th MAY 1937

సంచిక ౪౭ No. 47

ఆంధ్రదినపత్రిక

పోరుగూరివారికి	
సంవత్సరమునకు	24 0 0
అరుమాసములకు	12 0 0
మూడుమాసములకు	6 4 0
మాసమునకు	2 2 0
చెన్నపట్నంవారికి	
సంవత్సరమునకు	20 0 0
ఆరుమాసములకు	10 0 0
మూడుమాసములకు	5 4 0
మాసమునకు	1 12 0

పోస్టేజీద్వారా తీసికొనువారికి వెల 1-కి రు. 2-0-0

వారపత్రిక

సంవత్సరచందా	4 0 0

వారపత్రిక సంవత్సరమునకు తక్కువ చందాపు పంపబడదు.

సంవత్సరాది సంచికలు

దినపత్రిక చందాదారులకు	1 0 0
వారపత్రిక „	1 0 0
చందాదారులు కానివారికి	2 0 0
సంచికల సంపుటకు టపాల ఖర్చులు ప్రతి 1-కి	0 6 0

భారతి సచిత్రమాసపత్రిక

సంవత్సర చందా	6 0 0
అర్ధసంవత్సర చందా	3 0 0
విడిపత్రిక	0 8 0

గజ్జికి తైలము

వెల డబ్బీ 1-కి రు 0-4-0.
ఒక డబ్బీమాత్రమూ కావలసినవారు 0-7-0 అ. స్టాంపు ముందుగా పంపగోరెదము.
1 నుండి 8 డబ్బీలకు పోస్టేజి 0-5-0 అణాలు ప్రత్యేకము

గజ్జి, చీడ, శరీరమంతట వ్యాపించి ముఖ్యముగ చిన్న పిల్లలకు విశేష బాధను గలిగించుచున్నవి. ఈ తైలము సూలుగుపూటలు రాచిన గజ్జి, చీడ, తిలుము, జిల మొదలగునవి నశించును. తప్పక పనిజేయును.

రోమనూరి

వెల డబ్బీ 1-కి రు 0-8-0 వి. పి. తో 0-14-0

ఈ భస్మమును నీటితో కలిపి పట్టించిన, రోమములు రెండునిమిషములలో మొదలంట రాలిపోవును. దీనివలన చర్మము నలుపెక్కదు, మంట యుండదు. రోమములు రాలిపోవును.

అమృతాంజనంలిమిటెడ్.
బొంబాయి, మదరాసు.

కొక్కోకము

64 చిత్రపటములతో 230 పేజీలు గల పెద్ద పుస్తకము ధర 1-0 0. పోస్టు ఖర్చులు అ. 5 ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు గలవు. మహారాజ బుక్ డిపో, 18 వీటు, జి. టి. మదరాసు.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
బెజవాడ.

అనేకసంవత్సరములనుండి వీరి అనుభవ సిద్ధములైనట్టియు సమస్త వ్యాధులకును అత్యద్భుతముగ పనిచేయునట్టియు "పంచరత్నములనెడి ఔషధములు" (ఈక్రిందివి) వీరిసద్ద దొరకును.

ఆరోగ్యసుధ	తు 1 కి రు 4
సుధానిధిరసము	తు 1 కి రు 4
సర్వామృతరసము	తు 1 కి రు 4
స్త్రీసుధ	తు 1 కి రు 3
బాలసుధ 50 మా సీ 1 కి రు 1	

కొనదలచినవారు పైవారికి వ్రాయగలరు.

ఉడ్వర్డ్స్ గ్రైప్ వాటర్ బిడ్డలకు వేసవి రాత్రుల యందు మంచి నిద్ర నిచ్చును

WOODWARD'S GRIPE WATER
keeps baby well

W. WOODWARD LTD. LONDON, ENGLAND

అమృతాంజనము

నొప్పులకు, బెణుకులకు వజ్రాయుధము.

తేలుమందు

వెల సీసా 1-కి రు 0-8-0

తేలుకాటువలన అపాయము లేదు గాని విశేషబాధ గలదు. తేలుకాటువలన నిమము నెత్తురులో ప్రవేశించదు. బాధ నరములచెంత పెద్దనరమదగ్గరమండిలానట ప్రారంభించును. కుట్టినచోటు ఇంకప్పాయనటుల చేసిన బాధ తగ్గును. తత్రాపక ము నశేకులు పరిశీలించితి. ఇది మిగుల ఘాటుగలిగి నీటివలె నుండును. కెడమండుటకుగాను రబ్బరుబిరడా గల సీసాలో మందు పోయబడినది. కుట్టినచోట కొంచెము మందుపోసిన, బాధ మాయమగును. మందును గలిగియున్న, తాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును. ప్రతియింట నుండదగినది.

అమృతాంజనము లిమిటెడ్
మదరాసు. బొంబాయి.



మీరు నవ్వినపుడు సొబగుగానుండుటకు, దంతములు శుభ్రముగాను మనోహరముగాను కనబడుటకు, మీ పంటి చిగుళ్లను అశ్రద్ధచేయగూడదు. కేవలము దంతమాంసమును బ్రషుతో తోముకొనిన చాలదు. ఫోర్ హాన్సుతో మీ దంతములను చిగుళ్లను తోముకొనవలెను. పండ్లను తెల్లనరుచునట్లును, చిగుళ్లను కాపాడునట్లును, ఈ టూత్ పేస్టులో కొన్ని దినుసులు కలుపబడినవి. చిగుళ్లవాచినస్థితి దంతవైద్యులు వాడు వస్తువులే దీనిలో డాక్టర్ ఫోర్ హాను చేత చేర్చబడినవి.

ముల్లర్, మార్క్లీన్ & కో., ఇన్ కా.
డిపార్టుమెంటు 88 J చర్చిగేట్ స్ట్రీట్, బొంబాయి.
ఆయ్యా ఉచితమాదరిని పంపుడు.
పేరు.....
అడ్రసు.....

Forhan's

పండ్లను శుభ్రపరచును. చిగుళ్లను కాపాడును

మీ పండ్లకు చిగుళ్లకు సరియైన టూత్ పేస్టు
కా. ఆర్. జె. ఫోర్ హాన్సు ప్రక్రియ.

పూర్తిని వారణ

గనేరియా సంబంధ విషక్రిములను చంపి 'గనోక్వెలో' వ్యాధిని మొదలంట రూపుమాపును. సీసా 1-కి రూ. 2-0-0. కేలెండరు ఉచితం.
ఈశ్వర ఫార్మసి, పాలకొల్లు.

తలకు రంగు వేయకుడు

ఈ నూనెను వాడినచో తెల్లబడిన వెంట్రుకలు తుమ్మెద రెక్కలవలె నల్లబడును. లేనిచో ఖరీదుకు రెండింతలు సొమ్ము వాపసు చేయబడును. ఇది బాగుగా పనిచేసినట్లు నిరూపించు సర్టిఫికెట్టు కలవు. తలకొంచెము తెల్లబడిన రు 5/- అ సగముకంటె యెక్కువ తెల్లబడినచో రు 9/-లు. ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో వ్రాయుడు.

Bal Kala Stores,
P. O. Kansi Simri (Darbhanga.)

ప్రసంతకుసుమాకరము

అతిమూత్రము, మధుమేహము, తెల్లకుసుమ, జారుడు వ్యాధులను, సుఖవ్యాధులను, గొట్టును, స్త్రీవ్యాధులను నివారించు శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

రింకోనాన్
(గనేరియాకు)

ఇంజక్షనులు, పిచ్చికారీలు లేవు.
మూడుదినములలో చుక్కలు, మంటపోవును.
సీసా 1-కి రు 2-0-0

పదరాని
(రిజిస్టరు)
స్త్రీలశ్వేతరక్తకుసుమవ్యాధులకు ఋతుస్రావసుధావ్యాధము.
4 ఔన్సులసీసా రు 1-8-0 2 ఔన్సులసీసా 0-10-0
దుర్గా మెడికల్ హాల్, గాంధీనగరం, బెజవాడ.

మద్రాసు స్టాకిస్టులు:—
ఆర్ బట్ అండ్ కో,
కెమిస్టు అండ్ డ్రగిస్టు,
189 మౌంటురోడ్, మద్రాసు.

శ్రీ దుర్గా కళామందిరము, బెజవాడ.

సాయంత్రం గం॥ 6-30.] ప్రతిరోజు రెండు ఆటలు. [రాత్రి గం॥ 9-30.
1937-వ సం॥ మే నెల 27-వ తేది గురువారంనుండి 3 రోజులు మాత్రమే

మద్రాసు ఓరియంటల్ ఫిల్ము వారి టాకీ ఫిల్ము
జార్జి ఆర్లిస్ గారు నటించు
వీరాగ్రేసరుడు

GEORGE ARLISS
IN
"THE IRON DUKE"

30-5-37 తేది నుండి
మదరాస్ నేషనల్ మూవిటోన్ వారి గొప్పపౌరాణిక పిల్ము
మోహినిరుక్మాంగద

ASIA MUTUAL'S NEW LEAD
ASIA MUTUAL'S CERTIFICATE
Solves Problem of SAFE INVESTMENT.

ASIA MUTUAL'S INDUSTRIAL SCHEMES Offer policies ranging from Rs. 125/- to Rs. 1000/- WITH PROFITS but WITHOUT MEDICAL EXAMINATION.

ASIA MUTUAL LIFE SECTION offers EASY CONVERTIBLE LIFE POLICY, ADVANCED ENDOWMENT, DOUBLE ENDOWMENT ETC.

WANTED
Experienced Organisers in Andhra Desha.
On Liberal and Attractive Terms.
Apply to:—Mr. S. C. Sen, B. A.
Branch Manager The Asia Mutual Insurance Co., Ltd.
3, Kondi Chetty Street, G. T. Madras.

మానిసోల్గాసినీ
మాత్రలు
30 మాత్రలు 0-10-0
(పది అణాలు)

[illegible]

తయారీదారులు:—
ఆయుర్వేద వైద్యశాలయు,
[illegible]

నాట్యకళాసంబంధము

'One Hour wit h yc u'' అనే ఫిల్ములో పాల్గొనిన మారిస్ కెవిలియర్, జనిటీ మార్డొనాల్డుగార్లు

సినిమానిర్మాతల కొకమాట !

హాలీవుడ్‌వారవలంబించే పద్ధతులు

"అచుత్‌కన్య"కు విదేశీయుల స్వాగతం

సర్ రిచార్డు టెంపిల్‌గారి అనుభవాలు

సర్ రిచార్డు టెంపిల్

"హాలీవుడ్ ఒక చిహ్నము...ఒక లక్ష్యము ... ఒక ఆదర్శము ... తుణతుణాభివృద్ధికి వివిధనివయశాస్త్ర జ్ఞానపారంగత్వానికి, అద్భుతనకాశాలకు, అమేయమైన శక్తి సామర్థ్యాలకు, అంతులేని పట్టుదలకు హాలీవుడ్ చిహ్నము, లక్ష్యము, ఆదర్శము. హిందూదేశంలో సినిమాపరిశ్రమ ఉన్నతస్థితికి రావాలి అంటే హాలీవుడ్ వారి శాస్త్రపరిజ్ఞానాన్ని, నిర్వహణనైపుణ్యాన్ని మనదేశపు ప్రాడ్యూసరులు అనుసరించకతప్పదు."

* * *

పైమాటలు సర్ రిచార్డు టెంపిల్‌గారివి. సర్ రిచార్డుగారు విజ్ఞానవంతులు, విశేష అనుభవంకలిగినవారు. బొంబయి టాకీసు లిమిటెడు కంపెనీ డైరెక్టరులలో నొకరు. వివిధదేశాలలో వుండే ఫిలిం పరిశ్రమ పరిస్థితు లెలాంటివో స్వయంగా పరిశీలించేందుకు ప్రపంచం యావత్తు పర్యటనచేసి మొన్నటి తిరిగివచ్చారు.

* * *

వీరికిది మొదటిపర్యాయంకాదు ప్రపంచం చుట్టిరావటానికి. ఈ వరకు రెండుయాత్రలు ముగించారు. ఆ యా దేశాలలో ఫిలిం స్టుడియోలను, వాటి కార్యకలాపాన్ని చూచి రావటమే కాకుండా, వాటియొక్క ఆర్థిక స్థితిగతులను కూడా అక్షరింపుచేసుకొని, హిందూదేశపు ఫిలింలు వాటికుండే స్వల్పమైన ఆర్థికావకాశాలలో ప్రపంచాన్నంతా సమ్మోహింపచేస్తున్న హాలీవుడ్ చిత్రాల కళాసౌందర్యాన్ని ఎలా ప్రాప్తింపచేసుకోగలవనే చిక్కును పరిష్కరించటానికే వీరు వెళ్లింది.

* * * *

సర్. రిచార్డుగారు మొట్టమొదట ఇంగ్లండు దేశంలోవుండే స్టుడియోలను సందర్శించారు. "గౌమంట్ బ్రిటిష్" స్టుడియోలలాంటి సుప్రసిద్ధ స్టుడియోలకు వెళ్లి, అక్కడి కర్మకాండ యావత్తూ కండ్లారచూచి, అక్కడి పెద్దలతో విషయాలన్ని సాకల్యంగా చర్చించారు. గతించిన పది సంవత్సరాల్లో బ్రిటిషుఫిలిం పరిశ్రమ అద్భుతంగా అభివృద్ధికాంచింది. బ్రిటిషు చిత్రమంటే, "ఇదే విటి! ఈవికరం" అని నవ్వేవారిప్పుడు ఎవ్వరూ వుండరు.

హాలీవుడ్ వారనుసరిస్తున్న శాస్త్రసంప్రదాయాలను బ్రిటిషు ప్రాడ్యూసెర్లుకూడా అవలంబించటంచాత ఎల్ స్ట్రీ, షెఫర్డ్‌బుష్ అనేరెండు ప్రదేశాల్లోను పర్యావంగసంపన్నమైన రెండు గొప్పస్టుడియో లేర్పడినవి. హాలీవుడ్ నుంచి బ్రిటిష్‌వారులనేకులనారప్పించి, వారితోబాటు అమెరికావారి సాయంకూడా తీసుకుంటూ వుండటం చాత హాలీవుడ్ చిత్రాలకుండే కళాపవిత్రత చాలామట్టుకు బ్రిటిషు చిత్రాలకుకూడా తెచ్చిపెట్టుకున్నారు.

బ్రిటిషు ఫిలింపరిశ్రమ శ్రేష్ఠతను గడించుకోటం చాత, హాలీవుడ్ ప్రపంచంలో అంతటా అతివరకేర్పరచుకొని వున్న అగ్రస్థానం కోల్పోయిందని చెప్పటానికి వీలులేదు. అమెరికా యునైటెడ్ స్టేట్సులో సర్. రిచార్డుగారు మొత్తం నెలపైగా సంచారం చేశారు. మూడు నాలుగు హాలీవుడ్ స్టుడియోలలోనే గడిపారు. ఇప్పటికి కూడా హాలీవుడ్ సినిమాపరిశ్రమలో ప్రపంచం అంతటికీ గురుపీఠం అలంకరిస్తున్నదనే విషయం వారికి ప్రతిరోజూకూడా అనుభవంలోకి వచ్చిందట.

హాలీవుడ్‌లో

హాలీవుడ్‌లో వుండే మెట్రోగోల్డ్విన్ మేయర్, 20 సెంచరీ-ఫాక్సు వార్నరు బ్రదర్సు మొదలైన విశ్వవిఖ్యాతిగాంచిన స్టుడియోలకు సర్.రిచార్డుగారు వెళ్లి చూచారు. అస్టుడియోలలోని వివిధశాఖలు ఏ విధంగా పనిచేస్తుండేది తెలిసికోటానికి వీరికి సమస్తమైన సౌకర్యాలు కలగజేశారు స్టుడియో నిర్వాహకులు. హాలీవుడ్‌కు ప్రపంచంలో ఇంతటి పేరు ప్రఖ్యాతులు వుట్టినే కలగలేదు. ఒకపద్ధతి, ఒక కట్టుబాటు, ఒక విధానము, క్రమం తప్పకుండా పనిచేసే అభ్యాసము ఈ గుణాలే హాలీవుడ్‌యొక్క అద్భుతవిజయానికి ముఖ్య కారణాలు. హాలీవుడ్డులో లక్షలకు లక్షలు చిల్లిగవ్వలకింద వెదజల్లుతూంటారనే భావం కొందరికిక్కడ, కాని, ఒకవేళ అది ఇతరశాఖల్లో వుందో లేదో చెప్పలేము గాని టెక్నికల్ శాఖల్లో మాత్రం చింతాకంతైనా వృథావ్యయం లేదనే చెప్పవచ్చు. 'టెక్నికల్'గా చూస్తే ఆ విషయంలో ప్రావీణ్యం బడయటానికి మానవుడికి ఎంతవరకు సాధ్యమో, అంతవరకు హాలీవుడ్‌వారే సాధించారు.

రిచార్డుగారు హాలీవుడ్‌లో చాలామంది టెక్నిషియనులతోను, నిర్వాహకులతోను కలిసి సంప్రతించారు. వారంతా ఆరుమరలు లేకుండా వీరితో మంచిచెడ్డ మాటాడారు. టెక్నీషియనుల్లో ఒక స్టుడియోవారికి, వేరొక స్టుడియోవారికి రహస్యాలు గాని, ఓర్వలేని తనంగాని కన్పించలేదు. ప్రధానోద్యోగులనేకులతో రిచార్డుగారు హిందూదేశపు స్టుడియోలను గురించి ముచ్చటించారు. మనదేశపు ప్రాడ్యూసరుల కష్టాలు, చిక్కులు వోపికతో ఆలకించి, తమవంతుచిన సలహాలు ఇచ్చారట.

రిచార్డుగారు హాలీవుడ్‌లో తుండే స్టార్‌లను (ప్రసిద్ధనటనటులను) చూడటానికని వెళ్లలేదు. కాబట్టి ఏదోకంటికి కనిపించినవారు తప్పితే, ప్రత్యేకంగా నటులతోపరం వెళ్లి ఎవరినిగాని వారు చూడలేదు. సాధారణంగా హాలీవుడ్ చూడటానికి వెళ్లేవారెవరుగానీ ఈ వ్యామోహానికి లొంగిపోకుండా రాలేరు.

హాలీవుడ్‌లో వుండే రెస్టురెంటులు (ఆహారశాలలు) చిత్రాంతి భవనాలు మొదలైనవాటితో దీటువచ్చేవి ప్రపంచంలో మరెక్కడాలేవు.

గాలి వేంకటేశ్వరరావుగారు

వీరు ఫిలిం పరిశ్రమలో మూడు సంవత్సరాలుగ ఎడతెగకుండా, ఉత్సాహంతోనూ, శ్రద్ధతోనూ పరిశ్రమచేస్తున్నయువకులు. వేల్ పిక్చర్స్ స్టుడియోలలో తయారయిన కృష్ణలీలలు, మాయాబజారు అనే రెండు చిత్రాలకి డైరెక్షనులోను, ఎడిటింగులోను సహాయంగావు డి పనిచేసి, స్టుడియో నిర్వాహకులు వ్యక్తీయ పి. వి. దాసుగారి మెప్పును గడించారు. వేల్ పిక్చర్స్‌వారిచే తయారుచేయబడిన అరవ ఫిలిమ్సులోకూడా వీరు పనిచేసి మంచి అనుభవాన్ని సంపాదించారు. అదే స్టుడియోలో మ్యూజిక్ డైరెక్టరయిన శ్రీ గాలి వెంకటేశ్వరరావుగారి పోటగుల, స్వయంగా సంగీతంలో, హార్మోనియం వగైరా వాయించటంలోను పరిచయం వున్నవారు.

కాని, వీటికి విచక్షణమైన ఛార్జీలు. హాలీవుడ్‌లో తాత్కాలికంగా నివసించటానికి ఒక యిల్లు దొరకాలిఅంటే తల్లకిందులుగా తపస్సు చేయాలి. హోటల్సులో భోంచేస్తూ, కాఫీహోటల్సులో కడుపుకింత వేస్తూ కాలక్షేపం చేయటం, ఏ శ్రీమంతుఆశోతప్పితే అంతంతవాళ్లకు అందుబాటులో వుండే విషయం మాత్రంకాదు.

సర్ రిచార్డు టెంపిల్‌గారు హాలీవుడ్‌లో వుండగా, భారతదేశపు సినిమా పరిశ్రమనుగూర్చి అక్కడి ఫిలిం నిర్వాహకులనేకులతో ముచ్చటించారు. బొంబయి టాకీసువారు తయారుచేసిన చిత్రాలకు సంబంధించిన ఫోటోలను కొన్నింటిని రిచార్డుగారు తమవెంట తీసుకెళ్లి అక్కడివారికి చూపెట్టారు. వాటిని చూచి, హిందూదేశంలో ఫిలిం పరిశ్రమ ఇంతలోనే ఇంతటి అభివృద్ధి ఎలా చెందిందా అని వారంతటా ఆశ్చర్యపోయినారు. ఒక్కొక్క ఫిలింకు సంబంధించిన ఫోటోలన్నీ వరుసగా కథానక్రమణిక ప్రకారం ఏర్పాటు చేయబడి వారికి చూపెట్టబడినవి. ఒక్క బాంబేటాకీసువారు మాత్రమేకాక, ఇలాంటి ఉత్తమతరగతికి చెందిన చిత్రాలను తయారుచేశే స్టుడియోలు ఇండియాలో, ఇంకా అనేకంగా వున్నవని చెప్పినప్పుడు హాలీవుడ్ స్టుడియోల వారు చాలా సంతోషించారు.

హిందూదేశపు గ్రామజీవితం

"అచుత్‌కన్య" ఫిలింయొక్క ఫోటోలు చూచి వారంతా ముక్కుమీద వేలెట్టుకున్నారు. గ్రామాల్లో జనసామాన్యం ఎలా జీవించేది హిందూదేశ పరిస్థితులు వారెరుగరు కాబట్టి, ఈ చిత్రం గ్రామజీవితాన్ని యథార్థంగా ప్రతిబింబింపచేస్తున్నదికాబట్టి, ఈ చిత్రాలంటే వారెంతో ఆసక్తి కన్పరిచారు; రిచార్డుగారు వెళ్లినదేశాల్లో అంతటా; హాలీవుడ్, ఇంగ్లండు, కనడా, అమెరికా, జపాను, చైనావొకటేమిటి ప్రతిదేశంలోనూ, చివరకు స్టేమరులోనూ ఈ "అచుత్ కన్య"ఫిలిం ఫోటోలను చూచినవారిలో ఆకథను చెప్పవలసిందిగా వారిని కోరనివారు లేరు, ఆకథ విన్న తరువాత వారిలోకలిగిన ఉత్సాహమూ సామాన్యంకాదు. భారత గ్రామ జీవితంలో వుండే నిరాడంబరమైన నిస్తులమైన ఆసౌందర్యం విదేశీయులకే కాదు, భారతదేశంలో వుండే వారికే చాలామందికి గోచరంకాదు. ఈపల్లెటూళ్లే నిస్కల్మషకళాకాంతులను కనిపెట్టలేక విదేశీ సంప్రదాయాలను అర్థంలేకుండా అనుకరిస్తుంటారని రిచార్డుగారి అభిప్రాయం. ఈఫోటోగ్రాఫులను చూచి విదేశీయులు ప్రకటించిన ఉత్సాహాన్నిబట్టి, చక్కటి భారతదేశపు ఫిలిములకు

మాస్టర్ అప్పు

మాస్టర్, మనహార్ బర్వేగారి శిష్యులు. హిందూస్థానీ సంగీతమందు నక్కలనికృషి చేసి అహమద్ సర్‌గాయన, వాదన విద్యాలయమందు సంగీతపు డిప్లొమాను బడిసినవారు. సుమారువది సంవత్సరములు వయస్సు. అరవలయ్యను హిందూస్థానీ గానమందు జిట్టలైరి. త్వరలో సినిమాయందు ప్రవేశింపనున్నారు.

అమెరికా మొదలైన విదేశాలలో ప్రదర్శనానికి అవకాశం వుందని చెప్పవచ్చు. ఐతే, డిస్ట్రిబ్యూటరులు, ప్రదర్శకులు ఆదేశాల్లో ఎంతవరకు మనకులభిస్తారు అనేది కొంతచిక్కు విషయమే, అదివ్యాపార సంబంధమైన సమస్య కాబట్టి.

వ్యాపారసంబంధమైన ఈచిక్కు ఎలాగో మనం పరిష్కరించుకోవాలితూ, నిజమైన, కళాస్వరూపమైన, శాస్త్రరీత్యా లోపరహితమైన హిందూదేశపు ఫిలింలకు విదేశాల్లో విశేషమైన జనాదరణ కలుగుతుందనటానికి సందియం లేదు. భారతదేశాన్నుగురించి, భారతప్రజలనుగురించి, వారి విజ్ఞానాన్నిగురించి ఎక్కువగా తెలిసికోవలెనే జిజ్ఞాస ప్రతిదేశంలోనూ ఇప్పుడధికంగా వున్నది. సరియైన ఫిలిం తయారు చేసి విదేశాలకంపినట్లయితే నూరుమంది ఉపన్యాసకులకంటె ఒక్క చిత్రంద్వారా భారతదేశం యొక్క అంతరాత్మ పరదేశవాసులకు చక్కగా అర్థమవుతుంది.

* * *

కొన్ని సలహాలు

సర్ రిచార్డుగారు తాము గడించిన విశేషానుభవంవల్ల హిందూదేశపు సినిమాలవారికి కొన్ని సలహా లివ్వకలుగుతున్నారు. అవి ఏవంటే:—

"కేవలం తమాషా చూద్దామనిగాని, ఉద్యోగం దొరుకుతుందనిగాని హాలీవుడ్ కెవ్వరుగాని వెళ్లరాదు. ఈరెండుతరగతులవారితో హాలీవుడ్‌వారు విసిగి, బేజారి పోయినారు. ఇలాంటివారితో వారి కేమాత్రం అవసరం లేనేలేదు. అందుకు వారి నవలసిందికూడా ఏమీ లేదు."

"అక్కడికి వెళ్లి నేర్చుకోవలసింది ఏమైనా వుండేపక్షంలో అది తెలుసుకో గలందులకు తగిన శాస్త్రపరిజ్ఞానం అలవరచుకొని వెళ్లటం చాలా అవసరం."

"Black Room" అనుఫిల్ములో పాల్గొనిన బోరిస్ కార్లాఫ్ వగైరా

విడాకులు

(*)

నూతన సాంఘికనాటకము

శ్రీ గ్రంథికన్నయ్య

ఇటీవల, కాలేజిగరల్ నాటకం, రంగస్థలం నుండి విరమించాక, సూపరన్ బి. ఏ.; ఓల్డ్లీడాటర్ పతితపావన మొదలయిన కొన్ని సాంఘికనాటకాలు రంగస్థలం యెక్కాయి. మొన్న బెజవాడలో జరిగిన ఒరిమత్తులో "విడాకులు" అనే నాటకము ప్రేక్షకులమెప్పు పొందింది. ఈనాటకం ఉక్కిన నాటకాలకంటె అనేక విధాల ఉత్కృష్టంగా ఉందని చూచినవారికి తెలుస్తుంది. ఈనాటకము రచించిన డా॥ గుళ్లపల్లి నారాయణమూర్తిగారు ఆంధ్రులకు చిరపరిచితులు. వీరువ్రాసిన ఆరోగ్యశాస్త్రము అనేగ్రంథానికి, ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు 750లు బహుమతి యిచ్చారు. ఇవిగాక వారికి, వృత్తి ఒత్తిడిలో తీరుబడి కలిగినప్పుడు కథలూ పద్యాలూ, వ్రాసేవారు. వారరచనలు భారతి మొదలయిన పత్రికలలో ప్రచురింపబడ్డాయి. డాక్టరు వృత్తిలోవుండి ఆంధ్రభాషాసేవ చేయుచపే కాకుండా వీరు హిందీ చక్కగా అభ్యసించి 1931 లో ఉత్తరహిందూస్థానంవెళ్లిన హిందీప్రేమీయాత్రీమండలిలో సభ్యులుగావెళ్లి అచ్చటి విశేషాలన్నీ ఆంధ్రపత్రికద్వారా మనకు తెలియజేశేరు. డాక్టరులలో నాట్యకళాభిరుచి గలవారు చాలమంది ఉన్నారు. డా॥ నారాయణమూర్తిగారు చెన్నపట్నంలో చదువుకొన్న కాలంలో డా॥ గోవిందరాజు సుబ్బారావు గారితో కలిసి, కంఠాభరణంలో సుందరి, కన్యాశుల్కంలో మధురవాణి, ప్రతాపరుద్రీయంలో రాణి, నటి మొదలగు పాత్రలు ధరించి ప్రశంసాపాత్రులు. తరువాత వృత్తిలోపడి అవకాశాలు లేక రంగస్థలం యెక్కకపోయినా, తరుచు నాట్యకళా పరిమత్తులను హాజరవుతూ తాము యభిరుచిని పోషించుకుంటున్నారు.

రంగస్థలానుభవము కలవారు నాటకంవ్రాస్తే నిర్దుష్టంగావుండడాని కవకాశముంది. నటఖిలనాటకబాధకాలు తెలిసినవారు కవులయి వ్రాసిన నాటకాలే ఎక్కువ ప్రదర్శనయోగ్యంగా ఉంటాయి. రచన అభినయానికి ఉపయోగకారిగా వుండవలెనుగాని దాన్ని చంపకూడదు. అనేక ఆంగ్లేయ నాటకాలు చదివి, వందలకొద్దీ నాటకాలను విమర్శనదృష్టితో చూచి, తమ నటనానుభవము జోడించి వీరు "విడాకులు" నాటకం రచించారు. రచనలో స్వగతాలు జనాంతికాలు లేకుండా, ఎక్కువగా పద్యాలు, పాటలూ లేకుండా, కన్నాకులాన్ని మరిపిస్తూన్న శిష్ట వ్యవహారికభాషలో వ్రాసిన ఈ నాటకం, ఆ ప్రదర్శనంలో విప్లవం కలిగించి, నూతనసృష్టికి దారితీసింది. ఇతివృత్తం పాతపడిపోయిన బూర్జువివాహాలు, పితంతువివాహాలు, కన్యాశుల్కం, వరశుల్కం వంటివి కాక, స్త్రీ ఉద్యమం, దానికి సంబంధించిన సోషియలిజమ్, విడాకుల చట్టం మొదలగు మహిళా సభలలో మన స్త్రీలు నెదుర్కొనుచున్న సమస్యల చర్చలతో నిండి, ప్రస్తుత దేశపరిస్థితులను ప్రతిబింబిస్తూంది. భర్తకు భార్య దాసి అనే భావం పోయి, ఇద్దరూ సమాన పాత్రలలో ఉన్నప్పుడే హితులను ఇప్పుడు విద్యావంతులకు కలుగుచున్న భావం ఈనాటకంలో చక్కగా చిత్రింపబడింది. విడాకులచట్టం అమలులోకి వస్తే మన సాంఘిక ఆర్థిక పరిస్థితులనుబట్టి కలిగే అనర్థాలు చక్కగా చిత్రించేరు. భర్తలమీద ఆధారపడకుండా తమ జీవితం తాము గడుపుకోగలిగిన స్త్రీలకి విడాకుల హక్కు కావలిస్తే, వారు స్వేచ్ఛమునూరేజి ఉక్తప్రకారం వివాహం చేసుకోడం మంచిదనియు, విడాకుల చట్టం సర్వసామాన్యమైతే, అంతిమవరకు హాలీవుడ్‌వారే సాధించారు.

"ఏదైనా ఇతరులనుండి మనం నేర్చుకుందామనేభావంతో వెళ్లండి కాని, ఇతరులకు నేర్పేతామనే బుద్ధితో వెళ్లకండి. మీవల్ల నేర్చుకోగలిగేది ఏదైనావుంటే, వారే అనిమయం తెలుసుకుంటారు. అది మీవల్ల నేర్చుకోటానికి వారి కెలాంటి ఆభిజాత్యంగానిలేదు."

"మీరు నిష్కపటస్వభావులని వారు తెలుసుకోకలిగితే వారికంటె నిష్కపటంగా ప్రవర్తించేవారుండరు."

"హిందూదేశంలో మనం తయారుచేసే చిత్రాలు ఇంతతక్కువ ఖర్చుతో ఇంతకంటె ఉత్తమంగా విదేశీ ప్రాడ్యూసరులైనా సరే తయారు చేయలేరు. హిందూదేశపు ఫిలింపరిశ్రమకు, హిందూదేశాని కంతకూ ఈ ఉత్తమ చిత్రాలు కీర్తిసంధాయకములు. ఏవిధంగా చూచినప్పటికీ విదేశాల్లో ప్రదర్శించటానికి మనచిత్రాలు యోగ్యమైనవని చెప్పటాని కాట్టి సందేహమూ లేదు. కాని, భారతదేశపు ఫిలిం నిర్వాహకులు అడుగువ అలవరచుకోవాలి.

హిందూదేశంలో వుండే టెక్నీషియనులు కొన్ని సెలలుగాదు, అనేక సంవత్సరాలు నేర్చుకోటానికీ, పరిశ్రమ చేయటానికీ సంసిద్ధపడాలి. అలాచేసినప్పుడు వారు భయపడవలసిన పనేమీ లేదు. భారతదేశపు టెక్నీషియనులకు శక్తిసామర్థ్యాలు లేకపోలేదు. అందుచేత అనుభవం మీద అగ్రస్థానం అలంకరించటానికి అభ్యంతరమూ లేదు." (టైమ్స్ ఆఫ్ యిండియా)

నెల్లూరు శ్రీ రామఫిల్ముసు వారి చిత్రనళీయం లేక నలదమయంతి త్వరలో రాబోవుచున్నది.

న్యంగా అందరికీ పనికివచ్చేటట్టు హింమాలాలో చేర్చరాదనియూ పలహా ఇస్తూ, ఆ సమస్య నీవధంగా పాధించేదు గ్రంథకర్త శ్రీతల్లావజ్ఝల శివశంకరశాస్త్రిగారు విరి నాటకంచదివి ఈ విధంగా అభిప్రాయమిచ్చేరు. "మీ 'విడాకులు' నాటకం వ్రాతప్రతిని నేను శ్రద్ధగా చదివి ఆనందించినాను. మీరు సమస్యనుచక్కగా ప్రస్ఫుటంచే పాత్రలను చక్కగా పోషించినారు. భావ జీవంతో చురుకుగా నడిచింది. కథ చురుకుగా నడుస్తూందిగనుకను, పాత్రలసంఖ్య తక్కువగుట వలనూ రంగస్థలానికి బాగా అనుకూలిస్తుంది. మీరు మరి కొన్ని నాటకాలు వ్రాయడానికి ఉపకారకాశంకలు గుతుం దని ఆశిస్తున్నాను. గ్రంథకర్త తన మిత్రులను కొందరిని స్వయంగా తయారుచేసి, ఈ నాటకం ప్రదర్శింపగా, నాట్యకళాప్రపూర్ణ రాఘవాచారిగారు చూచి, అవకాపల్లిలో ఇంతమంచి నాటకం ఉంటూరని వే ననుకోలేదన్నారు.

డాక్టరు నారాయణమూర్తిగారు ఇటీవల బ్రాహ్మణోదయం అనే నాటకం రచించేరు. రైతు సమస్యలు, గ్రామ పునర్నిర్మాణము, గ్రామ పరిశుభ్రత, మొదలగు కథా సంవిధానంతో ఈ నాటకం ప్రస్తుతపరిస్థితులలో చక్కని ప్రచారాధనంగా వుంటుంది. ఇప్పుడు వీరు నిరుద్యోగ సమస్యను నాటకంగా రచిస్తున్నారు. దేశంలో దరిద్రం నాటుకొన్న రోజులలో, తీవ్రవాదులలో, ప్రజలను చుట్టుకొన్న ఘోరసమస్యలనే ఇతివృత్తంగా తీసికొని, నాటకాల రచించి కళా సేవ, దేశసేవ, నిరుపమానమైన ప్రచారమూ చేస్తూన్న వీరు ఆంధ్రుల కృతజ్ఞతకు పాత్రులనుటకు సందేహములేదు. డాక్టరు నారాయణమూర్తిగారు "అమెచ్యూర్ నటమండలి" అనుపేరుతో ఒక నటకసంఘం స్థాపించి, స్వయంగా శిక్షణ నిచ్చి, తద్వారా వివిధమైన ప్రజాపంథాలకు తోడ్పడుటకు పూనుకొన్నారు. వీరివెనుక్కయ్యా, వీరు స్థాపించిన నటమండలియొక్కయు పరిశ్రమల ఫలితం ఆంధ్రలోకమంతా పంచుకుంటుందని ఆశిస్తున్నాను.

"విడాకులు" కథాసంగ్రహం

విజయనగరంలో కామశాస్త్రి అనే ఛాందసపురోహితుడు. ఇతని మొదటి భార్య కుమారుడు, 1932 లో, సత్యాగ్రహంలో జైలుకి వెళ్లి తండ్రిమాటకు వ్యతిరేకించి విడుదలయి 1934 లో ఇంటికివచ్చినవాడు మొదటిరంగం ఆరంభమవుతుంది. కామశాస్త్రికి రెండవ భార్యవల్ల ఒక కుమార్తె 14 ఏళ్లపిల్ల; పెద్దమనిషయింది. చిన్నవుడే మేనరికం ఇచ్చి పెళ్లిచేసేడు. వియ్యంకుడికి లాటరీలో బాగా డబ్బువచ్చి మ్యూనిసిపల్ చైర్మన్ను పని చేస్తూ కోడలిని కాపురానికి తీసుకవెళ్లక నిరాకరిస్తాడు. కామశాస్త్రి, భార్యా ఈ సంగతులు మాట్లాడుకుంటూవుండగా కొడుకు ప్రకాశం జయిలునుంచివచ్చి ఉత్సవంతో ఇంటికి వస్తాడు. తండ్రి ప్రాయశ్చిత్తం చేసుకోమంటే అతను నిరాకరిస్తాడు. తండ్రి అతనిని ఇంట్లోంచి తగిలేస్తాడు. అతడు హరిజన సేవచేస్తూ వూళ్లో వుంటాడు. కామశాస్త్రిమాట పట్టదలవనిషి అవమానంచేత, కూతురి కాపురం ఎలాగ స్థిరపడుతుందని అతనిభార్య విచారిస్తూ బెంగతోడుకుపోయి మరణిస్తుంది. ప్రకాశం, చెన్నపట్నంలో బి. ఏ. చదువుతున్న భావమరదిని కలుసుకొని ఏర్పాటు చేయడానికి చెన్నపట్నం బయలుదేరి ఉత్తమవిద్యకొరకు చెల్లెలిని శారదానికేతనంలో అప్పచెపతాడు.

కామశాస్త్రి అల్లుడు వేణుగోపాలరావు చెన్నపట్నంలో బి. ఏ. చదువుతూ, టెన్నిసులో నిపుణుడై శారద అను తన పరిభాష్యాయితో టెన్నిస్‌లో పందెం గెలుచుటచేత ఆమె వేణుని తనఇంటికి విందుకు ఆహ్వానిస్తుంది. శారద తండ్రి పింఛను పుచ్చుకొన్న ఒకకాలేజి ప్రిన్సిపాలు. కేంద్రితగుణం తెలిసికొని శారద నతనికిచ్చి పెళ్లిచేయడానికి నిశ్చయిస్తాడు. శారద వివాహం మానేసి, తనజీవితం స్త్రీఉద్యమానికి వినియోగించడానికి నిశ్చయించి నా తండ్రిఅవస్థ చూసి, విధిలేక, స్వేచ్ఛలనూకోరి ఆట్టప్రకారం వేణుని పెండ్లిచేసుకోడాని కంగీకరిస్తుంది. వేణుతనకి మొదటిభార్య ఉన్నట్లు చెప్పకుండా శారదను వివాహమాడుతాడు. కాని వారి ఆదర్శాలు భేదించి, మానసిక సామరస్యం లేకపోవుటచేత శారద అతన్ని దూరంగానే వుంచుతుంది. ప్రకాశం చెన్నపట్నం వెళ్లేటప్పటికి ఈ వివాహం జరిగిపోవుటచేత గత్యంతరంలేక Co-education గురించి చర్చించేమతితో శారదనర్శనం చేసి అతని చర్చాసౌష్ఠవం చూపించి ఆమె ఆదరణ సంపాదిస్తాడు. క్రమంగా తనప్రాంతంలో విడాకులచట్టం గురించి ఉపన్యాసం ఇప్పించుటకు శారదను తీసుకొనివెళ్లి చమత్కారంగా వేణుకి మొదటిభార్య ఉన్నట్లు ఆమెకు తెలియజేస్తాడు. ఆమె మోసపోయినందుకు విచారించి, వేణుని తన మొదటిభార్యను అంగీకరింపక పోతే ప్రాసిక్యూటు చేయిస్తానని బెదరించి, ఆభార్యా భర్తలని కలిపి తాను అతనికి విడాకులిచ్చి దీవిస్తూ మానవసేవకై వెళ్లుతుంది.

మదనకామేశ్వర లేహ్యం

ఇది మిక్కిలి వీర్యవృద్ధిని, బలమును కలిగించుటలో యుత్తమమునయినది. మేహము, నిస్త్రాణత, శుక్లస్వప్నము మొదలగు వాటిని ఖండించి, ధాతువృద్ధిని, గలిగించుటలో అమోఘమయినది. 2 డబ్బీలు చాలును.

WONDER MADAN KAMESWAR LEHYAM P.C.A & CO. PERIDEPI

20 తులముల డబ్బీ రూ 1-4-0. వి. పి. 0-7-0. క్యాటలాగు యుచితము.

పి. శి. ఏ. అండు కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి. (నెల్లూరుజిల్లా.)

కాగితపు దిగుమతిపన్ను

వార్తాపత్రికలకు నష్టకరము భారతప్రభుత్వ ధర్మము

పై. యం. సి. ఏ. లో రాజగోపాలఆచారి ఉపన్యాసము

మదరాసు, మే 28:—

'కాగితముపై ఇండియా గవర్నమెంటువారు నూతనముగ విధించిన పన్ను, వార్తాపత్రికల ఫలోభివృద్ధికి ఆటంకము' అనుచు యస్. యస్. రాజగోపాలఆచారు నిన్న సాయంత్రము మద్రాస్ పై. యం. సి. ఏ. ఉపన్యాసమండిరమున సంపన్యసించిరి.

భారతదేశమున వార్తాపత్రికా ప్రచారము ఇంకను శైశవావస్థయం దున్నదనియు, అట్టి పరిస్థితులలో పత్రికలకు దొన్నిదోవిధముల సహాయముచేయవలసిన ప్రభుత్వమువారు 18లక్షల రూపాయల సంవత్సరాదాయముకొరకు, కాగితముపై పన్నువేయుట వార్తాపత్రికల ప్రచురణమును కష్టమైన పనిగా చేయుట యనియును చెప్పుచు, యీ క్రిందివిధముగా నడిచిరి:—

'అవసరము లేకపోయినను, పరిహార్దురాష్ట్రముల సంరక్షణకొరకు సంవత్సరమునకు కొన్ని కోట్ల రూపాయలను ఖర్చుపెట్టు ప్రభుత్వము, కొద్ది లక్షల రూపాయల ఆదాయము కొరకు ఇట్టి విధానమును అవలంబించుట బాగు లేదు. కాగితములను తయారుచేయుటకు కావలసిన కలప, కర్ర మొదలగునవి మనదేశమునందు సమృద్ధిగానున్నను, కాగితములను తయారుచేయుటకు అవసరమగు యంత్రములు మనదేశమునందు స్థాపించి ఉత్సాహముతో పనిచేయు కంపెనీలు మన దేశమునందు లేనందున, మనము అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు మొదలగు దేశములనుండి కాగితమును తెప్పించుకొనుచున్నాము. పై దేశములలో దేనియందునను, కాగితముపై పన్ను లేదు. మనదేశమునందు మనము ఇదివరకే కాగితపు దిగుమతికి కొంత పన్నును యిచ్చుకొనుచున్నాము. ఇప్పుడు, కాగితపు ఖరీదుమీద నూటికి 25 వంతులు పన్ను వేయుటవలన, కాగితపు ఖరీదు చాలా హెచ్చిపోవుచున్నది. అందువలన కలుగు నష్టములు చాల గలవు.

నష్టములు

ఈ పన్నులవలన పత్రికా యజమానులు యెంత నష్టపడుదురో, సాధారణ ప్రజలు గూడ అంత నష్టపడుదురు ఏలనగన, అసలే యుద్ధము వచ్చినను వార్తలు ఎక్కువైనకొలదియును ప్రతి దేశమువారును ఆయుధనిర్మాణమునకు పూనుకొనుటవలన, చాల కలప అందులకు వినియోగింపబడుచున్నందున కాగితము ఖరీదు చాల హెచ్చినది. అప్పటికే, వార్తాపత్రికా నిర్వాహకులు, తమ పత్రికల మూలధనమును హెచ్చు చేయవలసిన అవసరము కల్గినదే అని గ్రహించియును, వెంటనే పత్రికల ఖరీదును హెచ్చు చేయుటవలన పత్రికా చందాకులలో చాలమంది పత్రికలను కొనుటకు వెనుదీయుదురేమో అని, ఇన్నాళ్లును తటపటాయించుచుండిరి. కాని, ప్రస్తుతము భారత ప్రభుత్వపు ఆర్థిక సభ్యులు ప్రకటించిన రీతిగా, కాగితపు దిగుమతిమీద పన్నును విధించినచో, కాగితము ధర మునుపటికి రెట్టింపు అగును. అప్పుడు పత్రికా యజమానులు, పత్రికల ఖరీదులు తప్పక హెచ్చు చేయవలసి వచ్చును. ఒకవేళ అట్లు చేయనిచో, పేపరు సైజును మార్చి, 12 పేజీల దేవుగుట 8 పేజీల దానినిగను, 24 పేజీల దానిని 16 పేజీల దానినిగను చేయుదురు. అంతేగాక, రాయిటరు న్యూసు సర్వీసు, అసోసియేటెడ్ ప్రెస్ సర్వీసు మొదలగు వానికొరకు కూడ చాల తక్కువ డబ్బును ఖర్చుపెట్టుదురు. అందువలన, ఇదివరకువలె ఇన్ని రకముల వార్తలు, విశేషములతో, అన్ని పేజీలు యేపత్రికకును ఉండవు. ప్రజలకు పత్రికలపైగల మోజు తగ్గును.

పాశ్చాత్య దేశములందు వార్తాపత్రికను ప్రతివాడును చదువును. పత్రిక అనునది, ఆదేశములని ప్రతివానికిని, ప్రతిదినమును కావలసిన ముఖ్య వస్తువు మనదేశమునందు వార్తాపత్రికలకు అంత ప్రాముఖ్య లేకపోయినను, ఇప్పుడిప్పుడే ప్రజలకు పత్రికల విలువ తెలియుచున్నది. చదువు వచ్చినవారందరును, పత్రిక చదువుటకు యిష్టపడ్డప్పుడే అభ్యాసముగ చేసికొనుచున్నారు. అట్టి తిరిని, ప్రభుత్వమువారు యీవిధముగ పన్నును విధించుట, వార్తాపత్రికలకు చాల నష్టమును కలిగించుట, ప్రజల ఉత్సాహమును చెడగొట్టుట మన దేశమునందలి చాలా పత్రికల యజమానులు యీవిషయమున, ప్రభుత్వమువారికొక ప్రాతినిధ్యమంపిరి. ఈపన్నును పూర్తిగా తొలగించుటకు ప్రభుత్వమువారు సమ్మతించ జాలనిచో, చాలవరకు తగ్గించవైన తగ్గించవచ్చును.

అని చెప్పుచు, యీవిషయమై ప్రతివారును శ్రద్ధతీసుకొని, వార్తాపత్రికల అభివృద్ధికి భంగము కలుగకుండునట్లు చూడవలెనికోరుచు, రాజగోపాలఆచారు సభను ముగించిరి.

ఇన్సూరెన్సు బిల్లు

సెలెక్టుకమిటీ సమావేశము

సిమ్లా, మే 27:—

ఇన్సూరెన్సు బిల్లు నిమిత్తముగ ఏర్పాటుచేయబడిన అసెంబ్లీయొక్క సెలెక్టుకమిటీ, ఆగస్టు 9 తేదిన సిమ్లాలో సమావేశమగును. అగ్రమపక్షము పదునైదురోజులైనను జరుగ గలదు. భారతదేశములోని అనేక ఇన్సూరెన్సు కంపెనీల యొక్క ప్రతినిధులు ఆ సమావేశమందు పరీక్షింపబడెదరు. (ఆ. ప్రె.)

బెజవాడ

5 వ ప్రకృతి శిక్షాశిబిరము

ఆంధ్ర ప్రకృతి ధర్మ పరిషత్తు వారి యాజమాన్యమున గత 4 సంవత్సరములనుంచి వేసవిలో ప్రకృతి శిక్షా శిబిరము నడుపబడుచున్న సంగతి ఆంధ్రు లందరు యెఱింగియే యున్నారు. ఈసంవత్సరము విజయవాడ పట్టణమునకు రెండుమైళ్ల దూరములో బందరు కాలువ ఒడ్డుననున్న ప్రకృతి రమణీయమైన 'దేవహి' వారి విశాలమైన మామిడితోపునందు యీ నెల 5 వ తేదీనాడు ప్రారంభింపబడి జయప్రదముగ నిర్వహింపబడినది.

శిబిరాధిపతి బ్రహ్మశ్రీ పుచ్చా వెంకట్రామయ్యగారి ఆచార్యత్వము క్రింద కార్యక్రమమంతయు నిర్విఘ్నముగ కొనసాగింపబడినది. వివిధ ప్రాంతములనుండి రోగులు విద్యార్థులు ప్రేక్షకులు మొదలగు 90 మంది వచ్చిరి. ఇందు 9 నెలల పిల్లలనుంచి 80 సంవత్సరముల వృద్ధుల వరకుగలరు. వీరిలో వివిధరాష్ట్ర భాషలకు చెందినవారై యున్నను అందరును, యిచట 'ప్రకృతి' ఉద్యమమునందు ప్రావీణ్యమును గణించిన అధ్యాపక వర్గముచే నొసగబడిన ఉపన్యాసామృతమును గ్రోలిరి.

దినకార్యక్రమము ఉషఃకాల ప్రార్థనోపాసనలతో ప్రారంభింపబడి ఈవసమునకు అతిసమీపమనానేయున్న కృష్ణవేణీ సైకతములందు పిల్లలు పెద్దల ఆసనములు దండెములు మొదలగు వ్యాయామములు చేసినతరువాత ఆనందముగ అందరును కృష్ణవేణీప్రవాహజలమునందు స్నానమాచరించి తిరువాత ప్రారంభింపబడు సూర్యనమస్కార తిరగతులకు హాజరయ్యెడివారు. పై విధాన మంతయు శిబిరకాలమునందు ప్రతిదినము జరుగుచుండెడిది.

ఈ దిగువ పేర్కొనిన విధముగ ఆయా ఉపాధ్యాయులు వివిధ విషయములను గురించి బోధించిరి.—

1. పుచ్చా వెంకట్రామయ్యగారు - సునిశిత వైద్యము, ముఖవైఖరి విద్య, పొట్టివైద్యము, గృహవైద్యము.
2. నేమూరి రామమూర్తిగారు—వైద్యేయుని జలచికిత్స, జస్టుచికిత్స వగైరా.
3. బొల్లాప్రగడ సుందరగోపాలరావుగారు—ఆపకృవాహారాదైవ్రతసిద్ధాంతము.
4. జొన్నల శ్రీరామమూర్తిగారు—సూర్యనమస్కారములు.
5. కాశీభట్ల సీతారామయ్యగారు—మార్గోపాసన.
6. హఠయోగి రామరాజ యోగీంద్రులు—హఠయోగము, వారి అనుభవములు.
7. భాగవతుల రామమూర్తిశాస్త్రిగారు—వివిధయోగాసనాప్రదర్శనములు మడక్రియలు, ప్రాణాయామము, సాంప్రదాయము.
8. వాడపల్లి మురహరిరావుగారు, తుయ, వ్యవసాయము అతిమాత్రము జాతీయోద్ధరణ.
9. చెన్నబొట్ల భానుమూర్తిపంతులుగారు ఉప్పు దానిచేటు ఆసనములప్రదర్శనము.
10. అయ్యంకి. వెంకటరమణయ్యగారు ప్రకృతి జీవనము.
11. జ్ఞానానందగారు ఆధ్యాత్మికము.
12. మేడూరి. సీతారామాంజనేయులుగారు దేహము ఆత్మ పరమాత్మ వీటి - నోన్యసంబంధము భగవానుని సామ్రాజ్య నిరూపణ.
13. కొలిపాక ఆదినారాయణశర్మగారు ఆహారము వ్యాయామము వీటిసంబంధము ప్రాణవిధానము.
14. శిష్లా వెంకటేశ్వర్లు ఆసనములు ప్రదర్శనము.
15. కోగిరాజు కృష్ణంరాజుగారు వ్యాయామము.

పగలంతయు తమచ్ఛాయలందుండి ఉపన్యాసములు, విశ్రాంతి భోజనాదులు చేసికొని సాయంత్రం 5 గంటలకు తిరిగి కృష్ణ ఒడ్డునకువెళ్లి వ్యాయామయొక్క పగటి తాపమును నదీప్రవాహజలస్నానముచే మరచి రాత్రులందు నల్లటి మలయ మారుత తరంగ డోలికలందు పవళించుచు కాలము గడపిరి.

ఈ శిబిరకాలములో బొంబాయినుంచి కేల్కారుగారు అతిథిగావేంచేసినారు. వారు ప్రకృతిఉద్యమ ప్రచారమునకై చేయుచున్న కృషిని గురించి సభికులకు ఆంగ్లమున చెప్పగా బొ. గోపాలరావు పంతులుగారు అనువదించి చెప్పిరి.

శిబిర కాలమునందు చికిత్స నిమిత్తము వచ్చిన వివిధ రోగులకు ఆతిథ్యస్నానములు, రంగుపైద్యము మొదలగు చికిత్స లేని వారందరు వారివారి గృహములకు వెళ్ళిన తరువాత గూడ యీ ఉద్యమమునందును, చికిత్సయందును గట్టినమ్మకము కలుగునట్లు చేసిరి.

శిబిరములో ప్రవేశించునప్పుడు అందరి తూకములు, శక్తిని తీసికొనిరి. వెళ్లునపుడు తిరిగి తూకములు తూచగా అందరును శక్తియందు అధికముగా మించినట్లు తేలినది. కొందరుఆరోగ్యవంతులు తూకములోగూడ యెక్కువైరి.

ఈ శిబిరము లోగడ శిబిరములన్నిటికన్న అనేక విషయములలో మిన్నయై యున్నది.

స్త్రీలు పిల్లలు యెక్కువమంది వచ్చి యిచట ఆనందముగ కాలక్షేపము జేసిరి.

లోగడశిబిరములలో వలెనే అందరును నానబోసిన గోధుమలు, పెసలు, శనగలు పండ్లు, కొబ్బరి, తినుటయే గాక యీ శిబిరములలో యెక్కువ కాయగూరలు ఆకుకూరలు పచ్చివే యెట్టి వెగటును ప్రకటించక ఆనందముగ స్వీకరించిరి.

ఈ శిబిరము యొక్క అనుభవమును బట్టి చూడగా జాతిక్షీణత నిరోధించుటకు సజీవాహార సేవన యోగాభ్యాసము, మందులను ముట్టకుండుట నియమబద్ధమును జీవనము చేయుట, సూర్యరశ్మి గాలిని యెక్కువగా ఆస్వాదించుట ముఖ్యములని తేలుటచే యిట్టి శిబిరముల కాలము తక్కువైనను యెక్కువగ వివిధ ప్రాంతములందు ప్రతి సంవత్సరమును జరుపుచుండుటకు నిశ్చయించిరి.

దీని కంతకును ప్రకృతిపత్రిక, ఆంగ్ల ప్రకృతి పత్రిక చేయుచున్న సేవయే యని ఆంధ్ర మహాశయులందరును గ్రహించి వాటి లాభము పడయుదురు గాక యని ప్రార్థించుచున్నాను.

(జి. వి)

నవీనచేతియంత్ర రాట్నము

స్వరాజ్యసంపాదనకు రాట్నము మూలాధారము. అట్టిరాట్నమునబూని పనిచేయుటకు, భారతీయులకు మామూలురాట్నము నుపయోగించునెడల కూలిగిట్టుటలేదు. చౌకయైన లాభకరమైన సరియైనరాట్నములేకపోయిన కారణముగా, పారిశ్రామికులు కార్మికులు అశ్రద్ధచేయుచుండుటవలన దేశీయులకు విదేశవస్త్ర ధారణావశ్యకత గలుగుచున్నది అనియూ నెల తే 14 దీని జరిగిన గుంటూరుజిల్లా నిడుబ్రోలు చేనేతపారిశ్రామిక ప్రథమ సమావేశమున, పథవారు కొన్నితీర్మానములు గావించిరి. వానిలో తీర్మానములు (2) విషయమున నూలువడుకుటకు దినము 1 కి అధమము 0-8-0 కూలికిట్టు రాట్నమును పరిశోధించి తయారుచేయించి, యిప్పించగలందులకు, ప్రభుత్వమువారి నీపథవారు కోరుచున్నారు. అని ఆంధ్రపత్రికలో ప్రకటనము చేసి యున్నారు. ఈ విషయము దేశీయులకు గౌరవభంగమును హాస్యాస్పదమునై యున్నది.

35 కోట్లు భారతీయులలో నెవ్వరు నిట్టి రాట్నమును సృష్టించువారు లేరనియూ? భారతీయుడు సృష్టించు రాట్నము పనికిరాదనియూ? ప్రభుత్వమువారు కల్పించినరాట్నముగాని పనికిరాదనియూ? పనిచేయదా? అనువిషయముల సంశయాస్పదములు ఇంతేగాక ఆలోచించనైయడల దొరతనమువారి రిట్టి పరుపాయము చేయుదురా అను విషయము సందేహము దానిని గురించి విచారించు టవసరము.

విశాఖపట్టణజిల్లా గొలుగొండ తాలూకాకు చెందిన కొత్తకోటగ్రామస్థులు శ్రీయుత మోదుకూరి చలమేశ్వరరావు అనాయువకులు, మిల్లుపద్ధతులను గమనించకుండ, స్వబుద్ధి నాధారముచేసుకొని 4,5 మాదిరీలను చేసి, మార్చి యిప్పటి కారుమాపములక్రితమున నే ఒకనవీనయంత్రరాట్నమున తేలికగా దారమునుతీసి వెంటనే దానికదే దారము చుట్టుకొను పద్ధతిపైనిన్నీ, చిరకాలము చెడిపోనియంత్రతత్వపద్ధతిపైనిన్నీ చౌకయగు పద్ధతిపైనిన్నీ లభించుటకు వీలగునటుల కనిపెట్టియుండిరి. దానిని దినమునకు 8 గంటలుకాలము ఉపయోగించినపక్షమున కార్మికునకు సుఖపుగా రు0-8-0 లకుపైగా కూలిగిట్టునని చెప్పగలము పైసంఘమువారు కాలనిర్ణయముచేసి యుండలేదు గనుక 12 గంటలకాలమని భావించుట కవకాశమున్నది.

ఇదివరకు, మా డిస్ట్రిక్టుబోర్డు అసిస్టెంటు ఇంజనీయరుగారును, అగ్రికల్చరల్ అసిస్టెంటు డైరక్టరుగారు ఈ, రాట్నమునుచూచి పరీక్షించి, యంతపని కల్పనాశక్తికి, ఆశ్చర్యపడి, ప్రశంసాపత్రమును, రజతపతకమును, బహూకరించియున్నారు. తరువాత పండిత జవహరిలాలు నెహ్రూగారును, గొల్లపూడి సీతారామశాస్త్రిగారును తెన్నేటివిశ్వనాథముగారును, ఎం. ఎల్. ఏ. డి. యల్. యన్. రాజుగారును, పైరాట్నమును చూచి (Simple spinning and winding process Long lasting Machanism aud available at low prce) వగయిరా విషయములను, గుర్తించి, ప్రశంసించి, సుమారు వాలుసునూసము లయినదిగాని ఎట్టి గట్టిప్రయత్నమునుచేసి, రిజిష్టరు చేయించి, తిగిన కర్మాగార నిర్మాణ మొనరించి, రాట్నములు దేశమున వ్యాపింపజేసి, విదేశవస్త్రధారణమును మొదలంట నిర్మూలింప జాల కున్నయెడల, దేశసౌభాగ్య మొక్క నిర్భాగ్య కార్మికవ్యక్తి కెట్లు, సాధ్యపడునో గ్రహింతురుగాక!

సోదరసోదరీమణులారా—! ఇట్టి దేశసౌభాగ్యకరమగు కార్యము కాంగ్రెసువారే పూనుకొనని పక్షమున, పెట్టబడిదారు లుపేక్షించినయెడల, యువకుల కల్పనాశక్తి, అంతరింపవలసినదేనా? ఇదే విదేశములలో నయినపక్షమున, నిటువంటి యంత్రమున కెంతప్రాముఖ్యము నిచ్చి, కనిపెట్టిన వారికి ఎన్నివిధముల నెంత ప్రోత్సాహ మొసగుదురో ఎరుంగుదురు. ధీమంతులకు సర్వకార్య సాధనమగు ధన ముండదు. ధనవంతులకు, ధీశక్తి గలుగదు. కలిగిన నుపయోగింపరు. గనుక నీ యువకునిచే కనిపెట్టబడిన రాట్నమును, బలయువారు తిగినపరీక్షగావించి, ప్రయత్నములొనరించి లోకమున వ్యాపింపజేయ బూనుకొనిన పక్షమున గాని భారతదేశ భౌతికల్యాణము సమకూరదు. కనుక దేశవాయకులు తగిన కార్యక్రమము లొనరింతురు గాక యని ప్రార్థించుచున్నాము

ఇట్లు

కోట నారాయణధీర,

కార్యదర్శి కొత్తకోట ఖిర్కా-కాంగ్రెసుసంఘం.

ఆలఘూరు సూర్యనారాయణదాసు,

సహాయకార్యదర్శి.

కొత్తకోట, 21-5-1937.

కేంద్ర అసెంబ్లీ సమావేశము

ఉద్యోగులకు ఉద్యోగేతరులకు ప్రత్యేకింపబడిన తారీఖులు

సిమ్లా, మే 27:—

రాబోవు కేంద్ర అసెంబ్లీ సమావేశమునందు ఉద్యోగులకు, ఉద్యోగేతరులకు ఏ యే తారీఖులు ప్రత్యేకింపబడినవో యిపుడు తెలియుచున్నది.

ఉద్యోగేతరులకు ప్రత్యేకింపబడిన దినములు

సెప్టెంబరు 2, 9, 16 వ తేదులు ఉద్యోగేతర బిల్లులకొరకై ప్రత్యేకించబడినవి.

సెప్టెంబరు 3, 10, 17 వ తేదులు ఉద్యోగేతరతీర్మానముల కొరకై ప్రత్యేకించబడినవి.

ఉద్యోగులకు నియుక్తమైన దినములు

ఉద్యోగేతరులకు ప్రత్యేకించ బడినట్టి దినములును, శని, ఆదివారములును, ఇతర సెలవుదినములను మినహాయించిన తరవాతి, ఆగస్టు నెల 23 వ తేదినుండి అసెంబ్లీ సమావేశము ముగింపునకు వచ్చు పర్యంతము మిగిలియున్న దినములన్నియు ఉద్యోగుల కార్యములకు ప్రత్యేకించబడినవి. ఈ తేదులన్నియు, తాత్కాలికముగ నిర్ణయించబడినవే. అక్టోబరు మొదలు నేడికి అసెంబ్లీ సమావేశము అంత మొందుట కుద్దేశింపబడి నిర్ణయింపబడినది. కాని అవసరమేర్పడినచో, తరువాత మరికొన్ని దినములు గూడ ఉద్యోగుల పక్షలకు ఉపయోగించుకొన బడగలవు. (అ. ప్రె.)

రాజకీయఖైదీలను విడుదలచేయకపోవుట

మోహనలాలు శాక్జనాగారి ప్రకటన

లక్నో, మే 27:—

రాజకీయములకు శిక్షింపబడి ఇంకను చెరసాలలోనున్నవారినందరిని విడుదలచేయుటకు వివిధ రాష్ట్రములలో ప్రధానమంత్రులుగా నున్నవారు నూతనరాజ్యాంగవిధానము అమలులోనికి వచ్చినను యిపుడుగూడ సంగీకరింపలేదు. కావున దీనినిగూర్చి దేశమునందంతటను గొప్ప ఆందోళనము ప్రారంభము కావలెను.

బర్మా దొరతనమువారు బర్మాలో రాజకీయ ఖైదీలనందరిని విడుదల చేసిరి గాని ఇండియాలో అన్నిరాష్ట్రములు దొరతనములవారుగూడ రాజకీయ ఖైదీలను విడుదలచేయవలెను. పంజాబు సంయుక్త, సరిహద్దురాష్ట్రములలో మంత్రులు అతి ప్రముఖమగు నీవిషయమునుగూర్చి యేమియును చెప్పియుడ పోవుటవలన వారి నిర్లక్ష్యభావము బాగుగా వెల్లడియైయది.

బర్మాలో చాలకాలము దౌర్జన్యముతోగూడిన విప్లవము (అల్లరిపోటు) గూడ జరిగినది. ఇండియాలో మొదలనుండియును అహింసాత్మకమగు ఆందోళనమాత్రమే జరుగుచుండెను. బెంగాలులో అరాజకులు చేసినచర్యలు బర్మా విప్లవమును కలుగుమాత్రమును యీయనుకావు. అని భారత రాజకీయఖైదీల సహాయసంఘ కార్యదర్శి మోహనలాలు శాక్జనాగారు ప్రకటించిరి.

(యు. ప్రె.)

బొగ్గుసమస్యలు

త్రైపక్షిక సభ

న్యూఢిల్లీ, మే 17:—

జినీవాలో ఇటీవల ముగిసిన అంతర్జాతీయ కార్మిక నిర్వాహకవర్గ సభలో కార్మికులకు ముఖ్యముగ సంబంధించు విషయములన్నిటినో చర్చించిరి. బొగ్గుగనులయందు పనిచేయు గంటలను గూర్చి చర్చించుటకు బొగ్గుగనులు గల దేశముల వారు త్రైపక్షికసభను గావించవలెనని సూచింపబడెను. బ్రిటిషుప్రభుత్వమున కిది రుచింపలేదు. ప్రయోజన ముండెదనుకొనిరి. ముఖ్యమైనవిషయము (జీతనములు). ఈసంగతిని చర్చించని పక్షమునకు బొగ్గు సుత్పత్తిచేయు దేశములవారందరును లేని సభలవలన ప్రయోజనముండదని బ్రిటిషు ప్రభుత్వాభిప్రాయము. ఈసభకు ఇతర యూరపు దేశములవారు వచ్చుట మంచిదికాదని జపాను మతము. ఈసభను అక్టోబరులో జరుపవలెననియు ఈ విషయముతోపాటు ఆర్థిక సాంఘిక విషయములనుకూడ చర్చించవలెనని కార్మికప్రతినిధులు తెలియజేసిరి యజమానులు కార్మికులప్రతినిధులను వారి సంఘములతో ఆలోచించి నియమించవలెనని విధానము స్పష్టముగ తెలుపుచున్నదని యజమానులవర్గమువారనిరి. కాని రష్యాలో ప్రయివేటుసాతాళ అనునదేలేదు. ఈసూత్రమును రష్యా గుర్తించుటయేలేదు. ఆ దేశములో అంతయు ప్రభుత్వమువారిదే. అందుచే అచట యజమానుల సంఘములు లేవు. అందుచే వారి ప్రతినిధులను ఆరాజ్యాంగవిధానముల ననుసరించి నియమించవలెను. అంతర్జాతీయ కార్మికసభవారి నియమములను రష్యాసభకు వర్తింపజేయు వీలు లేదు. ఈవిషయము ప్రత్యేకముగ అంతర్జాతీయ కార్మికసభవారికే సంబంధించినది. కార్యనిర్వాహకవర్గమువకు ప్రమేయము మెద్దియు నుండరాదు. నియంతృత్వ పరిపాలన దేశములకుగూడ ఈ సూత్రమే వర్తించుచున్నదనిరి. కార్మికవర్గమునకే ఇది చెందును. రష్యాయజమానుల ప్రాతినిధ్య విషయమును చర్చించక విడిచిపెట్టబడు నిశ్చయించిరి. 1937 అక్టోబరు సభలో అంతర్జాతీయ కార్యనిర్వాహకవర్గమువారు కూడ నపుడు వాషింగ్టన్ జేతపరిశ్రమనివేదికను చర్చించెదరు. (ఆ. ప్రె.)

ప్రకటన

ఇందువలన పక్షలకు యువారికి తెలియచేయడం యేమనగా:— చెన్నపట్నం నెం 104 అణ్ణాపిళ్ల వీధిలో దోగిపర్తి నరసింహులుశెట్టి అండ్ సన్ జాలాది అయ్యప్పశెట్టి అను పేరుతో జరుగుచూయుండిన కట్టెల వ్యాపారం నిలుపుదల చేయ్యబడినదనును. ఈ కంపెనీ పేరుతో యెవరికన్ను అప్పులు యివ్వకూడదు. పనులు పంపకూడదు. అట్లా అప్పులు యిచ్చినవి పనులు పంపినవి దోగిపర్తి నరసింహులుశెట్టి అండ్ సన్ వ్యాజాబ్ వారి కొరకు యిందు ప్రజలకు ముగా తెలియచేయడమయినది.

దోగిపర్తి నరసింహులుశెట్టి & సన్.

మార్గోసబ్బును ప్రతిసారి స్నానమునకు వాడుకొనుట యనగా హానికరమైన అంటురోగము రాకుండ జాగ్రత పడుచున్నారని తాత్పర్యము. ఎందుచేత నవగా దానిమరుగు క్రిములను నాశనము జేయును. రోగబీజములను పారద్రోలును. మలినము పోగొట్టును.

మార్గోసబ్బు

MARGO SOAP

TOILET & MEDICINAL

టాయిలెట్ అండ్ మెడిసినల్

మార్గోసబ్బును మీ కుటుంబపు సబ్బుగానేవికొనుము. అంటువ్యాధుల నుండియు చర్మవ్యాధులనుండియు మీకుటుంబమును కాపాడుటకు ఇంతకంటె మంచిదిలేదు.

CALCUTTA CHEMICAL

M S 6.

రిషి వాలీ స్కూలు

(లోగడ అడయార్, నేషనల్ హైస్కూలు)

పల్లెటూళ్ల బాల బాలికలు నివసించుచూనుండి విద్య నేర్చుటకు అనుకూలమైన పాఠశాల. 1937-38 సం॥కు క్రొత్తగా ప్రవేశించువారు ఇపుడు చేరవచ్చును. ప్రాస్పెక్టసు మొదలైన వివరములకు వ్రాసి కనుగొనుడు.

ప్రిన్సిపాల్,

ది స్కూల్, రిషి వాలే, హెడ్ పోస్టాఫీసు,

చిత్తూరుజిల్లా.

అపూర్వగ్రంథములు! కొద్దిప్రతులేయున్నవి!

శ్రీఅరవింద జీవితము

కని విని యెఱుగని మేధావి, కవి, రచయిత, త్యాగి,

గవర్నమెంటు సరిహద్దువిధాన ఖండనము

కాంగ్రెసుతీర్మానము విశదపరచబడుట

సరిహద్దు హిందువులపట్ల సానుభూతిని దెలుపుటకై హిందూమహాసభ చేయు ఆందోళనము సరియైనమార్గము కాదని సకారణముగ ఆచార్య కృపాలినీగారు సమాధానము నిచ్చుట

గవర్నమెంటుయొక్క విధానము నూరేండ్లు అయినతరువాత కూడ ఫలింపకపోవుటయు, రష్యాపద్ధతి హితకారి యగుటలో గల పరమరహస్యము

మే 28 వ తేది

సరిహద్దువిధాన నిరసనదినము

అలహాబాదు, మే 27:—

మే నెల 28 వ తేది సరిహద్దుదిన పాటింపు సందర్భమున ఆచార్య కృపాలినీ గారు యీ క్రింది ప్రకటనమును చేయుచున్నారు.

జాతీయత, సాంఘిక తత్త్వములకు కానిదే

కొన్ని రోజులకు పూర్వము నే నొక ప్రకటనమును గావించి ముస్లిం లీగునకు బాధ కలుగ జేసితి ని నేను మరియొక ప్రకటనమును గావించి, హిందూ మహాసభకు నొప్పి కలుగ జేసితిని. నేను గావించిన ద్వితీయ ప్రకటనము సరిహద్దుదినపాటింపు సందర్భమున చేయబడినది. కొన్ని సంస్థలు ఆ దినమును పాటించ నుద్దేశించి యున్నారు. గవర్నమెంటుయొక్క సరిహద్దు విధానమును ఖండించు ఫెడరేషన్వారు కాంగ్రెసు ఒక తీర్మానమును ఆమోదించి యుండెను. గవర్నమెంటుయొక్క సరిహద్దువిధానమునకు అయిష్టత దెల్పు ప్రదర్శనములందు పాల్గొను దనుచు కాంగ్రెసువాదులకు నేను విన్నవించి యుంటిని. అట్లు చేయుటలో నేను నా ధర్మాచరణమును తప్పనివాడనైతినని ఎంచుచున్నాను. నా విధిని సక్రమముగ నిర్వహించినట్లు తలచు చున్నాను. నేను అట్లు చేయుటచేత హిందూ మహాసభలోని నా మిత్రుల మనసులకు బాధ కలుగజేతునని నేను కలలోనైన దలపనైతిని. నేను గావించిన విజ్ఞాపనము, కాంగ్రెసు విధానమునందును, కార్యక్రమమునందును విశ్వాసము గల కాంగ్రెసువాదులకే యుద్దేశింపబడినది.

గవర్నమెంటు సరిహద్దువిధానమును ఖండించుటకు కాంగ్రెసు తెలుపు కారణములు

గవర్నమెంటువారి సరిహద్దు విధానమును ఖండించుటకు కాంగ్రెసు తీర్మానము అయిదు కారణములను తెలుపుచున్నది. ఆ కారణము లిట్లు గలవు:—

(1) ఇప్పటివరకు అనుసరించుచున్న సరిహద్దువిధానము సరియైనది కాదు. కనుకనే ఆ విధానము నిరుపయోగమగుచుండెను.

(2) సామ్రాజ్యతత్త్వశ్రేయము వాంఛించి, ఆ విధానము అనుసరించబడుచున్నది.

(3) ఇప్పటికే పెద్దయైయున్న సైనికవ్యయమును మరింత పెద్దదిచేసి, దానిని న్యాయసమ్మతమని అనిపించుటకే ఆ విధానము అనుసరించబడుచున్నది.

(4) పగపాలు యుద్ధపరిస్థితులలో సామ్రాజ్య పటాలములకు తరిఫీదు నిచ్చుటకై యీవిధానము తోడ్పడజేయుచున్నది.

(5) ఈ విధానమును అమలు జరుపుటకు ఉపయోగించబడుచున్న పద్ధతులు అనాగరికతపంథము లైనవియే గాక, అమానుషకరములుగ నున్నవి.

నూరేండ్లుగ ఫలించని విధాన మెందుకు?

మీద పేర్కొనబడిన కారణములన్నియు, నిర్వివాదాంశములపై ఆధారపడినవి. ఈవిధానము నూరుసంవత్సరములనుండి అనుసరించబడుచున్నది ఆవిధానము ఇప్పటివరకు ఇండియాకు భద్రతను యివ్వలేదు, సరిహద్దుజాతులను మచ్చికపరచనులేదు. ఈవిధానము సామ్రాజ్యశ్రేయము గోరి అనుసరించబడుచున్నదనుటకు నిదర్శనమే అక్కరలేదు. మిలిటరీ ఖర్చును మితిమీరి హెచ్చించుటకు యీతీర్మానము మిగులసహకారియగుచున్నదనుటకు, సైనిక వ్యయములు న్యాయమని తెలుపు వార్షికబడ్జెటు ఉపన్యాసములే సాక్షిగనున్నవి. సైనికవ్యయములో చాలభాగము ఆ ప్రాంతమునందే వెచ్చించ బడుచున్నది. పటాలములో అధికభాగము ఆ ప్రాంతమునందే ప్రోగుచేయబడి యున్నది.

ఆ భాగము మాత్రము యుద్ధపరిస్థితులతో కూడి యున్న సరిహద్దు సామ్రాజ్య పటాలములకు తరిఫీదిచ్చుటకు ఏర్పాటు చేయబడినట్లు, అధికారు లిచ్చిన సాక్ష్యము, గవర్నమెంటు పత్రములే నిజసంగతులను వెల్లడించు చున్నవి. ఇంగ్లాండులోని పటాలములు వంతుల మీద ఇండియాకు సేవచేయు నెపమున యేదో ఒక సమయమున వచ్చి, సరిహద్దులో తరిఫీదును బొందుచు నిజమైన సంగతి నిజస్థితుల వల్ల విదితమగుచున్నది. సరిహద్దులో ఉపయోగించబడుచున్న పద్ధతులు అనాగరకము లైనవనియు, చాలక్రూరము లైనవనియు, అమానుషము లైనవనియు బ్రిటిషు వారే అంగీకరించుచున్నారు. ఆంగ్లేయులు, ఒక జాతిగను, వారి గవర్నమెంటు, ఉభయులును, స్వేచ్ఛయనులో జరుగుచున్న విమానముల దాడిని ఖండించి యుండెను. విమానముల నుండి బాంబులను వేయు యుద్ధ పద్ధతులను వారు అసహ్యతో పాటించిరి.

స్వరాజ్యగవర్నమెంటు ఏమిచేయును?

కావున, గవర్నమెంటు ఒప్పుకొనని సంగతులను ఆధారముగ చేసుకొనునియే, కాంగ్రెసు గవర్నమెంటు యొక్క సరిహద్దు విధానమును ఖండించుచున్నది. గవర్నమెంటు విధానమును ఖండించుటచేతి, కాంగ్రెసు సరిహద్దుజాతుల చేష్టలుగాని, వారి వర్తనలుగాని సరియైనవని ఆమోదించుచున్నట్లు భావింపరాదు. రెండు ముఖ్యప్రశ్నలు యీ సమయమున ఉదయించుచున్నవి. ఈ సమస్యను శాంతి మార్గములలో పరిష్కరించుటకు వీలుండునని మేము నమ్ముచున్నాము. నిజస్థితిలో కొన్ని సరిహద్దుజాతులు సరిహద్దుకు యావల నైనను, మరికొన్ని, ఆవలివైపునను తమ నివాసస్థలములను గలిగియున్నవి. మొదటిరకమువారు మచ్చిక పరచబడి మిత్రులుగ చేసుకొనబడియుండుటేని, వారి దగ్గరబంధువులను, సరిహద్దు ఆవలి వైపువారు మాత్రమేల హితులుగాక పోవుదురు? మేమే స్వాతంత్ర్యమును గలిగియుండెనా పక్షమున, యీసమస్యను శాంతియుతముగ స్వరాజ్య గవర్నమెంటు ఏలాటి కష్టములేక పరిష్కరించి యుండెడిది, ఈలాటి సరిహద్దుజాతులే రష్యా దేశముయొక్క దక్షిణ సరిహద్దుకు ఆవలివైపున నున్నవి. ఆ సరిహద్దు జాతులు నాగరకవంతులుగ జేయబడుటయేగాక, ప్రయోజనకారులును, శాంతియుతులును అగు పౌరులుగ అచిరకాలములోనే చేయబడియుండిరి.

మన సరిహద్దు జాతులవారు లొంగనివారని తలచినను, వారిని లొంగదీయుటకు నూరుసంవత్సరముల కాలము పట్టును. బ్రిటిషువారే ఇండించుచున్న నైరూనిక బాంబుల సహాయములేక ఇంకను ఎన్నియో యింతిలు ప్రయాసకరమైనట్టి ఘనకార్యములను బ్రిటిషు సామ్రాజ్యముయొక్క ప్రబలశక్తి సాధించియుండెను సరిహద్దు జాతులందు ప్రాంతమును బ్రిటిషు ఇండియాలో కలుపుకొనుటకు గవర్నమెంటును నిజముగా వెరపే లేదుగా! పజాభిప్రాయమునుగూర్చి భయమొంద అవసరములేదే. ఇరవోట్లలో అట్లు చేసినపుడు వారాలాగున జంకియుండ లేదే! బర్మాను జయించునిమయమున, భారత ప్రజాభిప్రాయము ప్రతికూలముగనే యుండెను. అందుచేత బర్మా రక్షింపబడి యుండెనా? యథార్థ విషయమేమనగా, సరిహద్దు ప్రాంతమును బ్రిటిషు ఇండియాలో కలుపుకొనిన పక్షమున, పెంచబడిన మిలిటరీ బడ్జెట్టు న్యాయసమ్మతమైనదని వాదించుటకు కారణము లేకపోవునను భీతిగలదు. తరువాత ఇంపీరియల్ పటాలములకు తరిఫీదు నిచ్చుభూమి లభించనందున భయము గలదు.

హిందువుల భయము పోవుటకు స్వరాజ్యం కావలెను

పైన తెలుపబడిన సంగతులు చాల ముఖ్యమైనవి. సామ్రాజ్య శ్రేయముగోరి అనుసరించబడుచున్న విధానమునకు ఫలితముగ హిందువులు పీడించబడుచున్నారు. గవర్నమెంటు తన నూరేండ్లవిధానము మూలముగా హిందువులకు సహాయపడజాలనపుడు, తెలివిగల వారైనచో హిందువులు తమ దృష్టిని వేరొక ప్రక్కకు త్రిప్పి, సహాయమును కోరవలసియుండెను. ఇండియాకు స్వరాజ్యము వచ్చి, రాజకీయ స్వాతంత్ర్యము వచ్చిన తరువాతనే, హిందువులకు చాల అవసరమైయున్న సహాయము లభింపగలదని మా విశ్వాసము. గవర్నమెంటు మూలమున వారికి సహాయము వచ్చినట్లయితే, హిందువులు ఇదివర కెప్పుడో అపహరించుకొని పోబడిన తమ స్త్రీలను తిరిగి పొందియుండెడివారు. ఈలాటి స్థితులుండే యూరోపియన్ స్త్రీలు అపహరించుకొని పోబడినపుడు, వారిని సురక్షితముగ తిరిగి తెప్పించుకొనుటకు ఎంతయో కాలము పట్టి యుండలేదు. గవర్నమెంటువారి సాయమును హిందువులు గోరుట నిష్ప్రయోజనము.

కాంగ్రెసువాదులకు, ఇతరులకు వ్యత్యాసము

నే నిటీవల పంపిన సర్క్యులర్ విషయమయి నా చర్యను హిందూమహాసభ ఖండించుటకు బదులు, కొనియాడవలసియుండెను. తమ మతమునకు చెందిన యొకడైన పరిస్థితుల సత్యస్వరూపమును గాంచగలిగినందులకు ఆనందించవలసియుండెను. నీతి, రాజకీయపరిజ్ఞానములు అనగా ఏమి? మానవచరితమునకు ఒండొంటికి తగినట్టి స్థానమివ్వగల శక్తియే ఆ పరిజ్ఞానము. సరిహద్దు హిందువులపక్షమున ప్రారంభించబడిన ఆందోళనము చక్కనిది కాదని నేను తూఢిగ తెలుపగలను. ఆ ఆందోళనము పదుద్దేశముతోను, దేశభక్తితోను చేయబడియుండవచ్చును. కాని విషయములకు క్రమస్థానములు నివ్వజాలకున్నది. కాంగ్రెసు సూక్ష్మదృష్టిగలిగి, విషయక్రమమును నిర్ధారణ గావించగలిగియున్నందున, కీర్తియంతయు కాంగ్రెసుదే. (అ. ప్రె.)

* * * *

సరిహద్దుదినమునకు హిందువులప్రతికూలత

క్రొత్తఢిల్లీ, మే 27:—

మహమ్మదీయ సంస్థలు కొన్ని రేపు సరిహద్దు దినమును పాటించుచుండుటచేత, దానికి అసమ్మతిని తెలుపుటకై, హిందూసభయొక్క యాజమాన్యమున హిందువులు నేటి సాయంకాలము నగరవీథులనుండా ఊరేగుచు నెల్లి అజద్ పార్కులో ఒకబహిరంగసభ జరిపిరి. సరిహద్దు హిందువులపట్ల సానుభూతియును, సరిహద్దుజాతుల ప్రవర్తనపట్ల నిరసనమును తెలుపుచు తీర్మానములు గావించబడెను. అపహరించుకొని పోబడిన హిందూస్త్రీలను బిడ్డలను పురుషులను మగల పదిలముగ తెచ్చియిచ్చుటకు తోడ్పడవలెనని గవర్నమెంటును గోరుచు మరియొక తీర్మానము చేయబడెను. (యు. ప్రె.)

రోడ్డుకమిటీ

నిన్నటి సమావేశము

సింలా, మే 27:—

రోడ్డు సాంకేతికముల విషయమై ఏర్పాటు చేయబడిన కమిటీ నిన్న సమావేశమై యుండినది. రోడ్డు స్థాయిసంఘముయొక్క ఆమోదమును బడయుటకయి రాష్ట్రములు అందజేసిన ప్రణాళికను పరిశీలించినది. రోడ్డు స్థాయిసంఘము సెప్టెంబరు నెలలో మూడవ వారమునందు సమావేశము కానున్నది.

కేంద్రప్రభుత్వముయొక్క ఉద్దేశము

కేంద్రప్రభుత్వముచే సంరక్షింపబడుటకై చాల ముఖ్యమైనరోడ్డులలో ఏడువేల మైళ్లు నిడివిగల రోడ్డును కేంద్రప్రభుత్వము యొక్క బాధ్యతక్రింద నుంచుకొనుట యుక్తమాయను సంగతిని గూర్చి భారతప్రభుత్వము ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది. ఈ విషయము జాయింటు పార్లమెంటరీ కమిటి ఎదుట గూడ చర్చకు వచ్చియుండిన సంగతి పాఠకులకు జ్ఞప్తి యుండ వచ్చును. ఈవిషయమును రాజ్యాంగ చట్టములో చేర్చవలెనని గూడ సూచనగావింపబడియుండెను. కాని ఆ సూచన అంగీకరించబడి యుండలేదు. నాటినుండి, ముఖ్యమైన రహస్తాలను రాష్ట్రీయ గవర్నమెంటులకు వశపరచక వానిని భద్రముగ నుంచుటకు కేంద్రప్రభుత్వవిధులనుండే సామ్ము వెచ్చించి, ఆ ఆయువుపట్టువులను బాటలను భారతప్రభుత్వమువశమున నుంచుటకై ప్రయత్నములు జరుగుచుండెను. ఈసూచనను గూర్చి భారతప్రభుత్వము యిపుడు అధిక శ్రద్ధతో నాలోచించుచున్నది. (అ. ప్రె.)

శ్రీయుత సుభాషుబోసు గారి ఆరోగ్యము

సతీంద్రనాథ సేన్‌గారి సలహా

డల్‌హౌసి, మే 24:—

అంబాలజైలులో ఉన్న స్టేటునిర్బంధితుడు అసుపతీంద్రనాథ సేన్‌గారినుండి శ్రీయుత సుభాషుచంద్రబోసుగారికి ఈక్రిందితంతివార్త చేరినది:

"మీఆరోగ్యము సరిగా ఉన్నచో భారతదేశమునకు అండగాఉండును. అందుచే అన్నింటికంటెముందు మీ ఆరోగ్యము విషయమై ఎక్కువ శ్రద్ధవహింపతలెను. నాకష్టముల విషయమై దిగులుపడవద్దు. ఆటులచేసిన మీ ఆరోగ్యాభివృద్ధికి అడ్డు వచ్చినవచ్చును." (యు. ప్రె.)

పండిత శాంతి స్వరూప గారికి శిక్ష

అసత్యము చెప్పిననేరారోపణ

లక్నో, మే 27:—

ప్రభుత్వోద్యోగికి అసత్యముచెప్పిన నేరారోపణకు కాంగ్రెసు యం. యల్. ఎ. అగు పండిత శాంతి స్వరూపగారికి సాహబాదు సబుడివిజనల్ మేజస్ట్రేటు 6 వారముల కఠినజైలు, రు 50 జరిమానా, విధించిరి.

ప్రాసిక్యూషన్ ననుసరించి జాంసర్ గామమునకు చెందిన చబ్బా చమార్‌గారు ముద్దాయితో అసెంబ్లీ ఎన్నికలలో నాటీచేసిరి. ఎన్నికల ప్రచారమున శాంతిస్వరూపగారు జిల్లా మేజస్ట్రేటుకు వ్రాసినజాబులలో చబ్బా చమార్‌గారు పట్టుదలగల కాంగ్రెసుప్రచారకు డనియు, సంస్థాన ఉద్యోగులు వీరిని కొట్టి చంపిరనియు గలదు. ఎన్నికల సందర్భమునసే చబ్బా చమార్‌గారిని చంపిరని సాక్ష్యము చూపించిరి.

అపీలు దాఖలుచేసిరి. సెషన్సుజడ్జి శాంతి స్వరూపగారిని విడుదలచేసిరి. (అ. ప్రె.)

మాంసపువర్తకులసమ్మె

అంతరించుట

బొంబాయి, మే 27:—

లైసెన్సు పందర్భమున మునిసిపాలిటీకి గొడ్లెసూంపపు వర్తకులకుగల పేచీపరిష్కారమైనందున సూంపపు వర్తకులు యూనియన్ కోరికప్రకారము సమ్మెను చాలించిరి. (యు. ప్రె.)

రీసెట్లమెంటు నిలిపివేయుట

ప్రభుత్వమువారి ఉత్తరువు

గుంటూరు, కర్నూలులందు మార్పురేట్లు అమలుజరుగవు

(స్వకీయవిలేఖరి)

ఉదకమండలం, మే 27:—

మంత్రివర్గమువారు క్రొత్తసెట్లమెంటు కార్యము లేవియు జరుప నుద్దేశింపలేదని ప్రకటించియుండిన ప్రకారము, నేడు వెలువడిన ఉత్తరువులో, యిటీవల ప్రారంభింపబడిన కోయంబత్తూరు తిన్నవెల్లి జిల్లాలలో రీసెట్లమెంటు పనులన్నియు నిలిచేయవలెనని ఆజ్ఞాపించిరి. చెంగల్పటు, కరూరు తాలూకాలయందు (తిరుచనాపల్లిజిల్లా) త్రికాపళం, ఇచ్చాపురం తాలూకాలయందును క్రొత్త రీసెట్లమెంటు కార్యము లేవియు జరుగరాదనియు ఉత్తరువు చేసిరి.

ధరలను బట్టి నిర్ణయించిన క్రొత్తరేట్లు ప్రభుత్వము వారు యిదివరకు ఆమోదించినవి, గుంటూరు కర్నూలు జిల్లాలందును నీలగిరులలో షెవరాయిను ఉదకమండలం, కూనూరు తాలూకాలయందు ప్రత్యేక పంటలు పండించి నందున వృద్ధి జేయబడిన ఏకరేటి రేట్లును ప్రస్తుతము అమలు జరుగరాదని గూడ ఉత్తరువు జేసిరి. సేలతరం మార్పులు, నీటి సదుపాయము మార్పులు, గ్రూపింగు మార్పులను ననుసరించి ధరలను బట్టి కాక మార్పులను బట్టి రేట్లు వృద్ధి చేయుచు ప్రభుత్వమువారు ఉత్తరువులు చేసియుండిరి. సేలం జిల్లాలోను, కొండ్రగామము లందును గూడ యిట్టి మార్పులను ఉత్తరువు చేసిరి. ఈ కార్యములన్నియు పై ప్రాంతములందు పూర్తిచేసి రికార్డులను పూర్తిగా వ్రాసియుంచ వలెనని కోరిరి. గుంటూరు కర్నూలులందు యింతకు మించిన కార్యమేమియు జరుగరాదని రిజర్వు బోర్డు వారికి ప్రభుత్వమువారు తెలియజేసిరి.

పాలకొండ తాలూకాయందు 103 గ్రామములలో సెట్లమెంటు కార్యములు జరుగవలెనని యే నిశ్చయించిరి. ఇతరప్రాంతములగూర్చి ఆయాతావులకు అనుకూలమగు ప్రత్యేకపుత్తరువులు గావించిరి.

రిజర్వు బ్యాంకు వాటాలు

మితియేర్పడుచుట గూర్చి చర్చ

కలకత్తా, మే 27:—

రిజర్వుబ్యాంకు తూర్పు శాఖబోర్డు సభయందు నిన్నను; వాటాదారులవద్ద నిర్ణీతసంఖ్యకు మించియుండరాదని నిర్ణయించవలె ననువిషయము ఎ. కె. గోషుగారు ప్రతిపాదింపగ చర్చకు వచ్చెను. ఈ విషయమున రిజర్వుబ్యాంకుచట్టము సవరించులోపున స్థానికబోర్డు లన్నింటికి వ్రాసి, వారి అభిప్రాయము తెలుసుకొనవలెనని యీ బోర్డువా రభిప్రాయపడుగురుసవరణచట్టము చిత్తుమసాయిదా ముందుగ కొన్ని ప్రతులు తయారు చేసి స్థానికబోర్డులకు పంపిన, వారు ఆ విషయము చర్చించి తమ అభిప్రాయమును ఇండియా ప్రభుత్వమునకు పంపవలసినదిగా తీర్మానించబడెను. (అ. ప్రె.)

సహకార సంఘములు సాహుకారుల కంటె నయము కాదు

జమ్నాదాసు మెహతాగారి ఆర్థికవిధానసూచన

జినీవా నిపుణుని రక్షింపగోరుట

బొంబాయి, మే 27:—

వాణిజ్యపట్టభద్రుల సభలో బొంబాయి మంత్రుల ఆర్థికవిధానము గూర్చి దెల్పుచు ఆర్థిక మంత్రి జమ్నాదాసు మెహతాగారు తాము ప్రజలకు పూర్తిగ తోడ్పడ నిశ్చయించితిమని చెప్పిరి. రాష్ట్రశాసన సభ దాని నంగీకరింపవచ్చును. లేదా నిరాకరించ వచ్చును. ఈ కార్యవిధానము కొనసాగించుటకు శాసనసభ వారు 125 లక్షలు అంగీకరింప వలెను.

"గ్రామీయుల ఋణభారము తగ్గించుటకు సహకార సంఘములు నిరర్థకములయినవి. అవి కొంతవరకైన సహాయము చేయజాలక పోయినవి. ప్రస్తుతము సహకార సంఘము మారుపేరుతో నున్న "సాహుకారు" లనవచ్చును. అంతకు మించి యేమియు జరుగుట లేదు. వ్యవసాయదారుల ఋణము లన్నింటిని ప్రభుత్వమువారే ఋణముచేసి తీర్చవలెననిరి.

పరిశ్రమల కార్మికులగూర్చి దెల్పుచు మెహతాగారు, యీ రాష్ట్రమునందు పనివాండ్లలో సోమలు ఇన్సురెన్సు స్థాపించుటకు జినీవా అంతర్జాతీయ కార్మిక కార్యాలయమునుండి ఒక నిపుణుని తెప్పించుటకు ప్రభుత్వమువారు తలపెట్టిరని దెలిపిరి. (అ. ప్రె)

సర్ కె. వి. రెడ్డిగారు

సర్ కె. వి. రెడ్డినాయుడుగారు మదరాసు ప్రధానమంత్రి నేడు ఉదకమండలమునుండి మదరాసువచ్చిరి. తాడేపల్లిగూడెం, భీమవరం, నర్సాపురం, అమలాపురం, ఉప్పలపుష్ప, పెద్దాపురం, రాజమహేంద్రవరం, రాజమండ్రి మున్నగు పురములకు పోవనున్నారు.

సప్లిమెంటరీ ఆర్డర్సు ఇన్ కౌన్సిల్

సిమ్లా, మే 27:—

జూను మాసములో సప్లిమెంటరీ ఆర్డర్సు ఇన్ కౌన్సిల్ అనునవి రెండు ప్రచురింపబడునన్నట్లు తోచుచున్నది.

ప్రాకచట్టములన్నియు క్రొత్తరాజ్యాంగచట్టముతో సంధానము చేయబడినపిదప, క్రొత్తగ మార్చినెల 31 వ తారీఖులోగా చేయబడిన చట్టములనెల్లగూడ పరిపుచ్చుటకు మొదటి ఆర్డర్ ఇన్ కౌన్సిల్ చేయబడగలదు.

ఫెడరల్ కోర్టుయొక్క క్రిందిజడ్జీల సెలవు, పింఛనులనుగూర్చి రెండవ ఆర్డర్ ఇన్ కౌన్సిల్ చేయబడగలదని తెలియుచున్నది. (యు. ప్రె.)

ఇండో బ్రిటిష్ వర్తక రాయబారములు

ఉద్యోగేతర సలహాదార్లు ఇంగాండుకు పోవుట

బొంబాయి, మే 27:—

ఇండో బ్రిటిష్ వాణిజ్య సంప్రదింపులు లండను నగరమున జరుగనున్నవి. భారత ప్రభుత్వమునకు సలహా నిచ్చుటకై ముగ్గురు ఉద్యోగేతరులు నేడు ఇంగ్లాండుకు పోయిరి. వీరందరును "కాంటిపి ఆంకనో" అను ఇటలీదేశపు స్టీమరు మీద బయలుదేరి పోయిరి. ఉద్యోగేతర భారతీయ సలహాదార్లు ఎవరనగా సర్ పురుషోత్తమదాస్ తాకూర్దాస్, జి. డి. బిర్లా, కస్తూరీభాయి లాల్భాయిగార్లు.

సర్ పురుషోత్తమదాసుగారు ఏమియు చెప్పనొల్లక ఇట్లు చెప్పిరి:—

"మామామ్రుదులై యున్నచో కొన్నిసమయములందు చాల లాభముండును. ప్రస్తుత సమయము అట్టిది."

బిర్లాగారిని సందర్శింప వారిట్లుచెప్పిరి:—

రాబోవు రాయబారముల సమయమునందు, నేను నాసహచరులతో కలిసి, ఇండియాయొక్క పరోక్షదాక్షి తగినట్టియు, ఇండియాయొక్క పరిశ్రమల అవసరములను గుర్తించియు, భారతదేశ శ్రేయోదాయములను వాంఛించియు, భారతప్రభుత్వమునకు సత్సలహా నిచ్చుటకు ఆశించుచున్నాను.

ఆస్ట్రేలియామీదనే ప్రయాణము చేయుచున్న విఖ్యాతపురుషులలో, మాస్కోకు పోవుచున్న డా॥ బి. సి. రాయిగారును, తాతాకంపెనీ యొక్క చేర్మెను సర్ నారోజీ సక్లత్వాలాగారును, లేడీ ఫోకస్వాలాగారును, జస్టిస్ హైదర్‌గారును గలరు. (అ. ప్రె)

హైదరాబాదునగరమున ఫైర్ బ్రిగేడు శాఖ

25 లక్షలు ఖర్చుపెట్టదలచుట

హైదరాబాదు (దక్కన్), మే 27:—

మోతీమహల్ టాకీలో అగ్నిప్రమాదము తటస్థించిన తర్వాత నగరమున ఫైర్ బ్రిగేడుశాఖలు అభివృద్ధి చేయదలచిరి. ఇందులకు మొత్తము 25 లక్షలు ఖర్చుపెట్టదలచిరి. నగరమున ఇంకొమూడు ఫైర్ స్టేషనులను నిర్మింపదలచిరి. ఆరు ఫైర్ ఇంజనులను కొనదలచిరి. ప్రత్యేక ఉపసంఘము దీనికిచెందిన రిపోర్టును తయారుచేయుచున్నారని తెలియుచున్నది. (అ. ప్రె.)

రేపల్లె భూమి తనఖాబ్యాంకి ఎన్నికలు

(స్వకీయవిలేఖరి)

రేపల్లె, మే 26:—

రేపల్లె భూమితనఖాబ్యాంకి ఎన్నికలు నిన్న టిరోజున స్థానిక ఉన్నత పాఠశాల భవనములో మధ్యాహ్నము 12-30 గంటలకు జరుపబడెను. తాలూకాలో వివిధ గ్రామాదులనుండి సుమారు 200 మంది ప్రతినిధులు విచ్చేసిరి. ఎన్నికలు తీవ్రపోటీతో జరిగినవి.

ప్రథమములో బ్యాంకి అధ్యక్షులను రావు సాహెబ్ వద్యం భోగప్పయ్య శాస్త్రిగారు మీటింగుకు హాజరుకానందున ఆ సభ కధ్యక్షతకు శ్రీయుతులు చావలి శ్రీ కృష్ణయ్య పంతులు, కె. వి. సుబ్రహ్మణ్యము శాస్త్రిగార్లు పోటీచేయగా, శ్రీయుత కె. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి (వకీలు) గారు అధిక సంఖ్యాకులచే ఎన్నుకొనబడిరి. తదుపరి బ్యాంకి డైరెక్టర్లుగా యీ క్రింది వారు ఎన్నుకొనబడిరి:—

శ్రీయుతులు (1) ప్రభల సుబ్రహ్మణ్యం (వకీలు) (2) జి. రామనాథం (వకీలు) (3) పి. భావన్నారాయణ (4) తడవర్తి అచ్చయ్యశాస్త్రి (సం. జిల్లాబోర్డు సభ్యులు) (5) పయ్యావ్ మల్ దుమసాహెబు (6) గాజుల బసవ పున్నయ్య (7) కటికినేని వెంకటహనుమంతరావు.

శ్రీయుతులు నేతి వెంకటరమణ, గోగినేని గోపాలరావు (వకీలు) అనీగల్ ఎడ్వినిజర్లుగా ఎన్నుకొనబడిరి.

ఆళ్వారు మహారాణి

సానుభూతి చూపినవారికి కృతజ్ఞత

ఆళ్వారు, మే 24:—

ఆళ్వారుమహారాణి ఈ క్రింది ప్రకటన గావించిరి:—

"స్వదేశ విదేశములలోని బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషుల నుండి యోదార్పు సందేశములు చేరు చున్నవి. అకస్మాత్తుగా తీరని నష్టము కలిగినది. దీని నుండి తెప్పరిల్లుటకు తగినంత బలమును శ్రీరామచంద్రుడు ప్రసాదించినవెంటనే ఈసందేశములను వ్యక్తిపరముగా ప్రత్యుత్తరము లొసంగెదను. ఈ లోగా కష్టములో నున్న నా పట్ల సానుభూతిని వెల్లడించిన వారికి కృతజ్ఞతను ప్రకటించు చున్నాను" (అ. ప్రె)

బిర్లాగారు ఆంగ్ల రాజకీయవేత్తలతో మాట్లాడ నుండుట

బొంబాయి, మే 27.—

వర్తక సంప్రదింపుల విషయమై ఇంగ్లాండుకు పోవుచున్న బిర్లాగారిని యంసైడ్ ప్రెస్సు వారు సందర్శించి, భారతదేశములో ఏర్పడియున్న సందిగ్ధస్థితిని గూర్చి బ్రిటిషు చివర్నమెంటున కెరిగింతురాయని అడుగ, తాను బ్రిటిష్ రాజకీయ వేత్తలను వ్యక్తిగతముగ జూచి, హిందూదేశము యొక్క యథార్థ భావములను తెలియ జేయుదుమనియు, పంచిగ్ధ స్థితులను వెంటనే చక్కబఱచుట ఉభయదేశములకును శ్రేయోదాయక మనియు తెలుపగలను ప్రత్యుత్తర మిచ్చిరి. (యు. ప్రె)

తిరునల్వేలి- తిరుచుందూరు రోడ్డు సమస్య

పత్రికా రిపోర్టును ప్రభుత్వమువారు ఖండించుట

మదరాసు, మే 28.—

తిరునల్వేలి - తిరుచందూరురోడ్డుపై బస్సు ప్రయాణమునకు అవకాశము తొలగించిరి.

ఈ సందర్భమున 15 తేదిని ఉదకమండలములో రాయబారవర్గమువారు గౌ॥ హోంమెంబరుకు విన్నవించిరి. దీనికి చెందిన రిపోర్టు మదరాసు మెయిలు పత్రిక మే 21 తేది పంచికలో వెలువడెను. ఈ రిపోర్టును ప్రభుత్వమువారు గమనించి, ఇట్టి రిపోర్టుకు తాము అనుమతి యొసంగలేదనియు, రిపోర్టు సరియైనది కానియెడ ప్రభుత్వమువారు తెలియజేసిరి.

ఇద్దరు మహమ్మదీయులు గాయపడుట

అమరావతి, మే 27.—

రెండుదినములు శాంతముగా ఉండెను. నేడు మరల కలహము సంభవించెను. ఇద్దరు మహమ్మదీయులు గాయపడిరి. కలహము వెంటనే శాంతించెను. (అ. ప్రె)

యం. సి. రాజాగారు

సింలా, మే 27.—

పశువుల సమావేశమునకు హాజరగుటకు సిమ్లా వచ్చిన అభివృద్ధి శాఖా మంత్రి గౌ. రావుబహదూరు యం. సి. రాజాగారు బయలుదేరి మదరాసు వెళ్లెదరు. (అ. ప్రె.)

అసత్యప్రచారము

హైదరాబాదు (దక్కన్), మే 27.—

నైజాం ప్రభుత్వమువా రీక్రింది ప్రకటన గావించిరి:—కాంగ్రెసుతో బోటీచేసి ఎన్నికలలో పాల్గొనుటకు గాను ముస్లింలీగును నైజాం నవాబు ఎక్కువగా ఆర్థికసహాయముచేసిరనికొన్ని పత్రికలు ప్రచురించెను. ఈప్రచారమునకు ఎట్టి ఆధారము లేదు. (అ. ప్రె.)

బ్యాంకులో దొంగతనము

బొంబాయి, మే 27 —

సుందరుదాసు మొరాజీగారి మేనల్లుడు త్రికందాసు గోపాల్‌దాసుగారు నేటి మధ్యాహ్నము 2-30 గంటలకు రు 1500 బ్యాంకులో దాచుకొనుటకుగాను బ్యాంక్ ఆఫ్ ఇండియాకు వెళ్లిరి. నేవింగ్సు అకౌంటుఫారం పూర్తిచేయుచుండగా వీరిదగ్గర ఉన్నపైకమును ఎవరో అపహరించిరి. పోలీసు రిపోర్టు చేసిరి. విచారణ జరుగుచున్నది. (అ. ప్రె. సై)

పెషావరులో ఉత్సవము

పెషావరు, మే 27 —

కిస్సాఖాని బజారులోని ఆఫ్ఘుక్ భవనమున ఆఫ్ఘనులు 19 వవ ఆఫ్ఘుక్ స్వాతంత్ర్య దినోత్సవమును జరిపిరి.

డాక్టరు ఖాన్‌సాహెబ్, పెషావరు డిప్యూటీ కమిషనరు, న్యాయవాదులు, శాసనసభ్యులు మునిసిపాలిటీ సభ్యులు ఉత్సవమున పాల్గొనిరి. భవనమును విద్యుచ్ఛక్తి దీపములతో అలంకరించిరి. (అ. ప్రె.)

శిశుశిక్షణము – మాతృభాష

బుర్రా వెంకటనాంచారయ్య, బి. ఏ.

భావ సాధారణముగ రెండు ధర్మముల నిర్వహింపవలసియున్నది. అవగాహనము నావిష్కరణమునం దది యప్రమత్తత జూపుచుండును. మొదటిధర్మము శిశువు జ్ఞానార్జనము నొనర్చుటయందును భావనను విజృంభింప జేయుటయందును తోడ్పడును. ఇట్టికార్యమును భాషాధ్యయనమువలను వ్యవహారమువలన నతడొనరింపగలుగుచున్నాడు. రెండవధర్మము వానికి సునిశ్చితమగు భావావిష్కృతి యొనర్చుటకు దోడ్పడును. దీనిని బట్టి మాతృభాషాబోధన పఠనము, లేఖనము, భాషణము నను మూడుసాధనములవలన సమగ్రముగ నొనరించుటకు వీలుపడునని తేలుచున్నది.

పఠనము

శకుబోధన శాస్త్రపద్ధతులపైన నాధారపడియుండును.

1. ఉపాధ్యాయుడు ప్రప్రథమమున లిఖితములగు పదములను భావనలుగా మార్చుశక్తిని గరపవలయును. (5 సంవత్సరముల వయస్సు)

2. తరువరి యాతనియందు పాఠ్యభాగమును సంగ్రహముగ జేసెడిశక్తి జనింపజేయవలయును. (6 సంవత్సరములవయస్సు)

3. ఆ ఘట్టమును దాటినతర్వాత వానియందొజ్జపశక్తిని నుత్పాదింప జేయవలయును. (వయస్సు 7 సంవత్సరములు)

4. తర్వాత నాతడు చదివినదానినంతయువిమర్శించునటుల జేయవలయును. (వయస్సు 8 మొదలు 9 వరకును).

బోధనాపద్ధతి- మొదటి సంవత్సరము

1. మొదట బిడ్డలకు, ఓనమాలుగాని, అ అలుగాని నేర్పించుట మంచిదికాదు. మొదట నుండియు బాలునికి పదములవే చూపవలయును. అట్టి పదములక్రింద వానికి సంబంధించిన చిత్రపటము లుండవలయును. క్రొత్తక్రొత్త సంజ్ఞలను గాని పదములనుగాని నెఱ్ఱని రంగుతో ముద్రింపజేయుట మంచిది.

2. వర్ణములను వరుసగ బిడ్డలకు నేర్పింపనగత్యములేదు. వాని నేక్రమమున నేర్పిన పదజాలమును బాగుగ బోధపరచ వీలగునో యాపద్ధతి నవలంబించుటే బాగు. అచ్చుల నెక్కువగ మున్ముందు నేర్పవలయును.

3. ఒక క్రొత్తవర్ణమును నేర్పగనే దాని నుపయోగించి యెన్నియేని పదములను రచింపవలెను. అట్టి పదములను సమగ్రముగ బుడుతలకు బోధింపవలయును. అంతకుముందు బుడుతలకు నేర్పిన వర్ణములుగూడ నట్టి పదములలో నుపయుక్తములగునటులఁ జూడవలయును.

4. ప్రతి నూతనపదమును నేర్పిన వెంటనే యట్టి పదములనుగాని యితఃపూర్వము నేర్పిన పదజాలమునుగాని విరివిగ నుపయోగించుచు చాల వాక్యములను వారికి నేర్పవలయును.

అంకురార్పణము

వర్ణవిభేచనము:—ఆ, ట, అ = అట, అట

నూతనవర్ణము—క = అటక, కటకట

ఇటులనే పదరచనము గావింపవలయును. ఇంతవఱకును పాఠము చెప్పబేటులనో వివరించియుంటిని. అట్టిపాఠమును చింతనచేయు పెట్టులనో యిఁక మం దారయుదము.

1. అతిత్వరితముగఁ జెప్పిన పాఠమును చిన్నవాండ్రచేఁ జదివించుట (2) చేసిన పాఠమునందు క్తలేఖనముఁ జెప్పి వేర్వేరుపదములను బిడ్డలచే వ్రాయించుటయును,

రెండవనాటి పాఠము:—ఈ పాఠములో నీవు నేర్పదలచుకొనిన నూతనవర్ణమును నల్లబల్లపై వ్రాసి (ర) దాని నుచ్చరించి బిడ్డలచేత నుచ్చరింపజేయుము. సరిగ వ్రాయఁగల్గునంతవఱకును బిడ్డలచే దానిని వ్రాయింపుము (2) తర్వాత నిటుల నేర్చుకొనిన వర్ణములతో క్రొత్తపదములను రచింపజేయుము. అర, అరక (3) ఈరీతిగ నొన్ని యక్షరములను పదనిర్మాణము నేర్పిన పిమ్మట నాంధ్రవర్ణసమామ్నాయము గల యొక పేటిక నొసంగి తరగతిలోని బిడ్డ లందరిచేతను నావర్ణపంక్తి సాహాయ్యమున పదముల నిర్మింపజేయవలయును. వేర్వేరు సంజ్ఞలను ప్రత్యేకములగు పంచులలోగాని యరలలోగాని తీర్చియుంచవలయును. బిడ్డలు దీనితో నాడుకొనినతర్వాత నుపాధ్యాయుడు తిరిగి సంజ్ఞలన్నింటిని వాని వాని స్థానములం గుంచవలయును. ఒకవేళ నాకక్షియందలి తెలివి గల బిడ్డలుగూడ నిట్టికృత్యము నొనర్పవచ్చును.

4. బిడ్డల కిట్టిపేటిక నిచ్చినవెంటనే "అటక" యను (అ) శబ్దమును పలకపైన నమర్చునటుల నుత్తరువుల నొసంగుము.

(ఆ) వార లట్లాచరించినపిమ్మట నాపదమునే తిరిగి వారిపలకలపై వ్రాయించవలయును. దినమునకు రెండుమూడు నూతన పదములకంటె నెక్కువనేర్పుట మంచిదికాదు. ఇటుల కొన్ని మాటలను నేర్పిన తర్వాత తమ కిదివరకు తెలిసిన వర్ణసమామ్నాయముతో వలయు నన్నిపదములు రచించునట్లు తగినంత యభ్యాస మొసంగవలయును.

5. శీఘ్రపఠనము:-ఇది ముఖ్యావసరము. పెద్దవారు చదువునపుడు మున్ముందు వర్ణములను పోల్చి యటుపిమ్మట పదముల గుర్తించుటలేదు. కాని బిడ్డలట్లుగాక ప్రత్యేకముగ వర్ణముల ముందు కనుగొని యటుపిమ్మట పదముల గుర్తించును. ఈరీతిగనే వారి చుట్టములను సహితము బిడ్డలు గుర్తించుచుందురు.

క్రొత్తక్రొత్త వర్ణములతో రచితములగు పదములను జగువునపుడు పదమునందలి వర్ణములన్నింటిని నోట పట్టించవలయును. కాని యభ్యాసములందలి పదములను చదువునపుడుగాని, పరిచితములగు వర్ణములతో గ్రాలుపదములను చదువునపుడుగాని వర్ణముల నుచ్చరింప నగత్యములేదు. బిడ్డలచే పదముల నతి త్వరితముగ గుర్తుపట్టించుటకుగాను మీకుదోచిన పద్ధతిని దేనినైన నవలంబించవచ్చును. నీవిపుడు చాటుచేసి నల్లబల్లపైన నొకపదమును వ్రాసి యాపదము నొకయట్టతో గప్పివేసి పిల్లల నాయట్టవైపు జూచునటుల జేసి హఠాత్తుగ నద్దానిని తీసివేసి యా పదమును వారిచే చదివింపవలయును సరిగ జదివినవారిచే నా పదమును పలకలపై వ్రాయింపవలయును.

రెండవ సంవత్సరము

(6 సంవత్సరముల వయస్సు) ఈ వయస్సువారలచే ముఖ్యముగ పుస్తకములందు ముద్రితములగు విషయజాలమును సంగ్రహముగ వ్రాయించవలెను. మున్ముందు బిడ్డలచే నవిరళముగ జదివింపవలయును. కాని దినములు పై బడిన కొలదియు వారిచేత లోలోననే చదివింపవలయును.

బోధనావిధానము

పాఠశాలలందు బిడ్డలు తాము సాధారణముగ నెటుల భాషింతురో యటులనే చదువవలయును గాని వారు కూనిరాగములు తీయుటకు ప్రారంభించుట మంచి యలవాటుకాదు. ఎచ్చటనెచ్చట నాపవలయునో యచ్చట నాపి చదువవలయును. పాఠము సంభాషణారూపమునన్నచో పంతులాకభాగమును, మరియొకభాగము నొక బాలుడును చదువుట మంచిది. అటుల బాలుడు చదువునపుడు కఠినపదములు మధ్యవచ్చినచో వానినాపి యాయాపదములకు నుపాధ్యాయుడర్థము చెప్పుట మంచిది. ఇంతకంటెను మంచి పద్ధతియొకటి కలదు. అద్దియన అయాపాఠములందలి కఠినపదములు కర్థము మొదటనే వారలకు నేర్పుటయే యగును. పిమ్మట మరియొకబాలుని పిలిచి తరగతి వారలకెదుట నిలబెట్టి చదివిన పాఠభాగమును సంగ్రహముగ చెప్పించవలయును. వాడటుల చెప్పిన పిమ్మట తరగతియందలి బాలురలో నెవ్వరేనియు తప్పులు చూపగలవారలు నిలువుమని యుపాధ్యాయుడు దుత్తరువుల నొసంగవలయును. వారు లేచి నిలుచుండగా నొక్కరొకరి నుపాధ్యాయుడు ప్రశ్నింపవలయును. పిండిపాఠమునంతయు సంక్షేపరూపమున చెప్పిన బాలుం డింకను నిలచియుండి తానే వేని యల్ప విషయముల నెందులకు వదలెనో తను సమూధానము చెప్పవలయును.

4 పాఠము ముగియగనే తిరిగి దాని నీ క్రింది విధమున చింతనజేయుట మంచిది. మధ్యమధ్య వ్రాతపనిగూడ బిడ్డల కొసంగవలయును. ఎప్పుడు నొకటే తీరున నోటితో చెప్పలేక పిల్లలు విసుగు జెందునపుడు వారలచే కొన్ని ప్రశ్నములకు పదుత్తరములు పలకపై వ్రాయించుట మంచిది. పరిశమగు ప్రశ్నలను మాత్రమే వేయవలయును. పదముల కర్థమునుగూడ నడుగవచ్చును. వర్ణక్రమమును గాని, వ్యాకరణాంశములను గానియడుగరాదు.

లోలోన చదువులు

పై పాఠము ముగియుగనే దానితర్వాత పుటను బిడ్డచే చదివింపవలయును. వారిలో వారుచదువలెను గాని బయటకు చదువరాదు. పెదవులు కదలకుండునటుల వెన్నెలు రెండు పెదవులపైనను నిలువుగ వారిచేత పెట్టించవలయును.

వారమునకు రెండుపర్యాయములు భాషాసమయమగు పాఠములను చెప్పవలయును. ఈ రెంటిలో నొకటి యుక్తలేఖనమును, మరొకటి వ్యాకరణముగాని పదముల కర్థము చెప్పవలసిదిగాని యై యుండవలయును. వ్యాకరణ బోధ యీ ఘట్టమున నత్యల్పముగ మాత్రమే చేయవలయును. వస్తునామములను బిడ్డలచే నిర్దేశంపచేయుటయును మంచిదే. భాషానిర్మాణము నవగతముచేసికొనుటకు వ్యాకరణము చాలవరకు దోడ్పడును. కాని యిట్టితరి వ్యాకరణబోధ ప్రధానాంశముగ పరిగణించకూడదు. అట్టిది భాషాధ్యయనమునకు దోడ్పడునటుల జూడవలయును.

ఉచ్చారణ

బిడ్డలచేత కాపీలు వ్రాయించునపు డుచ్చారణ దక్షులుగానివారలచేత శబ్దములను బిగ్గరగ చదివించుట మంచిది.

పద్యములను గద్యము చదువునటులనే చదివించవలెను, యుపాధ్యాయు డీక్రిందినియమమును మాత్రము పాటించవలెను.

1. నిలిపి చదివెడి విషయము కడుంగడు శ్రద్ధ జూపింపవలెను.

2. బిడ్డలచే నొక్కొక పద్యమును పలుమారులు చదివించవలయును. బిడ్డలు సామర్థ్యముతో పైకి చదువగల యపుడు తినంతట తాను పద్యమున కర్థముచెప్పక యట్టి యర్థమును బిడ్డలనుండి రాబట్టుట మంచిది. కఠినపదముల కర్థము మాత్రము చెప్పవలెను. కాని బుడుతలు దాని నిప్పట్టుగ జదువనేర్చికొనవలయును. పద్యబోధను గూర్చి విపులముగ వ్రాయదలచుకొంటిని గనుక దాని నిట వీడుచుంటిని.

మూడవ సంవత్సరము

(వయస్సు 7 సంవత్సరములు) ఈ తరగతియందు బిడ్డలాపియాపి చదువ పెన్సిలుతో గుర్తుపెట్ట నవసరములేదు. ఎక్కువ పుటలు వారిచేత చదివింపవలెను. 75 మొదలు 80 వఱకును పుటలు గల పాఠములనే వీరికి పాఠ్యగ్రంథములుగ నిర్ణయింపవలయును. చాలవఱకు పాఠములను లోలోననే చదివింపవలయును. చదివిన దానిని సంక్షేపముగ బిడ్డలు వ్రాయవలెను. మున్ముందు బిడ్డలిచే చెప్పించి యటు పిమ్మట వ్రాయునట్లు లొనరింపవలయును.

(నాల్గవ సంవత్సరము నయిదవసంవత్సరమును) ఈ ఘట్టమున చక్రమమగు పఠనము బిడ్డలొనరించునటులఁ జేయవలెను. తాము జగువు పాఠము వీ క్రిందివిధమున వారిచే విభజింపజేయవలెను.

విద్య 1. జిల్లాబోర్డుల విధులు

1. ప్రాథమికవిద్య, (2) మాధ్యమికవిద్య,

ఆరోగ్యము

(1) పర్యవేక్షణము

(2) తచ్ఛాఖావిధులు.

రోడ్లు

1 నిర్మాణము

2 బాగుపఱచుట

3 వంతెనలు

ఈ యుపశీర్షికలు వానిప్రాముఖ్యము ననుసరించియే వ్రాయవలెను. యుక్తాయుక్త విచక్షణలేక గ్రుడ్డిగ చేనబడినతెఱంగున చదివిన బిడ్డలు గ్రహణశక్తిలేని జంతువులచందంబున నుందురు. ఇంతవరకును సమగ్రముగ చదివినబిడ్డలు తమంతట తామే నభిలాష కనుపరుతురు.

లేఖనము

(5 సంవత్సరములనుండి) ప్రప్రథమమున వీరలన్నప్పింపవలసిన ముఖ్యవిషయ మేమనగా క్రమముగ వర్ణములను సక్రమముగ చలనముతో వ్రాయుటయే. త్వరగా వ్రాయునపుడీపద్ధతి మొదటి నుండియు నభ్యస్తమైనచో వ్రాతి జలుగుదేలక స్పష్టముగనుండును. ఇట్టిక్రమచలనమును గుంట "ఓనమాలు" వ్రాయించియు నట్టలమధ్య వర్ణముల నన్నింటిని చెక్కి యట్టియట్టలను పలకపైపెట్టి వ్రాయించుటచేతను నేర్పవచ్చును. ఇంక నిట్టి దానిని నేర్పుట కితర పద్ధతులెన్నియోగలవు గాని విస్తరభీతిచే వాని నిట బేర్కొనుటలేదు.

ఉక్తలేఖనము

లేఖనమున కిది చాలవరకు తోడ్పడును. చదివిన పాఠమునుండియే యుక్తలేఖనము చెప్పవలయును. పిల్లలు తప్పువ్రాయుదురేమోయని పంతులుజిహ్వ జేసించెడి శబ్దములన్నింటిని అయిదు పర్యాయములు వారలచేత వ్రాయింపవలెను. తదుపరి పదవమును పదేపదే త్రిప్పి చెప్పకుండా నిదానముగ చెప్పుట మంచిది. అంతయు ముగిసినతర్వాత మారల నొకమాటు మొత్తమునంతయు చదువవలయును. అట్లొనర్చునపు డాపవలసినచోట నాపవలెను. అట్టియెడ బిడ్డలు విరామచిహ్నములను పెట్టుదురు. తదుపరి బిడ్డలను పద్యములు చదువునటులజేసి యుపాధ్యాయుడు తనంతట తానే యందలితప్పులను దిద్దవలయును.

ఉపన్యాసములు

చిన్న బిడ్డలచె వేర్వేరు విషయములపైన నుపన్యాసములు వ్రాయించి వారిచే నభిప్రాయపెట్టించి శిశుసంఘములయం దుపన్యసింప జేయవలయును. వార లుపన్యాసము నొసంగు సమయమున తప్పులేవైన నొనర్చినచో వానిని సూచించుటకుగాను బల్లపై చిక్కటితో నుపాధ్యాయుడు కొట్టుచుండవలెను.

నెల్లూరు

విశ్వవిద్యాలయమునకు సభ్యుడుగా దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు ఎన్నుకొనబడిరి

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, మే 26:—

నెల్లూరుజిల్లానుండి ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు లోకల్ బోర్డుల తరపున ఒక స్థానముకలదు. ఆస్థానమునకు నేటి సాయంకాలము 4 గంటలవరకు పోస్టుద్వారా బ్యాలెట్టు కాగితములను తీసుకొనబడినవి. 4.30 గంటలనుండి నెల్లూరు జిల్లాకలెక్టరు హుమాయూన్ సాహేబుగారు గణించుటకు ప్రారంభించిరి.

దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డిగారికి	50
పి. పున్నయ్యగారికి	4
మొత్తం పోలుకాబడినది	54

దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డిగారు ఆంధ్రవిశ్వవిద్యాలయ సభ్యుడుగా ఎన్నుకొనబడినట్లు రిటర్నింగు ఆఫీసరు హుమయూన్ గారు ప్రకటించిరి.

నెల్లూరుజిల్లా కాంగ్రెసు వర్కింగు కమిటీ మీటింగు

నెల్లూరు, మే 26:—

నెల్లూరుజిల్లా కాంగ్రెసు వర్కింగు కమిటీ మీటింగు నిన్న (25-5-37) సాయంకాలము ఏనుగ రాఘవరెడ్డి-బి. ఎ. బి. యల్. గారి అధ్యక్షతక్రింద జరిగినది.

శాంతికి ఎట్టి భంగమును కలిగింపక సక్రమమార్గమున వర్తించుచుండిన కొత్తపట్నం పేపరి పాఠశాలను సర్కారువారు అక్రమముగా పరిగణించుట అన్యాయమనియు మీరుమిక్కిలి అట్టి పాఠశాలా విద్యార్థులపై అరెస్టుచేసిన తరువాత కూడా జరిగినట్లు ప్రచురింపబడిన లాటీచార్జీలు ఘోరమనియు, ఈసభవారు అభిప్రాయపడుచూ గవర్నమెంటువారి నిరంకుశవిధానమును గర్హించుచున్నారు.

2. భారతస్వాతంత్ర్యము కొరకు పాటుబడుటలో ప్రభుత్వమువారి నిర్బంధ విధానమువకు గురియై 26 సంవత్సరముల కారాగార శిక్షను అనుభవించి విడుదల కాబడిన బారిష్టర్ సావర్కరుగారిని ఈ సభవారు అభినందనచుచు తమ సంతోషమును వెలిబుచ్చుచున్నారు.

నెల్లూరు మునసపుకోర్టు తెరచుట

నెల్లూరు మునసఫ్‌కోర్టు నేడు (26-5-37) నిండుపేషలో తెరచిరి. మునఫ్‌కోర్టు లన్నియు అల్లాడి రామబ్రహ్మం బి. ఎ. బి. యల్. గారు చనిపోయినందున వారి గౌరవార్థము ఒక గంట సేపు మూసిరి.

స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు

నెల్లూరు స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటుగా యున్న ఎ. రామచంద్రారెడ్డిగారి వద్దనుండి నిన్న (26-5-37) పొరిసానుండి వచ్చిన బి. సూర్యనారాయణరావుగారు స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటుగా చార్జి పుచ్చుకొనిరి.

శిరస్తాదారు నియామకము

నెల్లూరు జిల్లాకలెక్టరు కచ్చేరి శిరస్తాదారునిగా శ్రీయుత శ్రీరాములు నాయుడు బి. ఏ. గారిని నియమించిరి. వీరు నిన్న (26-5-37) చార్జి పుచ్చుకొనిరి.

వెంకటగిరి హరికథగలభా

ఖండనపై విమర్శ

తే 21-5-1937 దీన వెలువడిన ఆంధ్రపత్రిక యందలి హరికథా ఖండనవ్యాసమును వ్రాసిన కె. వి. నాయుడు అని తనపేరు జేసుకొన్నందుచేత వెంకటగిరిలో ఈపేరు ఏడు, ఎనిమిదిమందికి అన్వయించుచున్నది. వీరు వ్రాసిన సంగతులు యథార్థములే యైయున్నచో తన పేరును రావిపాటి కామేశ్వరరావుగారి వలె బహిరంగముగా జెప్పక నింత గోప్యముగా నుంచు టెందులకు? దీనినిబట్టియే పాఠకు లీతని వ్రాతయందు గల సత్యాసత్యముల నూహింతురుగాక.

నాయుడుగారు వ్రాసిన వ్యాసములో హరికథలో కలిగిన గల భాలో ఎస్టేటువారికి ఏలాటి సంబంధము లేదని యు ఎస్టేటు సిపాయీలుగాని, యితర నౌకర్లుగాని పదరు పథకు రానేలేదనియు, హరిదాసుగారే స్వయముగా వెంకటగిరికి కథ జరుపుకొని పోవుటకు వచ్చినారనియు, వారిని రాతితో ఎవరుగాని కొట్టలేదనియు, నెత్తుట కారలేదనియు, పొట్టి ముత్యాలుగారి సీతారామయ్యగారిని లాకీక్రర్రతో ఎవరుగాని తలపై కొట్టలేదనియు వ్రాసిరి.

హరిదాసుగారను కామేశ్వరరావుగారు పరజేళ్లపుడనుటచే వారికి గలభాలో నాయకపాత్రలను ధరించి రసాభాసముచేసిన ఎస్టేటు తాబేదార్ల పేర్లు తెలియనందును, నేను ఈ గ్రామ కాపురస్థుడనగుటచేతను, నాటి పథకు ఏర్పాటు చేసిన వాడ నగుటచేతను నేనే ప్రత్యుత్తర మిచ్చిన బాగుండునని తలచి వ్రాయసాహసించితిని. నా వ్యాసములోని విషయములు నమ్మరానివిగా యున్నయెడల ఆ విధముగా రుజువు చేయ ఎస్టేటు వారిని పనాల్ చేయుచున్నాను.

కొందరి పురప్రముఖుల కోరికపై శ్రీయుత రావిపాటి కామేశ్వరరావు గారిని ఇటీవల జరిగిన మద్రాసు అస్సెంబ్లీ ఎన్నికల హరికథా కాలక్షేపమునకై వెంకటగిరికి రావలసినదిగా తంతినిచ్చి పిలిపించితిని. 9 తేదీన గ్రామము నాలుగు వీదులలో టాంటాంద్వారా పాటిరాత్రికి రావిపాటి కామేశ్వరరావుగారి ఎన్నికల హరికథ జరుగునని తెలియ జేసితిని. సుమారు రెండు వేలమంది స్త్రీలును, పురుషులును హాజరైరి. జమీందారుని నౌకర్లగు షుభేదార్ మేజర్ అగు దర్బేష్ మహమ్మద్ సాహెబ్‌గారు, హవల్‌దారగు కాశీరాం ప్రసాద్, సిపాయీలగు కయ్యూరు వెంకటసుబ్బయ్య, బాజీసాహెబ్, ఇబ్రహీం, భాజీం, రంతు, మహబూబ్, ఇంకను నాకు పేర్లు తెలియని కొంతమంది సిపాయీలు, లాకీ కర్రలతోటి సుమారు పదిమంది ఆడని బంట్రోతులు, గుఱ్ఱాల పాగాలో సుమస్తాయనుఖాజామియా సాహెబ్, వంటశాలలోని కూరగాయలు కడ్డయిచేయు బంట్రోతను బెస్తరాఘవులుమరుగుమారు రామయ్య రెండవ రాజకుమారుని వంతులలో నౌకర్లగు కలపాటి గోపాలయ్య, కలపాటి శేషయ్య మరికొందరును, ఎస్టేటువారి పవర్‌హౌసు డ్రైవరగు పొట్టి ముత్యాలుగారి సుందరం, ఎస్టేటు దివానుగారి మోటారు డ్రైవరగు తిరుమల శెట్టి వెంకట సుబ్బయ్య మరికొంతమంది హాజరైయుండిరి. పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, హెడ్ కానిస్టేబిల్ కూడ వచ్చియుండి చాలదూరముగా కూర్చొనియుండిరి.

కథ 9 గంటలకు ప్రారంభమైనది. కొంతసేపటికి ఎస్టేటు దివానుగారి కారుడ్రైవరగు తిరుమల శెట్టి వెంకటసుబ్బయ్య హరికథ వ్రాసినదెవరని గలభాచేయ మొదలిడిరి. వీరితోటి కొంతమంది ఎస్టేటునౌకర్లు కలిసికొని కథకుని నానాబూతు మాటలు తిట్టసాగిరి. ప్రేక్షకులు వారిని బహుప్రయాసతో శాంతపరచిరి.

తిరుగ కొంతసేపటికి హరికథలో వెంకటగిరి కుమారద్వయ మోడిపోయెననిచెప్పగానే సిపాయీయగు కయ్యూరు వెంకటసుబ్బయ్య కథకుని, కాంగ్రెసువారిని తిట్టుచు కొందరు సిపాయీలతో హరికథకునివద్దకు ప్రజలను నెట్టుకొనుచు వచ్చుచుండగా ప్రజలు నారలను వెనుకకు నెట్టుచుండిరి. ఈ సమయములోనే పవర్‌హౌసు డ్రైవరగు పొట్టిముత్యాలుగారి సుందరం కాంగ్రెసువారిని తిట్టుచు, కాంగ్రెసువారిచర్మముల నుఱ్ఱతీయండి అని అరచుచు తివతోనుండిన ఇతర ఎస్టేటునౌకర్లతో రసాభాసముచేయుచు ప్లాటుఫారమునిదనుండిన కథకునిపైకి రాసాగిరి. అంతలో ప్రజలు వారిని అడ్డగించిరి. ఇట్టిసమయములో ఒక రాయి గలభాగుంపుమధ్యనుండి కామేశ్వరరావుగారినొసటి ఎడమభాగమున తగిలి నెత్తురువచ్చినది దానిని మేము తుడిచితిమి. దీనిని చాలమంది చూచిరి. అంత ఎక్కువప్రమాదకరముగ గాయము కానందున కథకుడు దానిని లెక్కచేయక కథ ప్రారంభించిరి.

కథను పూర్తిచేసి సరమించబోవు సమయములో పొట్టి ముత్యాలుగారి సుందరం, వీరం లక్ష్మీనరసు, ర్యాలి గోపాలయ్య, కొండుగారి లింగయ్య మరికొంతమంది సిపాయీలుతిరుగ గలభా చేయ మొదలిడిరి. నానాభూతుమాటలవ ప్రారంభించిరి. చాలమంది ప్రజలు వారిని శాంతిపరచుచుండిరి. ఇంతలో బెస్త రాఘవులుగారి కుమారుడగు రామయ్య అనువాడు బొబ్బిలిరాజాగారి పేరెత్తితే చెప్పు తీసికొని మాతిపై కొట్టుతానని హరిదాసుగారి ననిరి. కాంగ్రెసు అభిమానియగు కుర్రవాడొకడు లేచి ఇట్లు పిచ్చిమాటలు మాట్లాడిన నీకంత పని జరుగునని చెప్పిరి. అందుమీదట గలభాలు ఎక్కువైనవి. అచ్చటనుండిన జమీందారుని అడవిమనుష్యులు, సిపాయీలు మొదలగువారు సమూహముగా లాటికర్రలతోటి హరిదాసుగారిపైకి రా ప్రారంభించిరి. ఈ గలాటాలో పొట్టి ముత్యాలుగారి సీతారామయ్యగారితలపై ఎవరో లాకీతో కొట్టిరి. నెత్తురు వచ్చినది. ఆ గాయమును వారు చేతులతో అర్ధగంటవరకు గట్టిగా అదిమి పట్టుకొనియుండిరి. ఇన్ని గలభాలు జరుగుచుండినను పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారను రంగారెడ్డిగారు సభవద్దకు రాకుండా దూరముగా కూర్చొని తమాషా చూచుచుండి అంత్యములో జరుగుచుండిన గలభా సమయములో వచ్చి మమ్ములను వెళ్లవలసినదిగా చెప్పిరే కాని జమీందారునియిలాకావారు కాంగ్రెసువారి హరిదాసుని నానాభూతుమాటలు అనుచున్నను వారి జోలికే పోలేదు. జమీందారుర నౌకర్ల వల్ల ప్రజలకు అపాయములు కలుగుసేమోనని భయపడి సభ చాలించి వెళ్లిపోతిమి. అసెంబ్లీ సభ్యులగు ఆచార్య రంగాగారు, అనంతశయనం అయ్యంగారల మీటింగులలోను, అయ్యదేవర కాళేశ్వరరావుగారల మీటింగులలోను లోకల్ పోలీసు వారి సహాయము చూచుకొని జమీందారుడు తనతాబేదారులచే ఇంతకన్నను నీచముగా గలభాలు చేయించిన సంగతి గ్రామప్రజలకును, పత్రికా పాఠక మహాశయులకును తెలిసిన విషయమే. కాన పై విషయముల సాక్ష్యముగా గ్రహించిన సభలో గలాటాలు ఎవరి వలన జరిగినది. ఎవరెవరికి దెబ్బలు తగిలినది. పాఠకమహాశయులకు విదితమగును. చీటికి మాటికి ఆసుపత్రికి పోవలసినంతటి అవ్యక్త శిఖామణి కాదు. లాకీ దెబ్బతినిన పొట్టి ముత్యాలుగారు సీతారామయ్యగారు వెంకట గిరి ఎస్టేటు నౌకర్లుగాని తత్సంబంధీకులుగాని యీ గలాటాయందు పాల్గొన లేదని వ్రాయ సాహసించిన కె. వి. నాయుడుగారి వైఖరి వింతగ నున్నది. 1929 సంవత్సరమునుండి అవగా జమీను రైతు సంఘస్థాపనము నుండి వెంకటగిరిలో జరుగు ప్రతి మీటింగులలో జమీందారుని ప్రోత్సాహముతో తమ తాబేదారులు చేయుచున్న గలభాలను, అవినీతిత్యత్యములను, ప్రజలు ఇష్టపడికిని మరువలేదనియు, అయితే అప్పటి లో అరవమాలలసహాయముతో అల్లరులు చేయించుచుండిరనియు, ప్రస్తుతము తమ బంట్రోతులు, సిపాయీలు అగు మహమ్మదీయుల సహాయముతోను, కాసానవుకర్లు మొదలగు వంతుల వారివరకును అల్లరులు చేయించుచున్నారనియు కె. వి. నాయుడుగారు గ్రహించి ఇకనయినను సత్యముల నసత్యములుగా మార్చి వ్రాయబూనకొనకుందురుగాక యని ప్రార్థించుచున్నాను.

చీళ్ల గురునాథం,
కార్యదర్శి.
లవుక్ కాంగ్రెసు సంఘము.

(ఈ చర్చ యింతటితో ముగింపబడును.
ఆ॥ పం॥ సంఘము)

బి. ఎన్. ఆర్. విచారణ

ఏజెంటువిచారణ సమర్థింపబడుట- మడ్డీగారి నివేదిక

సిమ్లా, మే 28:—

బెంగాలు - నాగపూరు రైల్వే ఇండియను లేబరు యూనియను రైల్వే అధికారులచే సక్రమముగ గుర్తింపబడ్డది కాదు. ఏజంటుగారు యూనియన్ను గుర్తింప నిరాకరించుట న్యాయముగనే యున్నది. పనిచేయకట్టివారిని హింసించినట్లు తగిన సాక్ష్యము అగపడలేదు. అని పమ్మెకట్టు రాజీనామరతులు అమలుజరుగుటనుగూర్చి విచారింప నియమించబడిన మడ్డీగారు తమ నివేదికలో దెలిపిరి. ఈ నివేదికను ప్రభుత్వమువారు అంగీకరించిరి. (యు. ప్రె.)

శ్రీనందనారుబోర్డింగు వసతిగృహము

నల్లగుంట (గుడివాడతాలూకా)

శ్రీనందనారుబోర్డింగు వసతిగృహములోచేరు హరిజనవిద్యార్థులు జూన్ 15 వ తారీఖులోగ ధరఖాస్తులను పంపువారు యీక్రిందివిషయములు గ్రహించవలయును.

(1) 3,4,5 తరగతులవారుచేర్చుకొనబడుదురు.

(2) వయస్సు 21 సంలకు మించకూడదు.

(3) సర్టిఫికెటును ధరఖాస్తుతో పాటు పంపుకొనవలయును.

(4) ధరఖాస్తులు పంపువారు మానేజరు కృష్ణాజిల్లా గుడివాడతాలూకా పామర్రుపోస్టు అని వ్రాయవలెను.

యస్. జనార్దనదాసు,
కరెస్పాండెంటు.

కార్మిక నాయకులపై నిషేధపుటుత్తరువులు

కలకత్తా, మే 29 —

హుగ్లీజిల్లాలోని బన్సుబేరియాలోనికి వెళ్లకూడదను నిషేధపుటుత్తరువును జనపనార మిల్లు పనివాండ్ర సమ్మెసందర్భమున జిల్లామేజస్ట్రేటు కార్మికనాయకుడగు ఆంజానన్ ఎం. ఎల్. ఏ. గారికి జారీచేసిరి. ఈ ఉత్తరువును ప్రస్తుతం తొలగించిరి.

24 పరగణాల జిల్లాలలో ఆరుబయట బహిరంగ సభలు జరుపుటకు వీలులేదని 144 సెక్షన్ ఉత్తరువును సబుడివిజనల్ ఆఫీసరు ప్రకటించిరి

ఆప్రాంతమున బహిరంగ సభలలో ఉపన్యసింపనున్న యన్. దత్తుమజుందారు ఎం. ఎల్. ఏ. బన్‌కిం ముఖర్జీ యం. యల్. ఏ. గార్లకు యింకాయిద్దరు కార్మికనాయకులకు బహిరంగ సభలలో ఉపన్యసింప కూడదను 144 సెక్షను ఉత్తరువు జారీచేసిరి. (అ. ప్రె. స్వై.)

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టి

కార్యనిర్వాహకవర్గ సమావేశము, బెజవాడ

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టి అత్యవసర కార్యనిర్వాహకవర్గసభ దీ 26-5 37 న బెజవాడలో కామ్రేడ్ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతను జరిగెను. ఆంధ్రరాష్ట్ర కాం॥ సో॥ పార్టి యువజనసంఘాల యాజమాన్యమున క్రొత్తపట్నంలో జరుగు ఆర్థిక రాజకీయ పాఠశాల, వాలంటీరు శిక్షాశిబిరములను ప్రభుత్వము నిషేధించుటనుగూర్చి, అందువిషయమై ముందు కార్యక్రమమునుగూర్చి చాలకాలము చర్చింపబడెను. చిట్టచివరకు ఈక్రిందికార్యక్రమము గల తీర్మాన మామోదింపబడెను.

1. క్రొత్తపట్నంలో కాం॥ సో॥ పార్టి యువజనసంఘాల యాజమాన్యమున నిర్వహింపబడు ఆర్థిక, రాజకీయ పాఠశాల, వాలంటీరు శిక్షాశిబిరములను అక్రమము నిషేధించి, మద్రాసు నూత్న ప్రభుత్వము సామాన్య పౌరహక్కులకు విద్యా, సమావేశ స్వాతంత్ర్యముల నరికట్టినందులకు సదరు ప్రభుత్వపు చర్యను ఈసంఘమువారు తీవ్రముగా ఖండించుచున్నారు.

లా, ఆర్డరుల పేరిట బ్రిటీషు ప్రభుత్వాధికారులు శాంతియుతులగు ప్రజలమీదను, విద్యార్థులమీదను, పార్టీ సభ్యులమీదను, దారుణమగు లాఠీప్రయోగములను గావించుట, జనాబు గౌస్ బేగ్ సాహెబు, సంతెన వెంకట్రాజుగార్లను, అరెస్టయిన పిమ్మటగూడ పబుజైలులో కామ్రేడ్ అన్నాప్రగడ కామేశ్వరరావు, అల్లూరి సత్యనారాయణగార్లను కఠినముగా కొట్టుట, మండుటెండలో మిట్టమధ్యాహ్నం సోదరులను నడిపించుట, సోదరీమణులను కప్పులేని లారీలో కూర్చోపబెట్టి ఒంగోలు కొంపోవుట మున్నగు అమానుష చర్యలను ఈ సంఘమువారు తీవ్రముగా గర్హించుచున్నారు.

2. చేతులువిరిగి, గుండెలువాచి, మక్కలు పగిలి, కండ్లు దెబ్బలుతగిలి, సోదరులు ఒంగోలు గవర్నమెంటు హాస్పిటలులో Inpatients గా ఉ

వార్తావళి

దేశీయవార్తలు

సరిహద్దు రాష్ట్ర పరిపాలన నిరసించుటలో కాంగ్రెసు వైఖరిని సమర్థించుచు ఆచార్య కృపాలినిగా రొక ప్రకటన గావించిరి 4

నడుమంతరపు మంత్రులు సిమ్లాలో వైస్రాయి గారిని సందర్శించి అఖిలభారత రాజకీయ పక్షమును యేర్పాటుచేయ ఆలోచించు చున్నారు 9

లక్నోలోను, బెంగాలులోను వడగండ్ల వానచే పలువురు చనిపోయిరి 9

విదేశవార్తలు

రామ్సే మాక్డనాల్డుగారు ఉద్యోగమునుండి విరమించి ప్రభుబిరుదమును నిరాకరించిరి 6

ఇటలీ స్పెయినును ఆక్రమించదలచె నని జాతిసమితి సభలో ఫిర్యాదు చేయబడెను 6

నాళికవార్తలు:— 8

ఆంధ్రపత్రిక

1937-వ సం॥ మే నెల 28-వ తేది

శుక్రవారము

సరిహద్దు పోరాటము

కొన్ని మాసములనుండియు వాయవ్యసరిహద్దుపోరాటము జరుగుచున్నది. హిందూబాలికలను, యువకులను మాయముచేసి యెత్తుకొనిపోవుచున్నట్టివార్తలును వచ్చుచుండెను. ప్రభుత్వమువారాప్రాంతముల సరిహద్దు రాష్ట్రమున నున్న ప్రజలకు బాధ కలుగకుండ చేయవలె నను నుద్దేశముతో నొకవిధానము ననుసరించుచుండిరి. దానినే శాంతముగ నడవితెగలవారుండుచోట్లకు చొచ్చుకొనిపోవు విధానమని సర్ ఆబెరీ మెట్కాఫుగారు ఢిల్లీ అసెంబ్లీ సమావేశమున వర్ణించియుండిరి. ఈవిధానము శాంతముగను యెక్కువఖర్చు లేకుండ జరుగు నని భారతప్రభుత్వ సైనికకార్యదర్శి యుద్దేశము. ఆప్రకారము రోడ్లువేయించి, బస్సులను పెట్టి, పాఠశాలలను బెట్టి అడవితెగవారిలో విజ్ఞానమును, నాగరకతను గలుగచేయవలెననియే. దానినే యిప్పటికి 13 సంవత్సరముల నుండియు ననుసరించు చున్నను ప్రయోజనము లేకపోయెను. అయినను ఆమార్గమునే ప్రభుత్వమువా రనుసరింప గోరెదరు.

వజీరుస్థాను దేశమధ్యమున సైనికులను విడియ జేసికోటలను నిర్మించుటయే యీవిధానముయొక్క యుద్దేశ మని ఆదేశీయులు కనుగొనిరి. దానివలన వారి స్వాతంత్ర్యమునకు భంగము కలుగునని తలంచిరి. ఆతెగలవారు మతావేశపరులు, బీదలునైయున్నారు. అందువలన లూటీలను జేయుటయు, హిందూ సిక్కుసిపాయీలు దమప్రాంతములకు వచ్చి చేయు అత్యాచారముల సహింపక ప్రతికృతిగ కొన్ని దురాగతములకు వారు పాల్పడుచున్నట్లును చెప్పవలసియున్నది. ఈ మధ్యనే బానుజిల్లానుండి హిందువులను ఆడపిల్లలనుగూడ యెత్తుకొనిపోయినటుల వార్తలు వచ్చియుండెను. హిందువుల కీయత్యాచారముల వలన భయ మేర్పడు ననుటకు సందియములేదు. ఇది యొక పెద్దహిందూ మహమ్మదీయసమస్య యైనది. హిందువులపిల్లల నెత్తుకొనిపోవుచుండ చూచి చూడకుండ హిందువు లెటుల నుండగలరు? ఆసరిహద్దురాష్ట్రప్రాంతముల వారు ఆయుధపాణులు గావలె ననియు ప్రభుత్వ సహాయము గావలె ననియు కోరుట సహజము. అందుకనియే ప్రభుత్వమువా రనుసరించుచున్న సరిహద్దు పాలనావిధానమును ఖండించుచు నేడు దేశమంతటను సభలు జరుపవలె నని కాంగ్రెసుకార్యదర్శి ప్రకటన చేయగా హిందూమహాసభ తప్పు పట్టెను. కాని అందుకు ఆచార్య కృపలానీగా రిచ్చిన సమాధానము సమంజసముగ నున్నదని వారును అంగీకరింతురని తలంచెదము.

ఆచార్య కృపలానీగారు సరిహద్దు విధానముగూర్చి ఫైయిజుపూరు కాంగ్రెసు తీర్మానమును ఆచరణలో బెట్టుచున్నటుల దెల్పుచు కాంగ్రెసు ఉద్దేశములను వివరించియుండిరి. వారు దెల్పిన యంశములు ప్రమాణములతో గూడియున్నవి. అడవిజాతులవారు చేయుపనులను కాంగ్రెసు హర్షింపజాలదు. వారి విషయమున చర్య దీసుకొనరాదని చెప్పుటలేదు. ఎట్టి చర్య తీసుకొనవలె ననేయంశమే ముఖ్యమైనది. ఇప్పటికెన్ని సంవత్సరముల నుండియో ప్రభుత్వ మనుసరించుచున్న విధానము నిష్ప్రయోజకమైనపుడు దానినే యనుసరించుట యేల? శాంతమార్గముల నాగరకమార్గముల మిత్రభావముల ననుసరింపవచ్చునని కాంగ్రెసు నమ్ముచున్నది. కాంగ్రెసుకును దేశీయనాయకులకును యీ విషయమున జోక్యము కలుగజేసుకొనుట కవకాశ మిచ్చిన చాలును. ఆరాష్ట్రమున శాంతపరిస్థితుల జేకూర్పగల్గిన ఖాన్ అబ్దుల్ గఫర్ ఖానుగారి నచటికి పోనీయరు. వీరు పోయిమాట్లాడినంతమాత్రమున నీసమస్య పరిష్కారమగునా శాంతముగ నుండునాయని ఆసరిహద్దు ప్రాంతముల నివసించువారును దలంపవచ్చును. కాని ఇంతవరకును ప్రభుత్వ మనుసరించుచున్న పద్ధతులవలన ప్రయోజనములేని విషయమును వారు మాత్రము కాదనెదరా? అట్టియెడ అచ్చట నుండు హిందువులు ఆచార్య కృపలానీగారు చెప్పినటుల మరి వేరు మార్గములశాంతిని బొందుట కాలోచింపరాదా? ప్రస్తుతము ప్రభుత్వమువా రవలంబించుచున్న మార్గములతో ఆ తెగలవారియందు ఆవేశము ఉద్వేగము యెక్కువ కాగలవు. ఆకాశమునుండి బాంబులను వేసియు, రణరంగమును ప్రవేశించియు నీసమస్యను పరిష్కరింపబూనుట నెరవేరనిపని యని స్పష్టమగుచున్నది. ఎప్పటికైనను జాతీయనాయకులయందు విశ్వాసము నుంచి యిందువారు జోక్యమును కలుగజేసుకొనుటల చేసినయెడల భారతదేశమునకు సైనికవ్యయము తగ్గగలదు. సరిహద్దు రాష్ట్రమున శాంతి యేర్పడగలదు.

"అఖిలభారత రాజకీయపక్షము"

సిమ్లాలో జరిగిన పశువులసభకు నేను సుప్రసిద్ధములైన ఆరురాష్ట్రముల నుండియు మంత్రులు ప్రతినిధులుగా పోయియుండిరి. అందరతోపాటువారును ఆసభలో తమ అభిప్రాయములను వెల్లడించియుండిరి. ఆ సభా తీర్మానములు కాని, అందులో చెప్పిన మాటలుగాని యెవరిని బంధించనటుల నదిముగిసెను.

సోదరులు కొందరైన కూడిరికదా యని సంయుక్తరాష్ట్రముల రెవిన్యూ మంత్రి కొట్రారాజుగారు ఈమంత్రుల సమావేశమును జరిపిరి. అధికసంఖ్యాక బలము లేకుండ యీరాష్ట్రములలో మంత్రు లేమిచేయగల రనే విషయమే వారి నావహించినది. అధిక సంఖ్యాకమైన కాంగ్రెసుపక్షము మంత్రిపదవుల నంగీకరింపకుండ యితరపక్షములు యే విధముగ ప్రభుత్వమును సాగించునో చూతా మన్నట్లు చేసిననవాలు నెదుర్కొనుట యెట్లనే వీరు ఆలోచించినది. ఇందుకు అఖిలభారత రాజకీయపక్షమొకటి నిర్మించవలెననేయుద్దేశ మేర్పడినట. దానియుద్దేశము దేశమున వ్యాపించుచున్న సోషలిజమును ప్రతిఘటించుటయేయని తెలుపబడినది. ఈ విషయముల మంత్రులు తమమంత్రివర్గములతో నాలోచించి రాష్ట్రమున పెద్దలతో సంప్రతించి పనిచేసెదరట. ఈరాష్ట్రములలోగూడ ఈమంత్రులకు దగినపెద్ద లుందురు. కాని వీరి ఆలోచనలును వారి ఆలోచనలును యేకమైనను అధికసంఖ్యాకాభిప్రాయమును వారు ప్రకటించుటలేదని తెలిసినదే. సోషలిజము నెదుర్కొనుట యనునేమియో వీరి యర్థము? ప్రస్తుతమున్న ఆర్థికవిధానమున నేమాత్రమునుమార్పు రాకూడదనియా? ప్రభుత్వమే దేశమున గల పరిశ్రమలను వాణిజ్యమును నడుపగూడదనియా? ఈవిషయముల నిర్బంధ విధానమును వ్యాపింపజేయవలె నని కావచ్చును. అట్లయిన చాలదూరము ఆలోచింపవలసి యుండును.

వీరు మరియొక ముఖ్యమగు విషయమునుగూడ యోచించిరట. శాసనసభలను వెంటనే గవర్నరులు సమావేశము చేయవలెనని దేశమంతటను అభిప్రాయము వ్యాపించియున్నది. వెంటనే కాకపోయినను జులై నెలాఖరులోగా ఆపని జరుగవచ్చును. అపుడు జరుగవలసినపని యేమియనగా ముందు బడ్జెటును ప్రవేశపెట్టుటయే యని యీ సమావేశమున నేకాభిప్రాయము గలిగెనట. ఈ ఆలోచన గొప్పదే. కాంగ్రెసువారు మంత్రిపదవు లంగీకరించు నుద్దేశమున్నయెడల బడ్జెటు నంగీకరింపక తప్పదని వీరు తలంచుచున్నారు. వారు యెప్పుడో మంత్రిపదవు లంగీకరింతుమని యిపుడు బడ్జెటు సూచనలను త్రోసివేసినయెడల తిరిగి వారు మంత్రిత్వము నంగీకరించినను అపుడు బడ్జెటును మరల ప్రవేశపెట్టుటకు వీలు లేకుండు నని వీరి యుద్దేశము. వీరు ప్రవేశపెట్టు బడ్జెటులు యదివరలో ప్రచురించిన కార్యక్రమము ననుసరించియుండు ననియు, అయ్యది యెట్టిదో దేశము ఆలోచించియుండును గావున తమకు బల మేర్పడు ననియు వీరు తలంచుచున్నారు. ఇది యంతయును జూడ, కాంగ్రెసు మంత్రిపదవుల నంగీకరింపవలె ననేకోరికతో నున్నదా లేదా యను సంశయమును తేల్చవలయు ననునాలోచన వీరల నావేశించియుండెనని స్పష్టమగుచున్నది. భవిష్యత్తు యెటుల జరిగినను యీమంత్రులు తయారు చేసిన కార్యక్రమమునుబట్టి తయారు చేసిన బడ్జెటులను యీ శాసనసభ లంగీకరింప వనుమాట నిశ్చయము. గవర్నరులు మరల కాంగ్రెసునాయకులను బిలిచి సంప్రతించి అధికసంఖ్యాక పక్షాభిప్రాయము నింకొకసారి తెలుసుకొననిదే యేమియును జరుగదనియే మా నమ్మకము. అటుల చేయక యీ మంత్రులతోనే ప్రభుత్వము చేయవలెనని వారి యుద్దేశ మైనయెడల అట్లే చేయవచ్చును. ప్రతిష్టంభమును చట్టముప్రకారము సాధింపవచ్చును. కాంగ్రెసుకాని దేశముకాని యీమంత్రులు తయారుచేసిన కార్యక్రమమును జూచి మురియుటలేదు. కాంగ్రెసు కోరినటుల హామీల నియ్యకున్న మంత్రివర్గముల నిర్మింపనిమాట నిశ్చయమైనదని తెలియుచునే యున్నది. కాంగ్రెసు మంత్రులు కాకూడదని ప్రభుత్వముయొక్క యుద్దేశమైన తప్ప హామీల నిచ్చుట కెట్టియాటంకము నుండజాలదనియు స్పష్టమైనది. ఈపరిస్థితిలో చట్టసమ్మతము గాకుండ నేర్పడిన యీ మంత్రు లిట్టియాలోచనల చేయుట చిత్రముగ నున్నది.

స్పెయినుపై ఇటలీ సైనికులదాడి

సమితికి స్పెయిను ప్రభుత్వమువారి ఆరోపణలు

ఆరోపణలను రుజువుచేయుటకై డాక్యుమెంటులు దాఖలుచేయబడుట

జెనీవా, మే 27:—

నేటిదినము సమితివారికి స్పెయిను ప్రతినిధి ఇటలీపై ఒక గొప్ప నేరారోపణ గావించుచు కొన్ని డాక్యుమెంటులను దాఖలుచేసిరి. ఇటలీ సైనికులు స్పెయినుపై దండెత్తి వచ్చిరని స్పెయిను ప్రభుత్వమువారు ఆరోపించుచున్నారు. ఇటలీ సైనికులు స్పెయినుపై దండెత్తి వచ్చియున్నారని రుజువు చేయుటకై స్పెయిను ప్రభుత్వమువారు కొన్ని డాక్యుమెంటులను దాఖలుచేసి యున్నారు. ప్రత్యేకముగ కొన్ని కొన్నిదళములకు కొన్ని ప్రదేశములు ప్రత్యేకింపబడినవి. ఇటలీ సైనికాధికారుల ఉత్తరువుల ననుసరించి ఇటలీ సైనికులు ఆయా ప్రాంతములకు వెళ్లుచున్నారు. అన్ని విషయములందు ఇటలీ సైనికులు తిరుగుబాటుదారులపై సహాయపడక తమకు కావలసిన ఏర్పాటులన్నియు తామే జరుపుకొనుచున్నారు. విదేశములను స్వాధీనపరచుకొనుటకై వెడలు సేన ఏవిధముగ నుండునో ఆదేవిధమున స్పెయినుదేశమున ఇటలీ సేన వ్యవహరించుచున్నది. ఇటలీ సేనలు స్పెయిను దేశముపై దండెత్తివచ్చియున్నారని చెప్పవచ్చును. దీనివల్ల పశ్చిమ ఐరోపా ఖండపు శాంతికి భంగకరమగు పరిస్థితు లేర్పడినవనియు ఈ విషయమై సమితివారు తగుచర్య



హాలండు ప్రధానమంత్రి కాలిను

నిన్న జరిగిన ఎన్నికలలో వీరికి అనుకూలమైన పక్షములవారే విజయము గాంచిరి.

తీసికొనవలయునని స్పెయిను ప్రభుత్వమువారు కోరుచున్నారు. ఈడాక్యుమెంటులు మొత్తమున నూరు పేజీలున్నవనియు నూరు డాక్యుమెంటులు దాఖలుచేయబడినవనియు ప్రకటింపబడినది. జర్మనియైనా స్పెయినుప్రభుత్వమువా రెట్టిఆరోపణ గావింపలేదు.

మాడ్రిడువాసులను మాడ్రిడునుండి పంపివేయుట

వలెన్షియా, మే 27 :—

మాడ్రిడునందున్న ప్రజలను మాడ్రిడునుండి పంపివేయు విషయమై ఇంకనుత్వరితముగ ఏర్పాటులు చేయవలయునని స్పెయిను ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరి. స్పెయిను ప్రభుత్వమువారి స్వాధీనమునందున్న ప్రదేశమునందలి బ్రాడ్‌కాస్టింగు సేవనులన్నియు ప్రభుత్వమువారి కంట్రోలునందుండవలయునని ప్రభుత్వమువారు మరియొక తీర్మానము గావించిరి.

లండను బస్సులపనివారినమ్మె

క్రొత్తజీతంబడిక గావించుకొను విషయమై సంభాషణలు

లండను, మే 27:—

శుక్రవారమునాడు బస్సులపనివారు పనులయందు ప్రవేశించినపిమ్మట మధ్యవర్తులు గావించిన సూచనలను ఆధారముగనైకొని యజమానులకును పనివారికిని క్రొత్తజీతంబడికను గావించుకొను విషయమై ఉభయపక్షముల ప్రతినిధుల సంభాషణలు జరిపెదరు. ఈ సంభాషణలయందు రెండు పక్షములవారు అంగీకరించు మరతులే వెంటనే అమలునందుంచబడునని ప్రకటింపబడినది.

నందలాలుబోసుగారు మహాత్మునికడకు వచ్చుట

హరిపురమునకు గూడ వెళ్లుట

అహమదాబాదు, మే 28:—

నందలాలుబోసుగారు శాంతినికేతనమునుండి హరిపురమునకువచ్చి అటనుండి మహాత్ముడున్న తితెలుగ్రామమునకు వచ్చిరి. (అ. ప్రె)

సివిలులిస్టు బిల్లుపై చర్చ

ప్రజాయత్త ప్రభుత్వసంప్రదాయముల ననుసరించి రాజాడంబరములు అంతమొందవలెను

బిల్లును నిరాకరింపవలయునని కార్మికనాయకుడు సవరణ నుపపాదించుట

లండను, మే 27—

నేటిదినము కామన్సుసభలో సివిలులిస్టు బిల్లుపై జరిగిన చర్చసందర్భమున కార్మికనాయకుడగు గ్రీన్‌వుడ్ గారు బిల్లును నిరాకరింపవలయునని సవరణ నుపపాదించుచు ఇట్లుచెప్పిరి:—

ప్రజాయత్త ప్రభుత్వసంప్రదాయముల ననుసరించి రాజుగారిజీవితము నిరాడంబరముగనుండుట ఉచితము. ఈ సిద్ధాంతమును పాటింపకతరతరములనుండి వచ్చుచున్న సంప్రదాయముల ననుసరించి రాజవైభవములను కొనసాగించుచుండుటను సభవారు ఆమోదింపజాలరు. రాజవైభవములకై గొప్పమొత్తములను ప్రత్యేకించు ఈ సివిలులిస్టుబిల్లును సభవారు నిరాకరింపవలయునని కోరుచున్నాను. రాజపదవిని అంతమొందించి రిపబ్లికుప్రభుత్వము నేర్పరుపవలయునని కార్మికపక్షమువారిఉద్దేశము కాదు. రాజవైభవము మితిమీరియుండకూడదనియు, రాజలాంఛనములు నిరాడంబరముగ నుండవలయుననియే మా ఉద్దేశము.

ఛేంబర్లినుగారి ప్రత్యుత్తరము

ఈ సవరణపై జరిగిన చర్చకు ప్రత్యుత్తరమిచ్చుచు నెవిలిఛేంబర్లినుగా రిట్లు చెప్పిరి:—

రామ్సె మాక్డనాల్డుగారు

ప్రభుబిరుదమును నిరాకరించిరి

రాజుగారి జీవితము నిరాడంబరమునువిధమున నుండవలయుననియు, రాజవైభవములను తగ్గింపవలయుననియు ఈదేశమునందు గాని డొమినియనులయందు గాని ఇంతవరకు ఎవ్వరును ప్రభుత్వమువారిని కోరియుండలేదు. కాని రాజలాంఛనములు నిరాడంబరమునువిధమున నుండవలయుననియు, ఒక తరగతికివారికిని మరియొక తరగతివారికిని గల హెచ్చుతగ్గులు సాధ్యమైనంతవరకు సమసిపోవలయుననియు ప్రపంచమున బలవంతమగు ప్రజాభిప్రాయము ఏర్పడుచున్నదను విషయము నాకు తెలియును. రాజునకు సంబంధించిన విషయములందే గాక అగ్రజాతులు ధనికుల పట్ల కూడ ఈ సూత్రము అనువర్తించును. ప్రస్తుతము ఇంగ్లాండు రాజులు పూర్వపు రాజులవలె గాక సామాన్యజనులతో కలసిమెలసి వ్యవహరించుచుండుటను మనము చూచుచున్నాము. కావున ఈవిషయములను రాజుగారి నిర్ణయమునకు వదలివేయుట ఉచితమనియు, మనమే త్వరపడుట పరియాస పద్ధతి కాదనియు సూచించుచున్నాను.

గ్రీనువుడ్‌గారి సవరణపై సమ్మతులు పుచ్చుకోబడెను. అనుకూలముగ 112 మంది, ప్రతికూలముగ 240 మంది సమ్మతుల నొసగిరి. సివిలులిస్టు బిల్లు ఆమోదింపబడెను.

రాజుగారి బ్రాడ్‌కాస్టు సందేశము

విండ్సరు ప్రభువు సింప్సనుసతి టూర్సునగరమునుండి వినుట

(విమానటపా)

టూర్సు, మే 14 :—

పారిసునందు ప్రకటింపబడు ఎకోడి పారిసు పత్రిక ఈ క్రిందివార్తను ప్రకటించినది :—

మే 12 వ తేదిన టూర్సునగరమునందలి ఒక భవనమున విండ్సరు ప్రభువుగారు మౌనముగ ఒక గదిలో కూర్చొని తన సోదరుడగు బ్రిటనురాజుగారి బ్రాడ్‌కాస్టు సందేశమును వినిరి. సిగరెటు త్రాగుచు సింప్సనుసతి ఎదుటకూర్చొని ఈ సందేశమును వినిరి. పెలుపల వర్షము కురియుచుండెను. ఇంజనియరువచ్చి రేడియోను సరిచేసిరి. పట్టాభిషేకపు దృశ్యములను వివరించుట ప్రారంభముకాగానే రోగర్సు దంపతులు గదిలోనికి వచ్చిరి. శాంతమయవిధమున విండ్సరు ప్రభువు తన సోదరుని సందేశము వినిరి. పిమ్మట సోదరుని అభినందించుచు ఒక సందేశమును తంతిద్వారా పంపిరి. (యు. ప్రె.)

రామ్సె మాక్డనాల్డుగారు

రాజుగారిని సందర్శించి ఉద్యోగమునకు రాజీనామానిచ్చుట

ప్రభుబిరుదమును నిరాకరించుట

లండన్, మే 27 —

తన ఉద్యోగమునకు రాజీనామా నిచ్చుటకై నేటిదినము రామ్సేమాక్డనాల్డుగారు బకింగహాం రాజభవనమునకువెళ్లి రాజుగారిని సందర్శించిరి; గొప్ప ప్రఖ్యాతి గాంచిన రాజకీయనాయకుని గౌరవించుటకయి ప్రజలు సంపులుగగూడిరిగాని మాక్డనాల్డుగారు విచారగ్రస్తుడై ఖిన్నవదనముతో రాజభవనమును ప్రవేశించుచుండ కొందరు గుర్తిజాలక పోయిరి.

మాక్డనాల్డుగారు రాజుగారిని సందర్శించి ఉద్యోగము వదలుకొనుటకు తాను నిశ్చయించుకొనినట్లుగ తెలిపిరనియు ఉద్యోగస్థిల్లను మాత్రం రాజుగారి కివ్వలేదనియు తెలియు చున్నది. మాక్డనాల్డుగారు ప్రభుత్వమున కొనర్చిన సేవను రాజుగారు తనకుటుంబమువారు తరతరములు అనుభవించు హక్కులతో ప్రభువుబిరుదమును అంగీకరింప వలయునని రాజుగారు మాక్డనాల్డుగారిని కోరిరనియు, అందులకు వారు యెంతమాత్రము అంగీకరింప లేదనియు రూఢిగ తెలియుచున్నది.

పంటలను అభివృద్ధిచేయుట

బ్రిటను వ్యవసాయ శాఖమంత్రి ప్రకటన

లండను, మే 27 —

బ్రిటను దేశమున ఉత్పత్తియగు పంటలను వృద్ధిచేసి, యుద్ధమేర్పడినచో ఆహారపదార్థముల సప్లయికిగాను ఇతర దేశములపై ఆధారపడకుండునట్లు, తగుఏర్పాటులనుగావింప బ్రిటను ఆర్థికశాఖ కార్యదర్శి మారిసనుగారు ఒక కార్యక్రమమును తయారుచేస్తియున్నారు. నేటిదినము కామన్సుసభలో మారిసనుగారు ఈకార్యక్రమ వివరములను తెలిపిరి.

భూమియొక్క సారమును వృద్ధిచేయుటకై రైతులకు ధనసహాయ మివ్వబడును. తక్కువ ధరలకు ఎరువులు రైతులకు విక్రయింపబడును. గోధుమలను ఉత్పత్తిచేయు రైతుల కివ్వబడు ధనసహాయము అధికము చేయబడును. ధాన్యముల ధరలను స్థిరపరచుచు చట్టములు గావింపబడును. పశువులకు కావలసిన మేత ఉత్పత్తి సప్లయిల విషయమై ఎట్టికొరత కలుగని విధమున తగు ఏర్పాటులు గావింపబడును. పశువుల రోగముల చికిత్సకుగాను సంవత్సరమునకు 6 లక్షల పౌనులు గ్రాంటు ఇవ్వబడును. ఈకార్యవిధానమును అమలునం దుంచుటకు సంవత్సరమున 85 లక్షల పౌనులు అధికముగ వ్యయమగునని మారిసనుగారు తెలిపిరి.

పార్లమెంటు సభ్యుల జీతములు

400 పౌనులనుండి 600 పౌనులకు హెచ్చింపబడుట

లండను, మే 27 —

పార్లమెంటు సభ్యుల జీతములను 400 పౌనులనుండి 600 పౌనులకు హెచ్చించుటకు ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరని నేటిదినము కామన్సు సభలో బాల్డ్విను గారు ప్రకటించిరి. సభయందలి అన్నిపక్షములవారు కరతాళధ్వనులు గావించిరి.

మెక్సికోలో కిరసనాయిలు పరిశ్రమపనివారి సమ్మె

మెక్సికో, మే 27 —

నేటిదినము రాత్రి 12గంటలనుండి మెక్సికో కిరసనాయిలు పరిశ్రమపనివారు సమ్మెకట్టెదరని ప్రకటింపబడినది. నూటికి 50 చొప్పున జీతములను హెచ్చింపవలయుననియు కార్మికసంఘముల నేర్పరచుకొని సంఘములద్వారా తమకష్టనిష్టురములను తెలుపుకొనుహక్కు ఇవ్వవలయుననియు కార్మికులు కోరుచుండిరి. ఈ రెండు కోరికలను గురించి యజమానులకు పనివారికి కడచిన 6 మాసములనుండి తగాదా ఏర్పడినది. రాజీప్రయత్నములు ఫలించనందున పనివారు సమ్మెకట్టతీర్మానించికొనిరి. ఈసమ్మెవల్ల మెక్సికో పరిశ్రమలలో ప్రధానమైన కిరసనాయిలు పరిశ్రమయందు పనులు నిలిచిపోవును. కార్మిక శాఖామంత్రి మెక్సికో అధ్యక్షుడు ఈతగాదాను పరిష్కరింప ప్రయత్నించుచున్నారు. మెక్సికో కిరసనాయిలు కంపెనీలలో విదేశీయులు అధికముగ మొత్తములను పెట్టుబడి పెట్టియున్నారు. బ్రిటిషువర్తకులు మూలధనములో దాదాపుసగముమొత్తమును పెట్టుబడి పెట్టియున్నారని తెలియుచున్నది.

అమెరికా ఉక్కుపనివారిసమ్మె

న్యూయార్కు, మే 27 —

అమెరికాలో 3 పెద్ద ఉక్కుకంపెనీల కర్మాగారములయందలి పనివారు సమ్మెకట్టియున్నారు. ఈ యంత్రాగారములందు మొత్తముమీద 80 వేలమంది పనివారున్నారు.

సామ్రాజ్యమహాసభ

ఆర్థిక వాణిజ్యవిషయములగురించి చర్చ

సామ్రాజ్యపు వాణిజ్యమున డొమినియనులు ఎక్కువభాగము కోరుట

లండను, మే 27:—

సామ్రాజ్యమహాసభకు వచ్చిన వివిధప్రతినిధి వర్గముల నాయకులు నేటిదినము బాల్డ్విను గారి అధ్యక్షతను సమావేశమైరి. నేటిదినము సామ్రాజ్యవాణిజ్య సమస్యలనుగురించి సభ్యులు చర్చ సలిపిరి: వాణిజ్యపుబోర్డు అధ్యక్షులగు వాల్టరు రన్సిమానుగారు చర్చను ప్రారంభించుచు సామ్రాజ్యవాణిజ్య సమస్యలను వివరించిరి. ఒటావ ఒడంబడిక ఫలితములను బ్రిటిషుప్రభుత్వమువారి వాణిజ్య విధానమును వివరించిరి.

డొమినియనుల ప్రతినిధుల వైఖరి

పిమ్మట డొమినియనుల ప్రతినిధులు చర్చయందు పాల్గొనిరి. కెనడా ఆర్థిక పథ్యుడు డన్నింగుగారు ఆస్ట్రేలియా ప్రధాని లయన్సుగారు న్యూజీలాండు ప్రతినిధి నాష్‌గారు భారతదేశపు ప్రతినిధి సర్ జఫరుల్లాఖానుగారు చర్చయందు పాల్గొనిరి.

బాల్డ్విను ప్రశంస

నేటి సమావేశము ముగియగనే డొమినియనుల మంత్రులు సర్ జఫరుల్లా ఖానుగారు బాల్డ్విను గారిని ప్రశంసించుచు ఉపన్యాసముల నిచ్చిరి. 1923, 1926 సంవత్సరము లందు జరిగిన సామ్రాజ్య మహాసభలయందుకూడ బాల్డ్విను గారు పాల్గొనియుండిరి. సామ్రాజ్యమునకు వారు చేసిన సేవ అపారమైనదనియు ప్రతినిధులు ప్రశంసించిరి. బాల్డ్విను పతిగారికి తమ ధన్యవాదము లనంద జేయవలయునని సభ్యులు బాల్డ్విను గారిని కోరిరి.

బాల్డ్విను గారు ప్రత్యుత్తర మిచ్చుచు సభ్యుల ప్రశంసకు కృతజ్ఞత తెలిపి సామ్రాజ్యపు భావి స్థితి మీసుల తృప్తికరముగ నుండగలదను నమ్మకమును ప్రకటించిరి. సర్ జఫరుల్లా ఖానుగారు మాట్లాడుచు రామ్సేమాక్డొనాల్డుగారి సేవను ప్రశంసించిరి.

అంతటితో సమావేశము అంతమొందింపబడెను. మరల సభ్యులు సోమవారమునాడు సమావేశమై వాణిజ్యవిషయముల గురించి చర్చ సలిపెదరనియు మంగళవారమునాడు విదేశాంగ సమస్యలపై చర్చ సలిపెదరనియు తెలియుచున్నది.

డొమినియను ప్రతినిధుల వైఖరి

నేటిదినము జరిగిన సామ్రాజ్యమహాసభ సమావేశమున వాణిజ్య సమస్యలనుగురించి చర్చ జరిగినప్పుడు రన్సిమానుగారి ఉపన్యాసధోరణి డొమినియనుల ప్రతినిధుల కెంతమాత్రము నచ్చలేదనియు, బ్రిటిషు సామ్రాజ్యపు వ్యాపారమున డొమినియనుల కింకను ఎక్కువభాగ ముండవలయునని పలువురు అభిప్రాయము ప్రకటించిరనియు తెలియుచున్నది. బంగారపు నిలువలవిషయమై దక్షిణాఫ్రికాప్రతినిధి ప్రస్తావించి బ్రిటను కరెన్సి విధానమువల్ల కలుగుచున్న నష్టములను వివరించిరనియు, ఈ విషయముయికూడ ఆర్థిక స్థాయిసంఘమువారు చర్చ సలుప వలయునని తీర్మానము గావింపబడెననియు తెలియుచున్నది.

ఉపసంఘముల సమావేశము

సర్ థామసు ఇన్సుకిపుగారి అధ్యక్షతను నియమింపబడిన సామ్రాజ్యమహాసభ సంరక్షణ ఉపసంఘమువారు లేపటిదినము ఉదయము 9-30 గంటలకు మొదటిసమావేశము జరిపెదరు.

ఆర్థిక స్థాయి సంఘమువారు నేటి దినము సమావేశమై వాణిజ్య సమస్యల గురించి చర్చ సలిపిరి. డొమినియనుల ప్రతినిధులు ప్రత్యేకముగ సమావేశమై ఒటావా ఒడంబడికయందు గావింప వలసిన మార్పులను గురించి సంభాషణలు జరుపుచున్నారని తెలియుచున్నది.

పిప్పింగు కమిటీవారు సమావేశమై అమెరికా బ్రిటను స్టీమర్ల పోటీ గురించి చర్చ సలిపిరని ప్రకటింప బడినది.

లిన్‌లిత్‌గో ప్రభ్వి లండను చేరుట

లండను, మే 27:

లిన్‌లిత్‌గో ప్రభ్వి ఇరువురు కుమార్తెలతో నేటిదినము లండను చేరిరి. విక్టోరియా స్టేషనుదగ్గ జట్లందు ప్రభువు గారి పక్షమున కలనలు నిలుగారు సర్ ఫిరోజ్‌ఖానునూన్ సర్ జఫరుల్లాఖాను సర్ అబ్దులుకాదరు, సర్ రానుస్వామిమొదలి, హోలిఫాక్సు ప్రభ్వి మున్నగువారు వీరికి స్వాగతమొసగిరి.

ఆఫ్ఘని స్థానము స్వాతంత్ర్యదినోత్సవము

లెగేమాన్‌కు ఆఫ్ఘన్ మంత్రి ఆహ్వానము

లండన్, మే 27:—

ఆఫ్ఘని స్థానము 19 వ నార్షిక స్వాతంత్ర్యదినోత్సవము జరుపుటకుగాను లండన్‌లోని ఆఫ్ఘన్ మంత్రి లెగేమనును ఆహ్వానించిరి. సర్ అబ్దుల్ ఖాదర్, వీరిసతి, వీరారు యువరాజు, యువరాణి, సర్ అక్బర్ హైదరీ, వీరిసతి, సర్ ఫ్రాన్సిస్ హంఫ్రే, వీరిసతి, సర్ ఫిరోజ్‌ఖాన్ నూన్, వీరిసతిగార్లు మున్నగు ప్రముఖులు హాజరైరి. (రూటరు)

పశ్చిమఐరోపారాజ్యముల ఒడంబడిక

సమితిసంఘమున బ్రిటను ఫ్రాన్సుప్రతినిధుల ప్రకటన

జెనివా, మే 27:—

నేటిదినము సమితిసంఘము సమావేశమున బ్రిటను ఫ్రాన్సు ప్రతినిధులు ఈడెను డెల్బాసుగార్లు ఈ క్రింది ప్రకటన గావించిరి:—

లోకర్నో ఒడంబడికకు బదులుగ పశ్చిమ ఐరోపారాజ్యములకు త్వరలోనే కొత్తఒడంబడిక కుదురగలదని నమ్ముచున్నాను. బెల్జియంలో బ్రిటను ఫ్రాన్సు దేశములు ఒక ఒడంబడిక గావించుకొనినవి. ఇదేవిధమున ఇతరదేశములతో కూడ ఒడంబడిక కుదురగలదని నమ్ముచున్నాను. ఇందులకుగాను బ్రిటను ఫ్రాన్సు ప్రభుత్వములు శక్తివంచనలేక కృషిసలిపెదరు.

బెల్జియం విదేశాంగమంత్రి స్పాకుగారు మాట్లాడుచు బెల్జియంవారు తమదేశపు స్వాతంత్ర్యమును అన్నివిధముల కాపాడుకొన దృఢసంకల్పము గావించుకొని యున్నారని చెప్పిరి.

దుమారము

చెట్లు వ్రేళ్లతోగూడ పెకలించుకొనివచ్చుట

పూనా, మే 28:—

నిన్నసాయింకాలము పూనాకు దక్షిణప్రాంతమున దుమారము వలన విపరీతముగా నష్టము కలిగెను. ఇండ్లు పైకప్పులు ఎగిరిపోయెను. గుడిసెలు నాశనమైనవి. చెట్లు వ్రేళ్లతోగూడ పెకలించుకొని వచ్చినవి. టెలిగ్రాఫ్ తీగెలు తెగినవి. నీరా రయిల్వేస్టేషన్‌లోఉన్న చెట్లు లయినుపై పడినందున ప్రయాణమునకు ఆటంకమువీర్పడినది. నీరాలోని హోటలులో పైకప్పు పడినందున నలుగురు గాయపడిరి. తుపానువర్షము కురియుచున్నది. (అ. ప్రె. స్పె.)

హాలండు పార్లమెంటు ఎన్నికలు

ప్రభుత్వపక్షముల విజయము

ఆంస్టర్డాం, మే 27:—

హాలండుపార్లమెంటు ఎన్నికల ఫలితములు ప్రకటింపబడినవి. పార్లమెంటులో పార్టీల బలాబలములు ఈక్రింది విధమున నున్నవి:—

కాతలిక్ పార్టీ	31	స్థానములు
సోషియలిస్టుపార్టీ	23	
ఆరితిరివల్యూషనరీలు (ప్రధానమంత్రి కాల్జిను గారిపక్షము)	17	
క్రైస్తవుల పక్షము	8	
రాడికలు పక్షము	6	
లిబరలు పక్షము	4	
సేవనలు సోషియలిస్టులు	4	
కమ్యూనిస్టులు	3	
కాల్వినిస్టులు	2	
క్రిస్టియను డెమొక్రాటు	2	

ప్రధానమంత్రి కాల్జినుగారికి అనుకూలమగు పక్షములే ఈ ఎన్నికలయందు విజయము గాంచినవి. ఈ పక్షములకు చేరిన వారి సంఖ్య మొత్తము దాదాపు 70 గ నున్నది.

గుంటూరు

మహమ్మద్ ప్రవక్తగారి జన్మదినోత్సవం

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, మే 26:—

మహమ్మద్ ప్రవక్తగారి జన్మదినోత్సవ సందర్భమున అంజుమన్ ఇస్లామియావారి యాజమాన్యమున అంజుమన్ యిస్లామియా భవనములో ది 24-5-37వ తేదీ సాయంత్రము 6 గంటలకు పెద్ద సభ జరిగెను. గుంటూరుజిల్లా జడ్జిగారు సభకు అధ్యక్షత వహించిరి.

ది 25-5 37వ తేదీ సాయంత్రము 6గంటలకు శ్రీయుత జనాబ్ మహబూబు అల్లీ సాహెబు, యం. ఎ. యల్. టి. గారి అధ్యక్షతను సభ జరిగెను. చాలమంది ప్రముఖులు సభలకు విచ్చేసిరి. మహమ్మద్ ప్రవక్తగారి చరిత్రను చాలమంది ప్రముఖులు ఉపన్యసించిరి.

కొత్తపట్నంపాఠశాల విద్యార్థుల రిలీఫ్‌కమిటి

నిన్నటిరోజు సాయంత్రం 6 గంటలకు దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి గృహమున పట్టణములోని పలువురు వకీళ్లు ప్రముఖులు సమావేశమైరి. కొత్తపట్నంలో నేర్పరుపబడుచున్న జాతీయ, రాజకీయ పాఠశాలను ప్రభుత్వమువారు అక్రమ సంఘముగా ప్రకటించి విద్యార్థులను, విద్యార్థినులను అక్రమముగాకొట్టి నిర్బంధించినందులకు విద్యార్థులకు కావలసిన పదుపాయములు చేయుటకును, విచారణ పల్పుటకును ఈ దిగువవారిని ఒక ఉపసంఘముగా ఏర్పాటుచేసిరి.

1. దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులు, 2. ఏటుకూరి జోగిరాజు, 3. దేశరాజు హనుమంతరావు, 4. వింజమూరి పార్థసారథి, 5. వింజమూరి అనంతాచారి శ్రీ యస్. వి. యల్, 7. పంగ నామముల శ్రీనివాస రంగారావు, మద్ది వెంకట రంగయ్య గార్లు యింకా అవసరమైన సభ్యులను చేర్చుకొనుటకు అధికార మొసంగిరి.

కార్మిక క్షేమాభివృద్ధికి తిరువాన్కూరు మార్గదర్శి కావలెను

తిరువాన్కూరు సంస్థాన ప్రభుత్వమువారికి వి. వి. గిరిగారి విజ్ఞాపన

తిరువనంతపురం, మే 25:—

వి. వి. గిరిగారు నేటి సాయంకాలము తిరువనంతపురమునందు యువజన సమితివారి యాజమాన్యమున జరిగిన బహిరంగసభలో యీ క్రింది రీతిగా ఉపన్యసించిరి:—

ఆలయప్రవేశము విషయములో తిరువాన్కూరు సంస్థానము యావద్భారత దేశమునకును ఏవిధముగా మార్గదర్శకమయ్యెనో అవిధముగానే కార్మికసంఘము నుద్ధరించుటకుకూడ మార్గదర్శకము కావలెనని కోరుచున్నాను. కార్మిక జనుల విషయమై యీ సంస్థానము శ్రద్ధవహించుచున్నదని తెలియుచున్నది. ఇది సంతోషదాయకము. ఈసంస్థానము బ్రిటిష్ యిండియాతో సమానంగా కార్మికజనులను ఉద్ధరించుటయే గాక, యావద్భారత దేశమునకును మార్గదర్శకముగా నుండవలెను. కూలీజనులకు వేతనములను చెల్లించు విషయములో నొకచట్టము శాసింపవలెను. కార్మికస్త్రీలలో గర్భిణులకు సహాయసౌకర్యముల నొసంగుట కొక చట్టముండవలెను. ఈదేశములోని కార్మిక పరిస్థితుల గూర్చి విచారణ సల్పిన రాయలుకమిటీవారి సలహాలను శ్రద్ధగా పరిశీలింపగోరెదను. కార్మికుల తరపు ప్రతినిధులు సంస్థానపు శాసనసభలకు ఎన్నుకోబడుటకు అవకాశము లుండవలెను. కార్మికజనసమస్య నేడు అంతర్జాతీయసమస్యయై యున్నది కాబట్టి ఏదేశములోని ప్రభుత్వమైనను కార్మికజనులను నిర్లక్ష్యముగా చూచుటకు వీలు లేదు. ఇండియాలోని యితర ప్రాంతములందు కంటె యీ తిరువాన్కూరు సంస్థానములోని కార్మికులు ఎక్కువ మరుకుగా పనిచేయుచున్నారు. కనుక యిటి కార్మికసంఘములను సులభముగా కట్టుబడి చేయవచ్చును. యీ సంస్థానములోని వివిధ పరిశ్రమలు వ్యాపారస్థులగు యజమానులకును, కార్మికులకును క్షేమకరమైన రీతిగా కార్మిక క్షేమకర శాసనములను యీ సంస్థాన ప్రభుత్వము అమలు పరచవలెను.

ఈ సభకు తట్టతాన పిళ్లైగారు (అసంబ్లి సభ్యులు) అధ్యక్షత వహించిరి.

అలప్పేలో జరిగిన తిరువాన్కూరు కార్మిక మహాసభకు గిరిగారు అధ్యక్షత వహించి తిరువనంతపురమునకు వచ్చిరి. ఇచటినుండి మద్రాసుకు పోవుచున్నారు. (అ. ప్రె.)

వడదెబ్బ తగులుట

అహమదాబాదు, మే 28:—

ఎండవేడిమి విపరీతముగా ఉన్నందున రోడ్డుపై కాలినడకను వెళ్లుచున్నవా డొకడు నిన్న నెత్తురుక్రక్కి మరణించెను. (అ. ప్రె.)

నంద్యాల

(స్వకీయవిలేఖరి)

బహిరంగసభ

నంద్యాల, మే 27:—

నిన్నటి సాయంకాలము పీపుల్స్ ఆసోసియేషన్‌వారి ఆవరణములో నంద్యాలతాలూకా కాంగ్రెసువారి యాజమాన్యమున శ్రీయుత జి. వెంకటరెడ్డి బి. ఏ. బి. యల్. యం. యల్. ఎ. గారి అధ్యక్షతనాధిపత్యమునక్రింద నంద్యాలపౌరులు సమావేశమై యీక్రింది తీర్మానములు గావించిరి.

(1) దేశభక్తులై, లాఠిదెబ్బలకుగురియై, చేయి విరిగి, సంవత్సరములకొలది బాధపడి ఆబాధతోనే అకాలమరణమునకు గురియైన శ్రీ కోడేటి రంగాచార్యుల వారిని స్మరించుకొని, యీసభవారు మిక్కిలి చింతిల్లుచు వారియాత్మకు శాంతి గలుగును గాక యని పరమేశ్వరుని ప్రార్థించుచున్నారు.

2. కొత్తపట్టణమునందు కాంగ్రెసు సోషలిస్టుపార్టీవారు స్థాపించిన ఆర్థిక రాజకీయ శిక్షణాలయమును అక్రమ సంఘముగా ప్రకటించుచున్నారు. ఆ అన్యాయపు చర్యను యీ సభవారు నిరసించుచున్నారు. ఆ అన్యాయపు నిరోధపుటుత్తర్వు నుల్లంఘింప పంపిన్థులైన శాంతి ప్రవర్తకులను 60యువకులను యువతులను బాధలు పెట్టుటయే కాక అందులో కొందరిని గాయపడునంతవరకు లాఠిదెబ్బలు పాల్చేసిన అధికార వర్గపు చర్యను యీ సభవారు ఖండించుచున్నారు. ఈ విషయమున జవాబుదారి వహింపవలసిన తాత్కాలిక మంత్రివర్గము వారు నోరు మెదపక ఉదాసీనులై వుండుటను యీ సభవారు గర్హించుచున్నారు వారికే మాత్రము ఆత్మగౌరవమున్నను వెంటనే రాజీనామాను ఇచ్చి ప్రజాభిప్రాయము తృప్తిపరుపవలసియుండునని హెచ్చరించుచున్నారు. ఈ లాఠీదెబ్బలకు లోనయి తమ యాత్మగౌరవమును నిలుపుకొనిన వీరయువకులను యువతులను యీ సభవారు అభినందించుచున్నారు. అందులో ముఖ్యముగా యీపట్టణవాసియగు కోడి నరసింహంగారిని ప్రత్యేకముగా అభినందించుచున్నాము.

ఈతీర్మానములను జి. హరిసర్వోత్తమరావుగారు ప్రతిపాదించిరి. కైప సుబ్రహ్మణ్య శర్మగారు బలపరచిరి. సభవారిచే ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి.

శ్రీకాకుళం

(స్వకీయవిలేఖరి)

జమాబందివార్షిక సమావేశము

శ్రీకాకుళం, మే 26:—

నిన్న మధ్యాహ్నము 2 గం॥ లకు శ్రీకాకుళం సబ్‌కలెక్టరువారి ఆఫీసుబద్ద శ్రీకాకుళం డివిజన్ జమాబందివార్షిక సమావేశము ఎమ్. సి. ఎచ్. మెక్లాస్లిన్ సబ్‌కలెక్టరువారి అధ్యక్షతను జయప్రదముగా జరుపబడెను. గ్రామ ఖార్జీలు గ్రామమునసబులు, వ్యవసాయదార్లు, సర్పంచులు ఉద్యోగస్థులు న్యాయవాదులు పురప్రముఖులు పలువురు సభకు నలంకరించిరి.

స్థానిక హెల్తు ఇన్‌స్పెక్టరు వెంకట్రావుగారు గ్రామపట్టణముల ఆరోగ్యములగూర్చియు దోమకాటువలనను ఈగల, నల్లులవలన గలుగు అంటువ్యాధులనుండి విముక్తినొందు మార్గములను కలరా మశూచి ఇంఫ్లుయంజా మలేరియా రోగముల నుగానీయకుండ కాపాడుకొనుటనుగూర్చియు, ఎం. ఉమాపతిరావు, వెటరినరీ అసిస్టంటు సర్జనుగారు పశువులకు జబ్బులు వచ్చినప్పుడు అమ్మవారికి మ్రొక్కుబడులు యివ్వడం వృథాప్రయాసమే యనియు ఏజబ్బు వచ్చిన వెంటనే పశువులకు మనుష్యులు వైద్యసహాయము పొందుట యెట్లనపరమన్నదో యట్లే యవసరమనియు, యీరెండు విషయములు ఉచితముగా నెటరినరీ డిపార్టుమెంటువారు గవర్నమెంటువారే సర్పరిచినవి ప్రజలు గుర్తింపకున్నారనియు, ప్రతి గ్రామంలోను ఆబోతు కోడెలుండవలెను. అవి ఏపరిగా పెద్దవరుపలై యున్న పశుసంతతి బాగుండును. వైద్యాయుగాదు యిందు విషయమై ఆసేవాన్లు తెలిపియున్నారనియు, చందాలమూలముగా ప్రతి గ్రామంలో ఒక ఆంబోతును కొనిన గవర్నమెంటువారు దాని పోషణ చూతురనియు జెప్పిరి. కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు మద్దుకృష్ణనాయుడుగారు, సహకార సంఘములద్వారా ప్రజలు అప్పుబాధలు నివారణ జేసుకొనుటే గాక, లోన్ అందు సేల్సు సాలైటీల ద్వారా అమితమైన లాభములను బొందవీలుకలదనియు జెప్పినపిదప, ఎగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరుగారు భూములకు ఎరువులు, కలుపు మొక్కలను, కుళ్లబెట్టి బాముచేయు విధానము, మాతృభూమియను భూమాతయందు అధునిక నాగరికతిగలవారు వ్యవసాయమును హేయముగా చూచుట వల్లనే దారిద్ర్యమువచ్చినదనియు, 35 కోట్ల ప్రజలకు మన భారతదేశంలో వ్యవసాయవృత్తివల్లనే తినతిండియు, కట్టుబట్టయు గలుగుచున్నదనియు నుడివిరి.

సబ్‌కలెక్టరుగారు బారువలో కొబ్బరిపీచుతో త్రాటినితియారుచేయుటనుగూర్చి పూర్వపు త్రాటికిని దరిమిలా మద్రాసువారిచే, చేతిపనిపేర్పు ఉద్యోగిని నియమించినపిమ్మట యెంత సున్నితముగా అందముగాయున్న త్రాళ్లను ఆజాలరి సీసు తయారుచేసినదియు, తివాసీలను తయారుచేయుటనుగూర్చి చెప్పుచు ఆయావస్తువులను ప్రదర్శించిరి. జపాన్‌వస్తువులను మనము ప్రోత్సాహపరచుచు విదేశవస్తువులకు పోటీకూడాలేని గృహపరిశ్రమలు, స్వదేశీ పరిశ్రమలు మన చేతిలో యుండగా అశ్రద్ధవహించుచున్నామనియు స్వల్పపెట్టుబడితో ఎక్కువలాభమును పొందగలమనియు మైదేశాలకు పడవలకు, నావలకు త్రాళ్లను పంపగలుగుదురనియు జెప్పిరి. ప్రతి సం॥రము జరుపుచున్నట్లుగాక ఈ దినము అన్ని విషయములను వినినందున ఆచరణలో బెట్టవలెననియు, అందుకు కావలసిన సహాయమును జేయుదు మనియు నుడివిరి.

ఓఢ్రరాష్ట్ర నిర్మాణమునకు ముందు గంజాం జిల్లా వ్యవసాయదార్ల సంఘమునకు 3000 రూపాయిల నిధిగలదనియు, ప్రత్యేకింపబడిన పిమ్మట గంజాంజిల్లా మద్రాసు రాష్ట్రములోని భాగము అగు ఉత్తర విశాఖపట్నం జిల్లా వ్యవసాయ సంఘము గత సం॥రము జనవరి నెలలో నరసన్నపేటలో స్థాపింపబడెననియు, సంఘము రిజిస్టరు గావించినదే ఆ 3000 ల రూపాయిలలో సగభాగము రాదనియు, అందువలన సంఘమున మెంబర్లుగా అందఱు జేరి ఆ ధనమును సంపాదింప వ్యవసాయ మభివృద్ధి చేయుటకు కృషిచేయుచు మెంబర్లుగా జేర సభికుల హెచ్చరించిరి. చాలమంది సభ్యులుగ జేరిన తదుపరి సభ ముగిసెను.

మ్యునిసిపల్ మీటింగు

శ్రీకాకుళం పురపాలక సంఘ సమావేశము నిన్న సాయంకాలము మ॥ రా॥ శ్రీ మంగు వెంకటరంగనాథ పంతులుగారి అధ్యక్షతను జరిగినది.

హైస్కూలు విద్యార్థులను డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్టక్షన్ వారి స్కీము ప్రకారము రిమిషన్ నీయ కాన్సిలువారు నిర్ణయించిరి.

గవర్నమెంటు వారి జి. ఓ. నెం 819 రు ప్రకారము ఎలిమెంటరీ ఎడ్యుకేషను బడ్జటు ఆమోదించడమైంది. కాని కొన్ని విషయములు విద్యాడైరెక్టరు వారి కోరిక మేరకు మార్చుటకు కౌన్సిలు విద్యా సంఘము వారి కధికారము యివ్వబడినది.

శ్రీకాకుళం విజయనగరములకు పోవు మోటారు బస్సులు రోడ్డుపైని కొంత స్థలమాక్రమించుచున్నందున ఉన్నవాటికి దినమునకు 4 అణాలు చొప్పున పన్ను చెల్లించ వలెననియు తేబడిన విషయముల గూర్చి వివరములు తెలుసుకొనుటకు మ॥ చిట్టి చిన్నపూర్ణయ్య పంతులుగార్ని నిర్ణయించిరి.

జిల్లాబోర్డు స్టాండింగ్ కమిటీలు

శ్రీయుతులు గిడుగు సీతాపతిరావు, హనుమంతునూర్యనారాయణరొక్కంలక్ష్మీనర్సింహంగారు

తణుకుతాలూకా కాంగ్రెసు ఎన్నికలు

ఈ నెల 26 తేదీ తణుకులో తణుకు తాలూకా కాంగ్రెస్ యెన్నికలు జరిగినవి. శ్రీయుత కొవ్వలి గోపాలరావుగారు అధ్యక్షులుగను, పోతరాజు సుబ్బయ్య, ఇవటూరి బసవరాజు గార్లు సంయుక్త కార్యదర్శులుగనుయెన్నుకోబడిరి. గాదిశ్రీరాములుగారు కోశాధిపతిగ నేర్పాటుచేయబడిరి. అనపర్తి సత్యనారాయణ, ముదునూరికనకరాజు, గాది శ్రీరాములు, ఇందుకూరి సుబ్బరాజు, బూరుగపల్లి అచ్యుతరామన్న తంగిరాల సోమయాజులు, అడపనర్సయ్యగార్లు మెంబర్లుగ నెన్నుకోబడిరి. ఈ దిగువవారు సర్కిలు ఉద్యోగులుగ నెన్నుకోబడిరి. పెదవలి కందుకూరి వీరభద్రరావు, ఖండవిల్లి బోళ్లసూర్యారావు, 3 ఏలేటిపాడు వేలేపనరసింహమూర్తి, 4 వడలి వడ్డి లింగయ్య, 5 పెనుగొండ మంగిన నారాయణస్వామి, 6 ఆలమూరు-తేతలి వెంకటరెడ్డి, 7 పెనుమంట్ర దెందుకూరి నారాయణరాజు

మంచిలి ద్వారంపూడి సత్యనారాయణ 98 అత్తిలి (Rural) బామిశెట్టి వెంకన్న 10 రేలంగి-అల్లూరి బాపిరాజు 11 వేల్పూరు-బండారు వెంకన్న 12 తణుకు-పండూరి బుచ్చిరామానుజాచార్యులు 13 దువ్వ మంతిన సూర్యనారాయణరాజు 14 పుంజాలవరం-గారపాటి సుబ్బారావుగార్లు ఈదిగువ తీర్మానములు ఏకగ్రీవముగ అంగీకరింపబడెను.

1 తీ॥ పెద్దాపురం లాఠీచార్జీ యందు చేయి విరుగగొట్టబడి నానాటికి కృశించి రోగగ్రస్తుడై తనకులో వీరస్వర్గ ప్రములంకరించిన జాతీయకవి తిలకమగు శ్రీ కోడేటి రంగాచార్యులయొక్కయు, డాక్టరు నడీరు అహమ్మదుసాహెబుగారి యొక్కయు, వల్లూరి సూర్యనారాయణరావుగారియొక్కయు మరణములకు ఈసభవారువిచారమును వెల్లడించుచున్నారు.

2 తీ॥ కాంగ్రెసువారు కోరుచుండు న్యాయమగు మౌలికతిరస్కరించుటయేగాక ప్రజాభిప్రాయమును తిరస్కరించి, ప్రజాదరణను కోల్పోయిన నడిమధ్య మంత్రివర్గమును నెలకొల్పి పరిపాలింప నెంచిన గవర్నమెంటు చర్యలను ఈ సభవారు తీవ్రముగ ఖండించుచున్నారు.

3 తీ॥ ఈ తాలూకాలో ప్రచారము చేయబూనిన మంత్రుల కార్యక్రమములో ప్రజలే మాత్రము పాల్గొనరాదని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

4 తీ॥ కొత్తపట్టణములో నెలకొల్పిన వేసంగి పాఠశాలను నిషేధించి అచ్చటి విద్యార్థులను తీవ్రముగ లాఠిచార్జీకి గురిచేసిన, మదరాసు గవర్నమెంటు చర్యలను ఈ సభవారు తీవ్రముగ ఖండించుచు అచ్చట గవర్నమెంటు నిరంకుశ చర్యలకు గురియైన వీరయువకులను సభవారు అభినందించుచున్నారు.

5 తీ॥ వినాయక దామోదర సవర్కారు విడుదలైనందుకు సంతసము వెలిబుచ్చుచు వారు త్వరలో రాజకీయములలో పాల్గొని దేశమును నడుపుటకు యీ సభవారు కోరుచున్నారు.

పోతరాజు సుబ్బయ్య,
ఇవటూరి బసవరాజు,
కార్యదర్శులు.

వాలమర్రు

యువజనసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము నిరసనసభ

వాలమర్రు, మే 26:—

పైడేదీని నర్సాపురంతాలూకా వాలమర్రు గ్రామయువజన సంఘకార్యనిర్వాహకవర్గ సమావేశము, కామ్రేడ్ ఉద్దరాజు నరసింహరాజుగారి అధ్యక్షతక్రింద సమావేశమై క్రింది తీర్మానములను ఏకగ్రీవముగా తీర్మానించడమైనది:—

1. క్రొత్తపట్టణములో జరుగుచున్న ఆర్థిక రాజకీయ పాఠశాలను ప్రభుత్వమువారు ప్రజాశాంతికి భంగకరమని నేరారోపణచేసి అన్యాయముగా దానిని అక్రమ సంస్థగా ప్రకటించినందులకు ఈ సంఘమువారు ప్రభుత్వపు నిరంకుశచర్యలను తీవ్రముగా నిరసించుచున్నారు.

2. పౌరహక్కులకొరకు ప్రభుత్వపు ఆజ్ఞల నుల్లంఘించిన సోదర, సోదరీమణులను అభినందించుచున్నారు.

3. అన్యాయముగా, దారుణముగా, లాఠీచార్జీ చేసి, అరెస్టుచేసిన పోలీసుల పైశాచిక కృత్యములను ఈ సంఘమువారు తీవ్రముగ ఖండించుచున్నారు.

4. ప్రభుత్వపు తాత్కాలిక నడుమంత్రపు మంత్రివర్గంవారు లాఠీచార్జీ చేయలేదని ప్రకటించిన అసత్యపు వార్తలను ఈ సంఘమువారు తీవ్రముగా ఖండించుచున్నారు. (బ. వి.)

విద్యానిమయము గ్రామపురోభివృద్ధి ఆరోగ్యనిమయకమిటిలకు అధ్యక్షులుగ ఏకగ్రీవముగా యెన్నుకోబడిరి. శ్రీకాకుళంజిల్లాబోర్డు ఆఫీసులో నిన్నమధ్యాహ్నం పైయాయస్థాయీసంఘములఅధ్యక్షులు యెన్నుకోబడిన పిమ్మట సమావేశము ముగింపబడెను.

విశాఖపట్టణము

హరిజన సేవాసంఘము

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్టణము, మే 27.—

హరిజన సేవాసంఘము గత సంవత్సరము జిల్లాలో లేక కార్యక్రమ మేమియు సాగనందున పరియస సంఘము స్థాపించి ప్రచారము సాగించుటకు ఇచ్చటికి శ్రీ సూగంటి బాపినీడు గారును, ఆంధ్రరాష్ట్ర సహాయ కార్యదర్శి బయ్యా సూర్యనారాయణ గారును విచ్చేసిరి. నిన్నటిదినము శ్రీ తెన్నేటి విశ్వనాథముగారి గృహమున ఒక సమావేశము జరిగినది. పట్టణసంఘము, జిల్లాసంఘము ఏర్పాటు కాబడినవి. పట్టణసంఘమున శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథము డి. ఎల్ ఎన్. రాజు, పురిపండా అప్పలస్వామి, వి. జి. గుప్త, డి. వెంకట రామస్వామిగార్లును, శ్రీమతి దరిశి సుభద్రమ్మగారు (కార్యదర్శిని) సభ్యులుగ ఎన్నుకొనబడిరి. జిల్లా సంఘమున శ్రీయుతులు పసుమర్తి వీరభద్రస్వామి (అధ్యక్షులు) కరుణాకరం సుబ్బారావు, డి. వెం. రామస్వామి, వ్యాకరణం నరసింహమూర్తి, వేపా భీమశంకరం కోరుకొండ లింగమూర్తి, మ. జగన్నాథరావు, అయ్యగారి జగన్నాథరావు, కొల్లూరు సూర్యనారాయణగుప్తగార్లును నియమింపబడిరి. పట్టణమున ఒక హరిజన వసతిగృహము నేర్పాటు చేయుటకు నిశ్చయింప బడినది.

మచిలీపట్టణము

(స్వకీయవిలేఖరి)

మచిలీపట్టణం, మే 26 —

పట్టణ సంయుక్త కాంగ్రెసు సంఘం నేటి సాయంత్రం 6 గంటలకు పట్టణ సంయుక్త కాంగ్రెసు సంఘసభ్యులు సదరు కార్యాలయములో డాక్టరు కస్తూరి సీతాపతిరావు పంతులుగారి అధ్యక్షతక్రింద సమావేశమై యీ దిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించారు.

(1) రాబోవు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను నిలిపి పోటీచేయుటకు తీర్మానించుచు, జూను 10 తేదీలోపల కొత్తగా చేర్చవలసిన ఓటర్లనున్నూ, పేర్లు దొలగించవలసిన ఓటర్ల యొక్కయు, పనులు నన్నియు నిర్వర్తించి పట్టణములో ప్రజలకు సహాయము చేయుటకు డివిజనల్ సంఘసభ్యులను హెచ్చరించుచు తీర్మానించుట మైనది.

(2) పట్టణ కాంగ్రెసు సంఘం తరపున రు 250 విరాళములను వసూలుచేసి ఒకబ్యాండు సెట్టును తయారుచేయుటకు తీర్మానించుచు యీ పనిని పూర్తి చేయుటకు శ్రీయుత పినపాల నాగభూషణంగారిని కోరుటమైనవి.

(3) కొత్తపట్నం రాజకీయ పాఠశాలపై ప్రభుత్వంవారి నిషేధపు టుత్తర్వునునూ, అరెస్టులనున్నూ లాఠిచార్జీలనున్నూ తీవ్రముగా ఖండించుచు తీర్మానించుటమైనది.

(4) కీర్తిశేషులైన కోడేటి రంగాచార్యులు గారి అకాల మరణమునకు చింతిల్లుచు, వారి కుటుంబమునకు సానుభూతిని వెల్లడిచేయుచు తీర్మానించారు.

నరసన్నపేట

కాంగ్రెసుప్రచారము — జిల్లాబోర్డు ఎన్నికలు

శ్రీకాకుళం, మే 27 —

నరసన్నపేట ఫిర్కా బైఎల్క్షనుకు కాంగ్రెసు అభ్యర్థి కరిమి నారాయణప్పలనాయుడుగారిని బలపఱచుటకుగాను మొన్నమధ్యాహ్నం నరసన్నపేటలో రెండు స్థలములందు ఉత్తర విశాఖపట్నం జిల్లా కాంగ్రెసు సంఘమువారి తరపున సదరు జిల్లాసంఘ కార్యదర్శి పుల్లెలశ్యామసుందరరావుపంతులు యం. ఎల్ ఏ గారు రెండుస్థలములందు బహిరంగసభలను జేసిరి స్వ వి

యేలేటిపాడు

యువజన సభా సమావేశము

26 వ తేది కామ్రేడ్ ఐ. వి. భద్రంగారి అధ్యక్షతను యువజన సభ సమావేశమైనది కామ్రేడ్ వీరభద్రంగారు కొత్తపట్నం లాఠీచార్జిని గురించి ఉపన్యసించిన తరువాత యీ క్రింది తీర్మానాలు యేకగ్రీవముగా తీర్మానించినారు.

(1) కొత్తపట్నం వే

వ్యాయామక్రీడలు

విశాఖపట్టణము

సిటీక్లబ్బు టోర్నమెంటు

విశాఖపట్నము, మే 25:— సిటీక్లబ్బుటోర్నమెంటు నిన్న ఫైనల్సు జరిగినవి

టెన్నిసుసింగిల్సులో

ఎమ్. జానకిరామయ్యగారు గెలిచిరి. ఆర్. జె. డిబ్లియ్. యోజన్సుగారు వోడిరి.

టెన్నిసు డబుల్సులో సి. జె. ముల్లరు, ఎస్. వెంకటరావుగార్లు గెలిచిరి. టి. పి. రామారావు, సి హెచ్. సీతారామయ్యగార్లు ఓడిరి.

మిక్సెడు డబుల్సులో నెయిలురుపతి, ఎస్. వెంకటరావుగార్లు గెలిచిరి. శాంతేపతి, ముల్లరుగారు ఓడిరి.

బిలియర్డ్సులో

జమాలుమహమ్మదుగారు గెలిచిరి వై. నరసింగరావుగారు ఓడిరి.

స్నోకిరు

జమాలుమహమ్మదుగారు గెలిచిరి. తియ్యాల రామశర్మగారు ఓడిరి.

ఆక్షను బ్రిడ్జి

బుద్ధవరపు చినవారాయణమూర్తిగారు మ. మాధవరావుగార్లు గెలిచిరి. నెయిలరుపతి ముల్లరుగార్లు ఓడిరి.

త్రియుత భూపతిరాజు వెంకటపతిరాజుగారి అధ్యక్షతక్రింద బహుమానములు సగబడినవి. శాంతేపతిగారు గెలిచినవారికి బహుమానములిచ్చిరి (స్వ. వి.)

వాతావరణస్థితి

1937 సం॥ మేనెల 28-వ తేది శుక్రవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	ఏప్రిల్ 1-వ తేదియండి వర్షాధిక్యత	మామూలు కన్న ఎక్కువ, తక్కువ వర్షము
గోపాలపూర్	90	75	0.8	8.9	+1.3
విశాఖపట్టణము	89	78	0.2	4.3	+1.9
కాకినాడ	96	82	0	6.1	+4.2
మచిలీపట్టణము	104	85	0	2.8	+1.0
శ్రీహరికోట	107	85	0	8.3	+1.6
నెల్లూరు	108	80	0	4.0	+1.5
కడప	108	84	0	5.0	+3.2
నెల్లూరు	109	87	0	2.3	+1.2
కడపూరు	104	83	0	0.5	—0.8
బళ్లారి	102	82	0	8.7	+0.7
బీదరు	97	79	0	5.5	—0.1
కోయంబత్తూరు	90	74	0	6.0	+2.4
తిరుచునాపల్లి	97	81	0	9.1	+4.6
నాగపట్టణము	99	84	0	1.3	+0.8
తంజావూరు	102	82	0	1.5	—3.2
పాంబన్	88	82	0	4.1	+1.7
పాలంకోట	0	0	0	2.9	—1.0
తిరువేంద్రము	87	81	0	11.1	+0.3
కొచ్చిన్	88	78	0.2	11.7	+2.9
కుంభకోణం	89	79	0	6.9	+0.9
పెరియకులం	77	66	0	5.7	+1.6
మధురై	100	84	0	2.6	—1.1
కొడైకానాలు	83	63	0	10.9	+5.7
కోయంబతూరు	78	60	0	13.8	0
కాలికట్	72	57	0	14.1	+4.4
కాలికట్టు	90	79	0	10.8	,, 0.1
కొలంబో	85	76	0.1	28.2	,, 8.0
కొలంబో	91	81	0	0	—0.5
కలకత్తా	82	76	1.1	5.6	—1.3
కొడైకానాలు	105	87	0	0.5	+0.1
ఢిల్లీ	107	84	0	0.9	+0
కరాచీ	89	80	0	0	—0.2
లాహోరు	108	84	0	1.6	+0.6
లాహోరు	104	85	0	0.2	—1.0
సిమ్లా	87	71	0	18.6	+6.7
కాంగ్రా	106	82	0.1	5.7	+4.6
పెషావర్	97	67	0	3.4	+0.8
రంగూన్	89	78	0.1	11.2	+0.7
సిమ్లా	78	63	0	4.1	+0.3
అనంతపూర్	0	0	0.1	4.7	+0
క్యూటీ	75	53	—	5.5	+1.8

పూనా, మే 28:— అరేబియా సముద్రమునకు ఆగ్నేయమూల, బంగాళాఖాతమునవర్ష పుగాలి ఎక్కువగానున్నది బర్మా, అస్సాం, బెంగాలు, ఒరిస్సా, చోటానాగపూరు, బెంబాయి దక్కన్, మదరాసు దక్కన్‌లో అంతటను, మధ్యరాష్ట్రము ఉత్తరమదరాసు, సముద్రతీరమున, దక్షిణమదరాసు బీహారులో ఆకడక్కడ, కాశ్మీరము, పరిహద్దు రాష్ట్రము, పంజాబు, బెలూచిస్థానములోను వర్షముకురిసెను. చోటానాగపూరులో ఉష్ణము మామూలు కంటె తక్కువగా నున్నది.

ఆయాబ్, సాంహెడ్సు 3 మైమేసింగు, చారిసాల్, 2 విక్టోరియా పాయింటు, చండబాలి, చెరపుంజి 1½, కలకత్తా, బలసోర్ 1, పోర్టబ్లేర్ తేజపూరు, సోనమర్గ్ ¾, టంగూ, గ్వా, మిటియాన, రుబె, బోగ్రా, కటకం, బైబాస, ½ పరచినార్ ¼ అంగుళ వర్షముకురిసెను. బర్మా, ఇండియాకువాయువ్యమూల, పంజాబు రాష్ట్రము, దక్షిణమద్రాసు, మధ్యఇండియాలో ఆకడక్కడ, పరిహద్దురాష్ట్రము, పంజాబు, కాశ్మీరములో వర్షము పడియెను. (ఆ. ప్రె.)

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘసభ

జూనునెల మూడవతేదీని ఒంగోలులో జరుగును

మదరాసు, మే 18:— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘసభను జూనునెల 3 వ తేదీ గురువారమునాడు మధ్యాహ్నము 3 గంటలకు ఒంగోలులో జరుపుటకు రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు టంగుటూరి ప్రకాశంపంతులుగారు నిశ్చయించిరి. ఆసభలో చర్చింపబడునట్టి విషయములపట్టిక.

1. కొత్తపట్టణము సమ్మరుమ్కాలను మూసివేయుటపోలీసువారు లాఠీచార్జీ చేయుటనుగూర్చి విచారణచేయుటకు నియమింపబడిన ఉపసంఘమువారి నివేదిక.

2. ఉత్తర విశాఖమండల కాంగ్రెసు సంఘము ఎన్నికల వివాదము.

3. వివిధశాఖలకు సంబంధించిన పనులను జరుపుటకు ఉపసంఘముల నేర్పఱచుట.

4. భారత అసెంబ్లీ సభ్యతకు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు రాజీనామా యిచ్చినందున ఆస్థానమునకు ఒక కాంగ్రెసు అభ్యర్థిని (తూర్పు పశ్చిమ గోదావరి-కృష్ణ నిలపుట.

ఈస్థానమునకు కాంగ్రెసు అభ్యర్థులుగా నిలువగోరువారు ప్రమాణపత్రముపైన సంతకము చేసి దానిని దరఖాస్తును రేబదిరూపాయిలను జూనునెల 2 వ తేదీలోగా చేరునట్లు యీదిగువ అడ్రెసుకు పంపగోరెదను.

అడ్రెసు

"జనరలు శెక్రటరీ ఆంధ్రప్రావిన్షియల్ కాంగ్రెసుకమిటీ, నంబరు 50, గొడవునుస్ట్రీటు, జార్జిటవును, మెడ్రాసు."

అని కార్యదర్శి బులుసు సాంబమూర్తిగారు ప్రకటించిరి.

పదునారవ ఆంధ్రరాష్ట్ర మహాసభాధ్యక్షత

గొట్టిపాటి బ్రహ్మయ్యగారెన్నుకోబడుట

మదరాసు, మే 28:— పదునారవ ఆంధ్రమహాసభాధ్యక్షతకు మండల కాంగ్రెసుసంఘములవారు సూచించిన పేర్లన్నియును మాకు చేరినవి. అభ్యర్థుల పేర్లను, వారిని ఎన్నిసంఘములు సూచించినదియును ఈ దిగువను వివరింపబడెను.

1 గొట్టిపాటి బ్రహ్మయ్యగారు	9
2 మద్దూరి అన్నపూర్ణయ్యగారు	4
3 కల్లూరి చంద్రమౌళిగారు	1

వీరు ముగ్గురిలోను బ్రహ్మయ్యగారినే హెచ్చు సంఘములవా రెన్నుకొనినందున బ్రహ్మయ్యగారు ఎన్నుకొనబడిరి.

ఈసభ జూను 20 వ తేదిని నంద్యాలలో జరుగుట

పదునారవ ఆంధ్రరాష్ట్రమహాసభ జూనునెల 20 వ తేదీ ఆదివారమునాడు నంద్యాలలో జరుగును. ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు కార్యసంఘ కార్యదర్శి బులుసు సాంబమూర్తిగారు ప్రకటించి

ఉద్యోగవార్తలు

ఉదకమండలము, మే 27:— డిప్యూటీకలెక్టరు ఉద్యోగములు:— తిరుచునాపల్లి జనరల్ డ్యూటీనుండి విడుదలకాబడిన పిమ్మట యస్. రాఘవయ్యంగార్, కే. రంగస్వామి మొదలియారుగారి స్థానే రెవిన్యూబోర్డు అసిస్టెంటు సెక్రటరీగ నియమింపబడిరి. డి. వెంకటరమణరావుపంతులుగారు సెలవు గడచిన పిమ్మట రావుసాహెబు హనుమంతరావుగారి స్థానే చెంగల్పట్టు స్పెషల్‌లోనున్న ఆఫీసరుగ పని చేయుదురు. యం. శ్రీనివాస ఆచార్యగారు సెలవు అనంతరము ఉత్తర ఆర్కాటు ట్రెజరీ డిప్యూటీకలెక్టరుగ నుందురు. నార్తు ఆర్కాటు ట్రెజరీ డిప్యూటీకలెక్టరుగనున్న సయ్యద్ మహమ్మద్ నకుడగారు నార్తుఆర్కాటు జనరల్ డ్యూటీలో పనిచేయుదురు. కృష్ణయ్యర్ గారు తిరిగి తన ఖాయము నౌకరియగు తహసీల్ ఉద్యోగమునకు పోవుచున్నారు కాబట్టి ఆయన గారిస్థానే సయ్యద్ మహమ్మదునకుడగారు నియమించిరి.

లండను, మే 27:— ఇంపీరియలు ఏరువేసు కంపెనివారు తమ మూలధనము 10 లక్షలపౌనుల నుండి 50 లక్షల పౌనులకు అధికముచేయుటకు ఉద్దేశించుచున్నారని తెలియుచున్నది. జూన్ 18-వ తేదిని జరగు వాటాదారుల సభయందు ఈవిషయమై చర్చ జరిగి నిర్ణయము గావింపబడునని ప్రకటింపబడినది

తూర్పు కృష్ణా రాజకీయ సభలు



అధ్యక్షులగు వి. వి. గిరిగారిని మోటారులో ఊరేగించుట

(V. A)

రయితులసభ:—అధ్యక్షులు న్యాపతి నారాయణమూర్తిగారు, దుక్కిపాటి రత్తయ్యగారు, వెంకటరామనాయుడు, వల్లభనేని రామబ్రహ్మంగార్లు వేదికపై గలరు.

కృష్ణాజిల్లా మహిళాసభ అధ్యక్షురాలు డా॥ కె. అచ్చమాంబగారు, ప్రారంభకురాలు సుభద్రమ్మగారు, ఆహ్వాన సంఘాధ్యక్షురా లగు వి. సీతా మహాలక్ష్మమ్మగార్లు వరుసగ కూర్చొనియున్నారు.



కుప్పం జమీనురైతు సంఘపు 6 వ వార్షికోత్సవము శ్రీ టి. ఎస్. రామకృష్ణ రెడ్డిగారి అధ్యక్షతను జరిగెను.

శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయగారు

బహిరంగసభలో ఉపన్యసింతురు

ఉదకమండలము, మే 27:— నిన్న సాయంత్రం ఉదకమండలమునందు జరిగిన బహిరంగసభలో శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయిగారు ఉపన్యసించిరి. ప్రస్తుత ఆర్థికదుస్థితిని గూర్చి ఆమెగారు ప్రసంగించుచు యువకులెల్లరు నిట్టిసమయమున భారతదేశపు విముక్తికొరకు కృషిసలుపవలసి యున్నదని ప్రోత్సహించిరి.

నూతన రాజ్యాంగవిధానమును ఆమోదింపజాలమని భారతీయు లెల్లరు ప్రకటించియుండిరనియు, రాజ్యాంగ కుయుక్తులు తనకు యెంత మాత్రము గిట్టవనియు, రాజ్యాంగవిధానము భగ్నమవుటకు భారతీయులందరు యింకను కృషి సలుపవలసి యున్నదనియు ఆమెగారు నుడివిరి.

సివిల్ లిబర్టీస్ యూనియన్

మద్రాసు, మే 27:— ఈనెల 27 వ తేదిన సివిల్ లిబర్టీస్ యూనియన్ కార్యనిర్వాహకవర్గసభ్యులు సమావేశమై ఈక్రింది తీర్మానములను గావించిరి.

(1) క్రొత్తపట్నం రాజకీయ పాఠశాలను ప్రభుత్వమువారు నిషేధించియుండుట కేవలము అక్రమమనియు, పాఠశాల విద్యార్థులపై లాఠీ ప్రయోగము చేయబడుట అన్యాయ మనియు సభవారు అభిప్రాయపడుచు ప్రభుత్వచర్యను నిరసించుచున్నారు.

(2) పోలీసుఉద్యోగస్థులు రాజకీయ పాఠశాల తరగతులకు హాజరు కావలసినదని ప్రభుత్వము వారు కోరుట కేవలము అక్రమమని ఈ కమిటీ వారు అభిప్రాయపడుచున్నారు.

(3) క్రొత్తపట్నం రాజకీయ పాఠశాల నిషేధము సందర్భమున అరెస్టు కాబడిన వారి రక్షణార్థమై యం. అన్నపూర్ణయ్యగారికి రు 20 లు పంపుట యుక్తమని సభవారు తీర్మానించిరి.

(4) కే. యఫ్. నారిమన్ గారికి ఈ సంఘాధ్యక్షుని పేరుతో నీ క్రిందివిధముగ తంతివార్తను సభవారు పంప తీర్మానించిరి.

"సుభాష్‌గారి ప్రకటనను మద్రాసు సివిల్ లిబర్టీస్ యూనియనువారు హృదయ పూర్వకముగ ఆమోదించుచున్నారు."

కోడూరు తోటయజమానుల సహకారసంఘము

మద్రాసు, మే 27:— బందరుస్ట్రీటునకు సమీపమున నున్న నెంబరు 4 ఉద్దండవీధిలో కోడూరు తోట యజమానుల సహకారసంఘముయొక్క బ్రాంచి యేర్పాటు చేయబడినది. కడపజిల్లా కలెక్టరు వి. యస్. హెచ్ మూసీగారి ఆదరణ క్రింద ఈ సంఘము నెలకొల్పబడినది. తోట యజమానులకు తోడ్పడుటకై నిట్టి సంస్థ నెలకొల్పబడినది.

నేటి ప్రత్తిధరలు

బొంబాయి, మే 28:— నేడు ప్రత్తివ్యాపారము బ్రోచి జులై ఆగస్టు వాయిదాలకు 236-12-0 తో ప్రారంభమయ్యెను. వ్యాపారం కొద్దిగా జరిగెను. విశేషము లేమియును లేవు.

బ్రోచి జులై ఆగస్టు	239-8-0
ఏప్రిలు, మే (1938)	244-0-0
ఉమ్రా జులై	229-8-0
డిశెంబరు, జనవరి	222-8-0
బెంగాలు జులై	199-0-0
డిశెంబరు. జనవరి	185-8-0

(ఆ. ప్రె.సె.)

EDUCATIONAL

HINDU COLLEGE, GUNTUR.

Reopens, 25th June, offers instruction in the following groups of the Intermediate in Arts.

1. Mathematics, Banking and Accountancy.
2. Banking, Accountancy and Economic Geography
3. Indian History, Modern History and Banking.
4. Physics, Chemistry and Botany

This year 41% have passed from the college while it is 22% for the University Area.

Hostel and games are adequately provided. Scholarships to poor and deserving pupils of the Arya Vaisya and other communities.

R. L. SOMAYAJI,
Secretary, HINDU COLLEGE,
GUNTUR.

స్థానికవార్తలు

నేటి వేడిమి

నేడు మదరాసులో అత్యధిక వేడిమి 97 6 డి. అత్యల్పోష్ణము వేడిమి, 84 2 డి.

మద్రాసు కార్పొరేషను రేడియో సంగీతము

మదరాసు రిప్పనుభవనములనుండి యీదిగువ సంగీత కార్యక్రమము ప్రాడుకాస్టు చేయబడును.

ఈ నెల 29 వ తేది సాయంకాలము 5-30 గంటలు మొదలు 7-30 గంటల వరకు కెవలూరు యస్. మీనాక్షిసుందరంపిళ్లైగారి దక్షిణ దేశపు సంగీతము (గాత్రము.)

ఈ నెల 30 వ తేది సాయంకాలము 5-30 గంటలు మొదలు 7-30 గంటల వరకు శ్రీ కే. యస్. జయలక్ష్మి అమ్మాళ్‌గారు, ఆఫ్ కీరనూర్‌గారి దక్షిణదేశపు సంగీతము (ఫ్లూట్)

పోస్టల్ డిపార్టుమెంటువారి ప్రకటన

మద్రాసు, మే 27 — పల్లిపల్లెవద్ద వరదలు తీవ్రముగ తచ్చియుండుటచే ధనుష్కోటివద్ద ఈనాడు సిలోన్ తపాల్ సమయమునకు రాలేదు.

రాకపోకలు

మద్రాసు, మే 28 — యం. యస్. యం. రైల్వే యేజెంటు హెచ్. యస్. లోంగారు నిన్నరాత్రి బెంగుళూరు వెళ్లిరి.

గౌ॥ సర్ కే. వి రెడ్డి, గౌ॥ కుమారరాజా యం. ఏ. ముత్తయ్యచెట్టియార్ గార్లు ఈ నాడుదయం ఉదకమండలమునుండి మదరాసునకు వచ్చిరి.

శ్రీ. రాజగోపాలాచారిగారు ఈ నాడుదయము బొంబాయికి బయలుదేరి వెళ్లిరి.

సౌత్ ఇండియన్ రైల్వే చీఫ్ కమ్యూనియల్ సూపరింటెండెంటుగ నున్న హెచ్. జే క్రేగ్ గారు నిన్నరాత్రి యెర్నాకులమునకు వెళ్లిరి

బిషప్ ఆఫ్ మద్రాస్ నిన్నరాత్రి బొంబాయికి వెళ్లిరి. సర్ పి. యస్. శివస్వామి అయ్యర్ గారు నిన్నరాత్రి బెంగుళూరుకు వెళ్లిరి.

ఉద్యోగస్థుల ఉచితపఠనమందిరము

పై పఠనమందిరము వారి యేడవ వార్షికసమావేశము ఈనెల 30 వ తేది ఆదివారము సాయంత్రము 4 గంటలకు స్వామి వెంకటాచల చెట్టిగారి అధ్యక్షత క్రింద రాయపురం సూర్యనారాయణచెట్టి వీధిలోని కార్పొరేషన్ స్కూలు నందు జరుగనున్నది. యెల్లరు విచ్చేయ ప్రార్థితులు.

యం. కే. గోవిందరాజన్,
గౌ॥ కార్యదర్శి.

బందరు మునిసిపల్ ఎలక్షనులు

బందరు టౌను కాంగ్రెసు శెక్రటరీగారగు టి రాఘురావుగారు, పురపాలకవర్గమునకు జరుగనున్న ఎలక్షనులకు సంబంధించిన ఎలక్టరుల (ప్రిలిమినరీ) తయారైనవనియు, యీ లిస్టులు, టౌను కాంగ్రెసు డివిజను సభాకార్యస్థానములందును, సెంట్రల్ కమిటీ ఆఫీసునందు పౌరులు చూడవచ్చునవనియు, ఆ లిస్టులయందు ఎట్టి ఆక్షేపణలున్నను, క్లెయిములు పెట్టుటకును పౌరులువారు స్వయముగా గాని, కాంగ్రెసు సభలద్వారాగాని ది 10-6-37 న గాని తేదిలోపల గాని ఆక్షేపణలు, క్లెయిములు పున్నయెడల పంపవచ్చునవనియు, 19-6-37 తేదిన, ఆక్షేపణలును, క్లెయిములును విచారింపబడు నవనియు తెలియపర్చుచున్నారు. (ఆ. వి.)

ఎలమంచిలి

స్కూలుఫయినలు పరీక్షాఫలితములు

(స్వకీయవిలేఖరి)

ఎలమంచిలి, మే 26:— స్థానికబోర్డు హైస్కూలులో 1937 సం॥రం తా॥ స్కూలుఫయినలు పరీక్షలో 14 విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

పంచాయితీబోర్డు రద్దు

మా పంచాయితీ బోర్డు ఏల ఐక సంవత్సర మువరకూరద్దుగావింపబడకూడదో తెలియపర్చవలసినదిగా లోకలుబోర్డు ఇన్‌స్పెక్టరువారివద్దనుంచి వచ్చిన నోటీసుపైని ప్రెసిడెంటుగారు యిచ్చిన నోటీసు అసంతృప్తికరంగా నున్నకారణమున బోర్డు ఐకవత్సరమువరకూ రద్దుగావింపబడెననియూ, బందరునుండి స్పెషలు ఆఫీసరు ఎపాయింటు కాబడెననియూ తెలియుచున్నది.

కాంగ్రెసువారు వాగ్దానము లెందుకు కోరిరి

పంజాబు ప్రధానమంత్రికి ప్రత్యుత్తరము

పంజాబు కాంగ్రెస్‌పార్టీనాయకుని ప్రకటనము

(టపాద్వారా)

లాహోరు, మే 22:—

పంజాబు శాసనసభలో కాంగ్రెస్‌పార్టీ నాయకుడగు డా॥ గోపీచంద్ భార్గవాగారు పత్రికలకు ఈ క్రింది ప్రకటనము గావించుచున్నారు:

అఖిలభారత ఖాదీసభవారివిజ్ఞాపనమునకు పంజాబు ప్రధానమంత్రియగు సర్ సికందర్ హయత్ ఖానుగారు యిచ్చిన ప్రత్యుత్తరమును నేను చదివినాను. సమగ్రమగు విజ్ఞాపనము నేను చదవలేదు. రాయబార వర్గములో నెవ్వరువాడినో గూడ నాకు తెలియదు. ప్రధానమంత్రి లాండ్ ఎలియనేమన్ ఆక్టును గూర్చియు, రాజ్యాంగవిషయస్థితిని గూర్చియు చెప్పిరి. ఇప్పుడు నేను రాజ్యాంగవిషయమునిని గూర్చి ఆయన చెప్పినదానికి మాత్రమే ప్రత్యుత్తర మొసంగెదను.

నేత్రమునందలి యితర రాష్ట్రములలో మెజారిటీ వారిని ప్రధానమంత్రి యెందుకు విమర్శింపలేదో నాకు తెలియదు. మన రాష్ట్రమును గూర్చి మాత్రము ఆయన ప్రస్తావించిన బాగుండెడిది

ప్రధానమంత్రికి శాసనసభలో మెజారిటీ గల్గినను, ఆ మెజారిటీ గవర్నరు పలుకుబడిమీద కలిగినట్లు ప్రధానమంత్రి తలచుచున్నాడని నా యభిప్రాయము. ఇది సర్ సికందరుగారి వ్యక్తిగతాభిప్రాయములకావు. ఒకవేళ సిమా యధికారులు చెప్పుచేతులలోనుండి ఆయన తన జాతీయ భావములను వదలుకొనినేమో చెప్పజాలను.

గవర్నరులు వాగ్దానములను నిరాకరించినందుకు ప్రధానమంత్రి గవర్నరులను, బ్రిటిషు ప్రభుత్వమువారిని వెనుక జేసికొని వచ్చుచున్నాడు. సూచన రాజ్యాంగ విధానముక్రింద సర్ సికందర్‌గారికేమైన అధికారమున్నచో ఆ యధికారము కాంగ్రెసువారి త్యాగమువలన చేకూరెనని సర్ సికందర్‌గారు తెలిసికొనదగుదురు. రాజ్యాంగవిధానము ననుసరించి మంత్రులకు సాధ్యమైనంత అధికారమును సంక్రమింపజేయుటకు కాంగ్రెస్ పార్టీవారు ప్రయత్నించుచున్నారు. కాంగ్రెస్‌పార్టీవారు విజయము గాంచుచో ఆయనకుగూడ లాభమే. తనలో ఆయనకు విశ్వాసము లేదా, లేక తనకు బలములేదని ఆయన తలచుచున్నాడా, లేక ఆ యధికారములు లభించుట ఆయనకు యిష్టములేదా? కాంగ్రెస్‌వారు కోరిన వాగ్దాన మొసంగబడుచో మైనారిటీల హక్కులను తాను రక్షింపజాలనని ఆయన తలచుచున్నాడా? మైనారిటీల హక్కులను రక్షించుటకు మూడవ పార్టీనా రధికారము వహింపవలెనని ఆయన యెందుకు తలచుచున్నాడు. మైనారిటీలు సంతృప్తిజెందకపోయినచో మెజారిటీవారు పరిపాలన చేయజాలరని ఆయన నమ్మడా? ప్రతి మెజారిటీపార్టీయు, మైనారిటీలను సంతృప్తి పరుపవలెను. లేనిచో మెజారిటీ అధికారము నశించును మూడవపార్టీవారుండుటవలన మెజారిటీ మైనారిటీల పార్టీలు మతమునను పరించి యేర్పడవని ప్రధానమంత్రి నమ్మడా? ముందు గూడ యిట్లే యుండవలెనని ఆయనఉద్దేశ్యమా? మూడవపార్టీనాశ్రయించుట మెజారిటీలకు వరప్రసాదమని ఆయన ఉద్దేశ్యమా? మైనారిటీలు, మెజారిటీ లనుసాకున అధికారము మూడవ పార్టీయందుండ వారికి యిచ్చుటా? నేవలన మెజారిటీలు మైనారిటీల ప్రేమను చూరగొనవలెనని గాంధి మహాత్ముడును, కాంగ్రెసువారును తలచుచున్నారు. పార్టీలు రాజకీయపద్ధతులపై నాధారపడవలెను. మత వైషమ్యము నశింపవలెను. ఇది విశ్వాసమునల కిలయగును. విశ్వాసమువలన విశ్వాసము జనించును. కావున మనము మన దేశీయులను నమ్మవలెను. సుపరిపాలనమును కూడవపార్టీవారును, విదేశీయులును అవసర మనువారిని మనము విశ్వసింపజాలము. మైనారిటీలు అసంతృప్తిపడినచో నది స్వపరిపాలనమనుకొందు. కనుక పరిపాలనము ప్రజల కిష్టమైనదిగానుండవలెను. ప్రజాప్రతినిధి పరిషత్తు చే నేర్పరుపబడినదిగా నుండవలెను.

ఉన్నతోద్యోగియులు

ప్రధానమంత్రి ఉద్యోగియులనుగూర్చి ప్రస్తావించునాడు నౌకర్లుఅసంతృప్తిజెందినచో యజమాని వారినెట్లు పరిపాలింపగలడు? మన నౌకర్లు దేశమునకు సేవచేయవలెనని మనము కోరుచున్నాము దేశమునౌకర్లకై ఉండరాదు. దేశము యజమానులకై పరిపాలింపబడవలెను. సేవకులకై గారు. ఈబిల్ ఉద్యోగియులకై ప్రధానమంత్రి దేశము నాహుతిచేసు పంపిస్థుడై యున్నాడు.

మంత్రి శాంతిభద్రతలనుగూర్చి మచ్చటించుచున్నాడు. బాగుగా పరిపాలన చేయవలచు మెజారిటీ పార్టి రాష్ట్రములో శాంతి భంగమునకెట్లు అంగీకరింపగలదు? అనగా మెజారిటీవారు బాగుగా పరిపాలింపదలచుచో మైనారిటీలు సంతోషింపవలెను. కనుక భయమువలన కాంగ్రెసువారు గవర్నరునుండి వాగ్దానములు కోరలేదు. భారతదేశక్షేమమునకై నేనొకగానుండవలెనని (రక్షణలు) బ్రిటిష్ ప్రభుత్వమువారి రాజప్రతినిధి ద్వారా గాంధిగారితో ఒడంబడిక చేసికొనిరి. రౌండు టేబిలు సభలో గాంధి మహాత్ముడు దేశ ప్రతినిధిగా వెళ్లినప్పుడు తాము రాష్ట్రీయ స్వపరిపాలన మొసంగుదుమని బ్రిటిష్ ప్రభుత్వమువారు చెప్పిరి. ఇప్పుడు నిజమైన స్వపరిపాలనమును మహాత్ముడు కోరగా బ్రిటిష్‌వారు మనలను భయపెట్టుచున్నారు. ఆరాజకములు గలుగునని వారు, పంజాబు ప్రధాన మంత్రియు అనుచున్నారు.

మంత్రులపనిలో గవర్నరులు జోక్యము కలిగించుకొనమని గవర్నరులు వాగ్దానము నివ్వవలెను. ఈ ఆచారము ఆంగ్ల దేశములోను అధినివేశములలోను కలదు. స్వపరిపాలనమనగా దేశప్రజలకు అధికారము సంక్రమించుట దేశప్రజలప్రతినిధులకు పరిపాలనమునందు ఆటంకమును కల్పింపరాదు.

ఆక్టులో నేర్పరుపబడిన రక్షణలు అవసరమునుచో గవర్నరు మంత్రులను బర్తరఫు చేయవలెను. ప్రత్యేకాధికారములు వినియోగించునట్లు పరిపాలన చేయు మంత్రులకు పరిపాలించు నధికారములేదు. గవర్నరుతప్పా ప్రజాప్రతినిధుల తప్పాయని నిర్ణయింప వలసిన ప్రజలు కనుక గవర్నరు మంత్రులను బర్తరఫుచేసి కొత్తయెన్నికలు జరుపవలెను మంత్రులు రాజీనామా నిచ్చుటయు, వీటోయధికారములక్రింద పని చేయుట బలప్రయోగమునకును నిరంకుశాధికారమునకును లొంగుట యగును. నిరంకుశ పరిపాలనముక్రింద మన ముండవలసివచ్చుచో గవర్నరే అధికారము నంతయు 93 సెక్షన్ క్రింద తనచేతిక్రిందికి తీసికొనవలెను.

వాగ్దానములు లేకుండ అధికారమును స్వీకరించినవారు దేశక్షేమమునకు విరుద్ధముగా చేసిరని మాయభిప్రాయము. వారుగూడ కాంగ్రెసుతో చేరవలసినది. కాంగ్రెసు కార్యక్రమము, కార్యక్రమము ఒక్కటే యని యూనియనిస్టుపార్టీవారన్నుచున్నారు. అట్టిచో మెజారిటీ పార్టీవారు బాధ్యతను వహింపభయపడిరనిగాని, వోటర్ల నెదుర్కొన భయపడిరనిగాని సర్ సికందరుగారు రెండుకు తలపవలెను? మైనారిటీలను శూద్రులనుగా చేయుటలో కాంగ్రెసుకు నమ్మకములేదు. అందరికిని సమానహక్కులు, అవకాశము లుండవలెనని కాంగ్రెస్‌వారు తలచుచున్నారు. పార్టీలు రాజకీయాభిప్రాయముల ననుసరించి యేర్పడవలెను. ఇట్టి పార్టీలు స్థితిగతులనుబట్టి మారుచుండును. మతభేదముల ననుసరించి ఆలోచించువారుమాత్రమే మూడవపార్టీవారినిసమర్థింపజూచుదురు. ఈమూడవపార్టీ లేనిచో మైనారిటీవారు శూద్రప్రాయము లగుదురని వారంతురు.

(అ. ప్రె.)

వడగండ్లవాన

20 మంది చనిపోవుట

50 మంది గాయపడుట

లక్నో, మే 27:—

ఆలోగ్మాకు 17 మైళ్ల దూరమునందున్న జగేశ్వరులో కురిసిన విపరీతమైన వడగండ్లవాన మూలమున 20 మంది చనిపోయిరి. 50 మంది గాయపడిరి. జగేశ్వరులో సంతకు అత్యధిక సంఖ్యాకులు వచ్చిరి. తుపానుగాలి వీచినందున ప్రజలు చెట్టుక్రింద తలదాచుకొనిరి. చెట్టుపిరికి పడినందున పైరీతిగా ప్రమాదము తటస్థించినది.

(యు. ప్రె.)

బెంగాలు కార్మిక శాసనములు

క్రొత్తమంత్రివర్గమువారు తలపెట్టుట

కలకత్తా, మే 26:—

కార్మికమంత్రిగారు జరుగనున్న బెంగాలు రాష్ట్రీయ శాసనసభయందు రెండు కార్మిక చట్టములను ప్రవేశపెట్టదలచిరి. స్త్రీ కార్మికుల పురుగ్గ సహాయ చట్టము, కార్మిక తగవుల చట్టము. ఈ రెండుచట్టము కార్మికోద్యోగులను నియమించి, వారు యజమానులకు కార్మికుల యిబ్బందులను తెలియజేయుచుందునట్లును, తగవులు పరిష్కరించుటకు తోడ్పడునట్లు ఉద్దేశింపబడినది. కార్మికుల యిబ్బందులగూర్చి కనుగొనుచు ప్రభుత్వమువారికి ఎప్పటికప్పుడు ఎరుకపరచుచు, తగవులు పరిష్కరించుటకు తోడ్పడుచుండు ఉద్యోగులను నియమింపబడలచిరి. ఈ విషయమును కార్మికమంత్రి పత్రికా విలేకరుల సభలో ముచ్చటించునపుడు సూచించియుండిరి. మొదటిచట్టము ప్రజాభిప్రాయార్థము ప్రకటించబడినది. అభిప్రాయములు అప్పుడే వచ్చుచున్నవి.

(అ. ప్రె.)

సం॥ రా॥ గవర్నరు ప్రసంగము

నాయకుల అభిప్రాయములు

గవర్నరు క్రొత్తవిషయము లేమియు తెలుపలేదనుట

సైనిటాల్, మే 27:—

సైనిటాల్ పౌరులవిజ్ఞాపనమునకు సంయుక్త రాష్ట్రీయ గవర్నరు ఇచ్చిన ప్రత్యుత్తరమును గూర్చి అభిప్రాయ మడుగగా, పండిత గోవింద వల్లభపంతుగా రిట్లు చెప్పిరి:—

జెకైండు ప్రభువు, బట్లరు, చెప్పి యుండిన దానినే గవర్నరు చెప్పెను. క్రొత్త విషయము లేమియు ఆయన చెప్పలేదు. కావునే నిప్పుడు క్రొత్తగా చెప్పవలసిన దేమియు లేదు. మంత్రులను గవర్నరు బర్తర్ఫు చేయవలెనని కాంగ్రెసువారు కోరిన కోర్కె నంగీకరించినచో యేమి యిబ్బంది కలుగునో తెలుపవలెనని రాయబార వర్గమునందు సభ్యుడై యుండిన యొకడు కోరినను గవర్నరు ఆ ముఖ్య విషయమును గూర్చి అభిప్రాయము తెలుపక పోయెను. అన్నిటి కంటె ముఖ్యవిషయ మైన ఈ విషయమును గూర్చి అధికారులు లేయేమియు పలుకకుండిరి. గవర్నరు ఉపన్యాసముపై దీర్ఘముగా విమర్శించుటవలన కలుగుప్రయోజన మేమియు నుండదు, అలహాబాదులో వర్కింగ్ కమిటీవారు కాంగ్రెస్ వైఖరిని స్పష్టముచేసి యుండిరి. వర్కింగ్ కమిటీవారి తీర్మానము గవర్నరు నోటీసుకు రాకతప్పదు.

రాఫీ అహమ్మద్ కిడ్వాయీగారి అభిప్రాయము

ప్రాత అభిప్రాయములును, ఆలోచనా పద్ధతులను త్యజించగా పోవని గవర్నరు చెప్పినమాటలతో రాఫీ అహమ్మద్ కిడ్వాయీగా రేకీభవించుచు రాష్ట్రములలో గవర్నరులు నిరంకుశాధికారులుగా నుందురనియు, పూర్వమువలెనే ముందుగూడ గవర్నరులు తమ నిరంకుశాధికారముల నుపయోగించకుండ కొంత అడ్డుండవలెను గనుక కాంగ్రెసువారు వాగ్దానములు (ఎస్యూరెన్సులు) కోరిరనియు చెప్పెను.

మోహన్‌లాల్ సాగ్జానాగారు

గవర్నరు ఉపన్యాసము విషయమై మోహన్‌లాల్ సాగ్జానా, ఎమ్. ఎల్. ఏ., గారిట్లు చెప్పుచున్నారు:—

గవర్నరుల ప్రత్యేకాధికారములవిషయమై గవర్నరుగారు చెప్పినది కాంగ్రెసువారికి అంగీకారముగా నుండునా లేదా యని చెప్పవలసినది. గాంధిమహాత్ముడును, కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీవారును. కానిఉపన్యాసమును చదివినప్పుడు నా భావము లేవనగా, కాంగ్రెస్ మంత్రివర్గములకు సహాయము చేసెదమనియు, సానుభూతి చూపెదమనియు నిదివరకు పలికిన పలుకులనే యిప్పుడును పలుకక సంగతిసంపర్కముల నన్నిటిని, కాంగ్రెస్‌నాయకులకు వివరించి చెప్పినచో రాజకీయస్థితి యిప్పటివలె గాక మరియొక విధముదా నుండెడిదని తలచుచున్నాను.

(అ. ప్రె.)

వ్యవసాయఫలోత్పత్తి

దూరప్రాంతములకు గొంపోవుటకు రైలు సౌకర్యములు

సిమ్లా, మే 22:—

త్వరలోనే చెడిపోవునట్టి సరుకును పదిలముగ నేరు ప్రాంతములకు తీసుకొని పోవుటకు అనువుగనుండు. సౌకర్యములను ఒనగూర్చవలెననియు, అట్లుగావించిన పక్షమున వ్యవసాయ ఫలోత్పత్తి రవాణాకు చాల సహాయపడిన ట్లగుననియు, రైల్వే అధికారులకు తెలియజేయబడెను.

ఈ సందర్భమున నాకు మరికొన్ని సంగతులు తెలియుచున్నవి. పశులాధికారులు కొద్దికాలమునుండి కొన్ని పరిశోధనలను జేయుచుండిరనియు, హిందూదేశ పరిస్థితులకు తగినట్టి శ్రేష్ఠమైన శీతలపరచు పెట్టెలను కనుగొనుటకు ప్రయత్నించుచున్నారనియు నాకు తెలియుచున్నది. ఈ పరిశోధనల నిమిత్తముగ పశ్చిమోత్తర రైల్వేలో ప్రత్యేకముగ తయారు చేయబడిన "గూడ్సుపెట్టెలు" పరిక్షింపబడినట్లును, ప్రస్తుతము మూడురకముల "ట్రక్కులు" వాడబడుచున్నట్లును, తెలియుచున్నది. ఆ మూడు రకములగు ట్రక్కులేవనగా "డ్రై ఐస్, మెకానికల్, టాంక్సు". భారతదేశ పరిస్థితులకు తగినట్టి చలువపెట్టెలు కనుగొనుటలో నదినుంచుకొనవలసియుండు ముఖ్య విషయము లేవనగా, ఒక్క సంవత్సరములోనే ఉష్ణమానమునందు కలుగు అత్యధిక భేదములు, దూర ప్రయాణములు, అధిక రైలుచార్జీలు, దుర్మార్గొందర, సరుకును మొరటుతనముతో కదలించుట. ప్రస్తుతము జరుగుచున్న పరిశోధనలకు ఫలితముగా సంవత్సరమంతయును అనుకూలించు చలువపెట్టెలు త్వరలోనే ప్రవేశపెట్టుటకు వీలుండుననియు, ఈరకపు పెట్టెలలో సకలవిధము లగు సరుకులు రవాణాచేయుటకు వీలుండుననియు, ప్రస్తుతము సర్వజనసమ్మోదదాయకమైన రకపు ట్రక్కు "మెకానికల్ ట్రక్కే" అనియు నాకు తెలియుచున్నది.

సెలవుమీద ఇంగ్లాండుకు పోయియున్న సైనికాధికారులు, ఇంగ్లాండులో వాడబడెడి ఉష్ణాధిక్యపరచని పెట్టెలు ఏరీతిగ నున్నవో కనుగొని రాగోరబడియున్నట్లును, వారు తిరిగి వచ్చినతోడనే రిపోర్టులను అందజేయుదురనియు నాకు తెలియుచున్నది.

చల్లదనము నిచ్చు పెట్టెలు ప్రవేశపెట్టబడుటలో గల ప్రాముఖ్య మేమనగా, పండ్లు మొదలగు వ్యవసాయ ఫలోత్పత్తిని ఒక స్థలమునుండి మరొక స్థలమునకు భద్రముగ తీసుకొని వెళ్లుటకు వసతి యేర్పడుట అటుండ, జపాను టాస్మానియా దేశాంతరములందుండి యిప్పుడు విస్తారముగ దిగుమతి యగుచున్న వారికి ఘాటైన మందుగనుండగలదు.

సంయుక్త రాష్ట్రీయ గవర్నరు ప్రసంగము

నాయకుల అభిప్రాయములు

గవర్నరు క్రొత్తవిషయము లేమియు తెలుపలేదనుట

సైనిటాల్, మే 27:—

సైనిటాల్ పౌరులవిజ్ఞాపనమునకు సంయుక్త రాష్ట్రీయ గవర్నరు ఇచ్చిన ప్రత్యుత్తరమును గూర్చి అభిప్రాయ మడుగగా, పండిత గోవింద వల్లభపంతుగా రిట్లు చెప్పిరి:—

జెకైండు ప్రభువు, బట్లరు, చెప్పి యుండిన దానినే గవర్నరు చెప్పెను. క్రొత్త విషయము లేమియు ఆయన చెప్పలేదు. కావునే నిప్పుడు క్రొత్తగా చెప్పవలసిన దేమియు లేదు. మంత్రులను గవర్నరు బర్తర్ఫు చేయవలెనని కాంగ్రెసువారు కోరిన కోర్కె నంగీకరించినచో యేమి యిబ్బంది కలుగునో తెలుపవలెనని రాయబార వర్గమునందు సభ్యుడై యుండిన యొకడు కోరినను గవర్నరు ఆ ముఖ్య విషయమును గూర్చి అభిప్రాయము తెలుపక పోయెను. అన్నిటి కంటె ముఖ్యవిషయ మైన ఈ విషయమును గూర్చి అధికారులు లేయేమియు పలుకకుండిరి. గవర్నరు ఉపన్యాసముపై దీర్ఘముగా విమర్శించుటవలన కలుగుప్రయోజన మేమియు నుండదు, అలహాబాదులో వర్కింగ్ కమిటీవారు కాంగ్రెస్ వైఖరిని స్పష్టముచేసి యుండిరి. వర్కింగ్ కమిటీవారి తీర్మానము గవర్నరు నోటీసుకు రాకతప్పదు.

రాఫీ అహమ్మద్ కిడ్వాయీగారి అభిప్రాయము

ప్రాత అభిప్రాయములును, ఆలోచనా పద్ధతులను త్యజించగా పోవని గవర్నరు చెప్పినమాటలతో రాఫీ అహమ్మద్ కిడ్వాయీగా రేకీభవించుచు రాష్ట్రములలో గవర్నరులు నిరంకుశాధికారులుగా నుందురనియు, పూర్వమువలెనే ముందుగూడ గవర్నరులు తమ నిరంకుశాధికారముల నుపయోగించకుండ కొంత అడ్డుండవలెను గనుక కాంగ్రెసువారు వాగ్దానములు (ఎస్యూరెన్సులు) కోరిరనియు చెప్పెను.

మోహన్‌లాల్ సాగ్జానాగారు

గవర్నరు ఉపన్యాసము విషయమై మోహన్‌లాల్ సాగ్జానా, ఎమ్. ఎల్. ఏ., గారిట్లు చెప్పుచున్నారు:—

గవర్నరుల ప్రత్యేకాధికారములవిషయమై గవర్నరుగారు చెప్పినది కాంగ్రెసువారికి అంగీకారముగా నుండునా లేదా యని చెప్పవలసినది. గాంధిమహాత్ముడును, కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీవారును. కానిఉపన్యాసమును చదివినప్పుడు నా భావము లేవనగా, కాంగ్రెస్ మంత్రివర్గములకు సహాయము చేసెదమనియు, సానుభూతి చూపెదమనియు నిదివరకు పలికిన పలుకులనే యిప్పుడును పలుకక సంగతిసంపర్కముల నన్నిటిని, కాంగ్రెస్‌నాయకులకు వివరించి చెప్పినచో రాజకీయస్థితి యిప్పటివలె గాక మరియొక విధముదా నుండెడిదని తలచుచున్నాను.

(అ. ప్రె.)

కాఫీ పరిశ్రమ యభివృద్ధి

సిమ్లా, మే 18:—

కాఫీ పరిశ్రమ సర్వతోముఖాభివృద్ధిని గాంచెను. 1935-36 లెక్కల ప్రకారము కాఫీఉత్పత్తి ఎనుమతియు విస్తారముగ హెచ్చెను. 188035 ఎకరముల నేలలో ఈ సంవత్సరము కాఫీ పండెను. నిరుడు 18558 ఎకరములే పండెను. క్రొత్తగ 4587 ఎకరములు కాఫీ పంట పండెను. కాఫీ పంట విస్తీర్ణపు మొత్తములో మైసూరులో నూటికి 55 మద్రాసులో 23 కూర్గులో 21 కొచ్చిను ట్రావన్కూరులందు 1 చొ॥న ఎకరముల పంటపండెను. మదరాసు రాజధాని కూర్గు మైసూరు కొచ్చిన్ ట్రావన్కూరు సంస్థానములందే దక్షిణ ఇండియాలో కాఫీ పండుచున్నది. పదునుచేసి జాగ్రతపరచిన కాఫీ 41162079 పౌనులు ఈ సంవత్సరము పండెను.

ఎగుమతులు

1931-32 లో 156000 హండ్రెడ్వెయిటుల కాఫీ ఎగుమతి ఆయెను. 1932-33 లో 178000 1933-36 లో 186000 హండ్రెడ్వెయిటులు ఎగుమతి ఆయెను. 1934-35 లో 141000 హండ్రెడ్వెయిటులే ఎగుమతి చేయబడెను. ఈ సంవత్సరము మరల ఎగుమతులు 216000 హండ్రెడ్వెయిటులకు విస్తరించెను. ముఖ్యముగ యునైటెడ్ కింగ్డం ఫ్రాంసుకు భారతదేశ కాఫీ ఎగుమతియగును. 1935-36 లో 73000 హండ్రెడ్వెయిటులు 83000 హండ్రెడ్వెయిటులు రెండు దేశములకు ఎగుమతి ఆయెను. బెల్జియం జర్మనీ ఇటలీ దేశములకు 8000 10,000 7000 హండ్రెడ్వెయిటులు ఎగుమతి ఆయెను. ఆస్ట్రేలియాకు(న్యూజిలండుచేర్చి) 7200 నుండి 6700 హండ్రెడ్వెయిటులకు తగ్గెను. నెదర్లాండు ఎగుమతులు చెదరలేదు. 1000 హండ్రెడ్వెయిటులే ఎగుమతియగుచున్నయవి. ఏసియాటికు తర్కీకి 3000, ఇరాకోకు 1000 హండ్రెడ్వెయిటులు యగుమతి ఆయెను.

జూను జూలైలలో 902903 కాఫీ తోటలయందు పనిచేసిరి. ఇందులో 6262 మంది శాశ్వతముగ పనిచేయువారే. 1934-35 లో 101806 మంది పనిచేసిరి.

కాఫీ పంటను యభివృద్ధిచేయుటకు కాఫీ సెస్సు ఆక్టు 1935 నవంబరులో ప్రవేశపెట్టబడెను. బ్రిటిషు ఇండియా కంతకును ఈ ఆక్టు వర్తించును. బర్మాకు వర్తించదు. ఇండియాలో పండిన కాఫీ అంతపైన పన్నును విధించెదరు. బ్రిటిషు ఇండియా బర్మాలుదాటి ఎగుమతియగు కాఫీపై హండ్రెడ్వెయిటులకు ఒక రూపాయి పన్నును విధించెదరు. అంతకంటె తక్కువ పన్నును కాఫీ సెస్‌కమిటీ సిఫార్సు చేయుచో ఆప్రకారము సభాయుతుడగు గవర్నరు-జనరలు విధించును. ఇపుడు హండ్రెడ్వెయిటుకు అర్ధరూపాయి పన్నును వేయుచున్నారు. (అ. ప్రె)

నేతపరిశ్రమ

వారమునకు 40 గంటల పని

న్యూఢిల్లీ, మే 19:—

పగటున వారమునకు 40 గంటలకు మించి నేతపరిశ్రమలో పనిహండ్ర పనిచేయరాదనియు రోజంతియు పనిచేయవలసినపుడు పగటున 42 గంటలు వారమునకు పనిచేయవలెననియు 26 ప్రభుత్వములవారు అంతర్జాతీయ కార్మిక సభవారికి తెలియజేసిరి. ప్రతి ఉన్ని పట్టు జనపగోనుసార కృత్రిమపుపట్టు రకముల పరిశ్రమలు నేతపరిశ్రమలుగా నిర్వచింపబడెను.

ఇండియాప్రభుత్వమువారి ప్రాతికూల్యము

ఇండియాలో నిర్బంధముగ తప్పక వారమునకు 40 గంటలే పనిచేయుటకు వీలులేదని ఇండియాప్రభుత్వమువారు ప్రత్యుత్తరము నుడివిరి. అట్లూనర్చినచో జీవితమునకు సరిపోవు ఆర్జనను భారత కార్మికుడు చేయజాలడనిరి. ఆయాదేశపరిస్థితులను పరకు చేయక గంటలను తగ్గించుచున్న చాలకాలమువరకు కొన్ని దేశములందు ఉత్పత్తి తగ్గనని రి. దానివలన జీవిత ప్రమాణము తగ్గనని రి. (అ. ప్రె.)

కలకత్తా బొంబాయి విశ్వవిద్యాలయములు

(:o:)

పరీక్షలు సమాన మని అంగీకరింప కుండుట

బొంబాయి, మే 27:—

బొంబాయి విశ్వవిద్యాలయమునకు చెందిన విద్యార్థులకు కలకత్తా విశ్వవిద్యాలయమున గల రసాయనములను తొలగింప వలెనని సిండికేటువారు సెనేటుకు శిఫార్సు చేసిరి. దీని విషయమై విచారింపగా కలకత్తా విశ్వవిద్యాలయమున బి. కాంపరీక్షయం దుత్తీర్ణుడైన విద్యార్థి బొంబాయి విశ్వవిద్యాలయమున యల్. యల్. బి. లో చేరవలెను. కాని బొంబాయి విశ్వవిద్యాలయమువారి రుసుములకు సమ్మతింపలేరు. కలకత్తా విశ్వవిద్యాలయమునకు చెందిన ఇంటరు ఆర్ట్సు, ఇంటరు సైన్సు, బి. ఎ., బి. యస్. సి., యల్. యల్. బి. పరీక్షలు మాత్రమే బొంబాయి విశ్వవిద్యాలయమునకు చెందిన ఇదేమాదిరి పరీక్షలకు సమానమని ఒప్పుకొనిరి. (అ. ప్రె)

చరిత్రాత్మకమైన పత్రము

మాస్కోలెనిన్ మ్యూజియం ప్రదర్శనశాలలో ప్రదర్శింపబడుట

(వాయు టపామార్గం)

మాస్కో, మే 28:—

ముప్పదియేండ్లక్రిందట, జార్జి లాన్సుబరీ, మాక్సిం గోర్కీగార్ల సహాయముతో, జోసెఫ్ ఫెల్సు అను నొక ఆంగ్లేయునిబద్ధనుండి. లండను నగరమునందు, లెనిన్, ట్రాట్స్కీ, స్టాలిన్, విరోషిలవ్, జినోవిఫ్‌వార్లు ఋణమును పుచ్చుకొనియుండిరి. వారందరును కలిసి జోసెఫ్ ఫెల్సుగారికి వ్రాసియిచ్చిన ప్రామిసరీ నోటు, ఇటీవల మాస్కోనగరమున లెనిన్ మ్యూజియమునందు జరిగిన ప్రదర్శనములోనుంచబడిన చరిత్రాత్మకమైన పత్రములలో నొకటియైయుండెను. బాల్షివిక్ పార్టీ అత్యవసరముగ చెల్లింపవలసియుండిన బాకీలను చెల్లించుటకై ఆ జాయింటు ప్రామిసరీ నోటు వ్రాసియివ్వబడెను.

ఏసమయమున ఆపత్రము వ్రాసియివ్వబడెను?

రష్యన్ సోషల్ డెమొక్రాటిక్ పార్టీయొక్క పంచమ కాంగ్రెసు ముప్పదేండ్లక్రిందట లండన్ నగరమున సమావేశమై యుండెను. దేశభ్రష్టులై యుండియైనా లేక "జారు" చక్రవర్తిగారి పోలీసులను మోసపుచ్చియైనా లండన్ నగరమునకుచేర్చి ఆ పంచమ కాంగ్రెసునందు ప్రతినిధులుగ పాల్గొన్నప్పుడు ఆ ప్రామిసరీనోటు వ్రాసి యివ్వబడియుండెను.

పంచమకాంగ్రెసుయొక్క ప్రాముఖ్యం

ఆ పార్టీ జరిపిన కాంగ్రెసు లన్నిటిలోనికి లండనునగరమునందు గూడిన పంచమ కాంగ్రెసు చాల ముఖ్య మైనది. ఏలయనగా. 1917 వ సం. నందు సంఘటించిన చరిత్రలో ద్రోహకరముగ తరువాత ప్రవర్తించినట్టి మెన్షివిక్కులను పార్టీని పరాజితులు గావించి విప్లవపార్టీయనుబోల్షివిక్కులు చాల ముఖ్యమైన విజయమును బడసినది యీ లండన్ సమావేశమునందే ఈలండన్ కాంగ్రెసును గూర్చియే తరువాత నొకానొక సందర్భమున స్టేలిన్‌గా రిట్టు చెప్పియుండిరి.

"యావద్ రాష్యాలోను మందం జవేయు కార్మికులనెల్ల ఐక్యపరచి, విప్లవకర సామ్యప్రజా పార్టీయొక్క ధ్వజముక్రిందికి అందరిని దెచ్చి అఖిల రష్యాపార్టిని సిద్ధింపజేసినది యీ కాంగ్రెసే."

ఆ రెండు పార్టీలభేదమేమి?

ప్రతిపక్షమువారందరును యేకమై, నగరవాసులగు లిబరలుల నాయకత్వముక్రింద గవర్నమెంటుతో పోరాడవలెనని మెన్షివిక్కు పార్టివారు ఆ కాంగ్రెసుతో వాదించిరి. కాని బోల్షివిక్కుల వాదం ఏమనగా, విప్లవకారులగు కర్షకులే ప్రజానాయకుని ఆధిపత్యముక్రింద, జారు సామ్రాజ్య తత్వములో నేగాక, లిబరల్ నగరవాసులతో గూడ పోరాడవలెనని పట్టుకుదకు బోల్షివిక్కువాదమునకె విజయము సిద్ధించినది.

కాంగ్రెసుకు హాజరైన ఘనులు

లెనిన్, స్టేలిన్, విరోషిలవ్, ట్రాట్స్కీ, జినోవీ, ఇతర నాయకులందరును లండన్ కాంగ్రెసుకు హాజరైయుండిరి. ఆ సమయమున బోల్షివిక్ పార్టీ, ఆర్థికముగ, మిగుల కష్టదశలలో నుండెను. జార్జిలాన్సుబరీ, గోర్కీగార్లు సహాయముచేత జోసెఫ్ ఫెల్సు అను ఆంగ్లేయుని వద్దనుండి ఋణము గైకొనబడెను.

ఋణము చెల్లించబడెనా? ఎప్పుడు?

1908 వ సంవత్సరము జనవరి మొదలు తారీఖున ఆ ఋణము చెల్లింపబడవలసియుండెను. కాని ఆ ఋణము సకాలమున చెల్లింపబడియుండలేదు. అయినను ఋణము సంగతి మాత్రము మరువబడలేదు. 1928 వ సం॥లో సోవియట్ యూనియనుయొక్క కమ్యూనిస్టు పార్టీ ఋణమును చెల్లించి వేసెను. పదిమంది కాంగ్రెసుకు డెలిగేట్లుగ వచ్చినవారు వ్రాసియిచ్చిన పత్రమును జోసెఫ్ ఫెల్సుగారు తిరిగి యిచ్చివేసిరి ఆ ప్రామిసరీనోటు యిపుడు మాస్కోనగరములోని లెనిన్ మ్యూజియమునందున్నది.

రావుబహాదూర్ వైద్యనాథన్‌గారు

వ్యవసాయపరిశోధన సాంకేతికములను అభ్యసింప ఇంగ్లాండు కేగుట

(మా ప్రత్యేకవిలేఖరి)

సిమ్లా, మే 22:—

వ్యవసాయ సాంకేతికములందు నిపుణతగలవారిలో అగ్రగణ్యులగు డా॥ ఫాస్టర్, డా॥ విమార్టుగార్లతోగూడ కలిసి, ఇంగ్లాండులోని పొలములలో వ్యవసాయ పరిశోధనసాంకేతికములను అభ్యసించుటకై, ఇంపీరియల్ అగ్రికల్చరల్ రిసర్చికౌన్సిలువారు, తమ సాంకేతికనిపుణులగు రావుబహాదూర్ యం. వైద్యనాథన్‌గారిని రానున్న నెలలో ఇంగ్లాండుకు పంపనున్నారనియు, వైద్యనాథన్‌గారు ఇంగ్లాండులో ఆరునెలవరకు ఉండి తిరిగి వచ్చునని తెలియుచున్నది.

స్టేటు కౌన్సిలు

సిమ్లాలో స్టేటుకౌన్సిలు 18/9 తేదీన ప్రారంభించుటకు నిశ్చయింపబడెను.

తాత్కాలికమంత్రుల భావికార్యక్రమము

సోషలిజమును ప్రతిఘటించుటకు క్రొత్తపార్టీ నేర్పఱచు సంకల్పము

సిమ్లాలో మంత్రులచర్చ

సిమ్లా, మే 27:—

మైనారటీ ప్రభుత్వము నేర్పడియున్న ఆరు రాష్ట్రములలోను మంత్రివర్గముల నెదుర్కొనుచున్న సమస్యలవిషయమై ఒకరి యభిప్రాయముల నొకరు తెలిసికొనుటకుగాను పశుపుష్టి మహాసభకువచ్చిన మంత్రులు నేడు సెనిలోహోటెలులో సమావేశమైరి. ఈసభ సంయుక్త రాష్ట్రములనందలి మంత్రియగు కొట్రా రాజాగారి ఆహ్వానమున సమావేశ మయ్యెను. ఇతరవిషయములతోబాటు "కాంగ్రెస్ మహాసభయొక్క సవాలు" నెదుర్కొనుటకు తామవలంబింపవలసిన పద్ధతిగూర్చి సభవారు విచారించిరి. దేశములో వ్యాపించుచున్న సోషలిజమును ప్రతిఘటించు నుద్దేశముతో అఖిలభారత రాజకీయ పార్టీ నొకదాని నేర్పరుపవలెనను సూచన యొకటై యుండెను. పార్టీయొక్క ప్రారంభ

ఆంధ్రదేశవార్తలు

తెనాలి

మహమ్మదు ప్రవక్తగారి జన్మదినోత్సవము

(స్వకీయవిలేఖరి)

తెనాలి, మే 24:—

మహమ్మదు ప్రవక్తగారి జన్మదినోత్సవము 23-5-37 వ తేది సాయంకాలం 6 గంటలకు గాంధీ ఇర్విన్ పార్కునందు తెనాలి సీరత్ కమిటీవారి యాజమాన్యమున జరుపబడెను. తెనాలి డిప్టీ కలెక్టరుగారు ఆర్. సి. రఘోమహాశయగా రధ్యక్షతవహించిరి. ప్రథమమున ఖోరానునుండి స్మృతులు జదువబడెను. తరువాత ప్రవక్తను గూర్చి స్తోత్రపద్యములు జదివిరి. యీ క్రింది వారు మహమ్మద్ ప్రవక్తగారిని గురించి వారి అచంచలభక్తిని గురించి విపులముగా ఉపన్యసించిరి. (1) వారణాసి సత్యనారాయణ శాస్త్రి, (2) మతుకుమల్లి లక్ష్మీనరసింహారావు (3) అలిజనాబ్ మహబూబ్ అలిసాహెబు బహదూరు హెడ్డుమాష్టరు హైస్కూలు కర్నూలు (4) అలిజనాబ్ ఉమర్ అలీసా కవి (5) వేదాంతం లక్ష్మీకాంత కవిగారు అధ్యక్షునికి వందనములతో సభ విరమింపబడెను.

అల్పాహార విందు

తెనాలిలో వర్తకశ్రేష్ఠులగు కొమ్మూరు కాశీ విశ్వనాథం శ్రేష్ఠిగారి ముంగీభవనమున 23-5-37 వ తేది సాయంకాలం 5 గంటలకు జనవాణీ పత్రికాసంపాదకులగు ఆంధ్రభాషాభిమాని తాడి ధర్మారావు నాయుడు బి. యె. గారికిని, ప్రజామిత్ర పత్రికాసంపాదకులగు గూడవల్లి రామబ్రహ్మం చౌదరిగార్లకు అల్పాహారవిందు గావింపబడెను. విందునకు తెనాలి మునిసిపల్ కమీషనరు యస్ కృష్ణయ్యచెట్టి బి. యె. బి. యల్. పర్వతినేని వీరయ్యచౌదరి వగైరా ప్రముఖులు విచ్చేసిరి. పత్రికాసంపాదకుల కిరువురికిని కంఠహారములు శ్రేష్ఠిగారు సమర్పించి తిమ ఆమోదమును వెలిబుచ్చిరి.

తెనాలి గోసంరక్షణ సంఘము

తెనాలి గోసంరక్షణ సంఘమునకు బియ్యపు శ్రీనివాసరావు గోవుల సంరక్షణనిమిత్తము ధర్మముగా రు. 105-12-0 లు నొసంగిరి. వీరు ప్రతి మాసమునందును వసూలుజేసి చేరిన మొత్తమును గోశాల కొసంగుదురు.

ధర్మవరము

చింతలపల్లె కాల్వలు గ్రామములలో కలవరపాటు

(స్వకీయవిలేఖరి)

ధర్మవరము, మే 24:—

19-5-37 వ తేదిని జరిగిన కాల్వల యనంతరవృత్తాంతము లిట్లు తెలియవచ్చినవి. అనంతపురములో మరియొక్కని స్థితి యపాయకరమగానున్నదనియు, దాదాపు 18 మందికి చిన్నవి పెద్దవియైన ఘాతములు కలిగినవనియు, సంఘర్షణము జరిగిన ప్రాంతమునకు చనిపోయిన వారియు, దెబ్బలు తగిలినవారియు బంధుమిత్రులువచ్చి విలపించుచుండ నాదయను యదృశ్యమును జూచి యధికారులుకూడ కన్నీరు గార్చవలసివచ్చెననియు, నింతవరకు 11 మంది మాత్రమే నిర్బంధింపబడిరనియు, రిజర్వుపోలీసు దళమును పోలీసువారును పట్టుదలతో పరిశోధన సాగించుచుండ వీరినిజూచి చుట్టుపట్ల గ్రామస్థులు కలవరము చెందుచున్నారనియు, ముష్టూరు గ్రామములో చాలమందియు, చుట్టుపట్ల గ్రామములో కొంతమందియు పరుగెత్తిపోయినారనియు తెలిసినది.

కొట్టములు గడ్డివాములు కాలిపోవుట

బుక్కపట్టణమునకు సమీపమున నున్న కొడిమిగానిపల్లెలో గత శుక్రవారము దాదాపు పదునైదు కొట్టములు, పదునైదు కొప్ప గడ్డివాములు కాలపోయిన వనియు బుక్కపట్టణ గ్రామస్థులు సకాలములోవచ్చి యగ్ని నార్పివేసియు, లేకున్న నింక నెక్కువగా నష్టము సంభవించెడి దనియు తెలిసెను. పగటిపూట నీ ప్రమాదమును సంభవించుటచే ప్రాణనష్టము లేదు. ఒక బాలిక యగ్నిలో నేమైనేసి కాల్చుచుండ మిణుగురులు సమీపముననున్న కొట్టముపైబడి యది యంటుకొని యంతట వ్యాపించినదట.

కాంగ్రెసు ప్రచారము

శ్రీయుత హట్టి శంకరరావుగారు మేడాపురము, జ్వాలాపురము, అప్పరాజెర్లపుల గ్రామకాంగ్రెస్ కమిటీల స్థాపించ వచ్చిరి. ఈ తాలూకాలో ప్రతి గ్రామమున నిట్లు చేయవలెనని వీరు సంకల్పించియున్నారు.

తెనాలితాలూకా కాంగ్రెసు వర్కింగుకమిటీ అవసరసమావేశము

తెనాలిలో కాంగ్రెసు భవనమునందు 29 వ తేదీ సాయంత్రం 3 గంటలకు జరుపబడును. కాన సభ్యులు తప్పక వచ్చుటయే ప్రార్థితులు.

నల్లూరు రాజయ్య
ప్రెసిడెంటు

శ్రీకాకుళం

ఎలక్ట్రిసిటీలైసెన్సు

(స్వకీయవిలేఖరి)

శ్రీకాకుళం, మే 23:—

శ్రీకాకుళం మ్యూనిసిపల్ ఏరియాలోను, సుజరాతీపేట పంచాయతీబోర్డునందును ఎలక్ట్రిక్ దీపములను వెలుగుచేయుటకు గవర్నమెంటువారు మెస్సర్సు మెక్లీక్ కంపెనీవారికి లైసెన్సు నొసంగిరని తెలియుచున్నది.

ఈ కంపెనీ షేర్ హోల్డర్ల కంపెనీ. యిందుకు శ్రీకాకుళం వాస్తవ్యులుకూడా చాలావఱకు షేరుహోల్డర్లుగా నున్నారు.

సహకారప్రచారము

ఉత్తర విశాఖపట్టంజిల్లాయం దంతటను సహకారప్రచారమును మ॥ మండా వెంకటజోగన్న భుక్త (జిల్లాకమిటీమెంబరు)గారిని నియమించిరి. వీరును, ఓలేటి నరసింహస్వామి, బరాటంరమణయ్యశెట్టి, బి. ఏ. బి. ఎయల్. గండికోట సత్యనారాణమూర్తిగార్లు 20, 21 తేదీలందు ఈపట్టణమునందు సహకారప్రచారము, శిక్షణాతరగతియం దుపన్యాసములు నొసంగిరి.

పైవిధముగా ఈ ఉ॥ వి॥ జిల్లాలో నరసన్నపేట, పెక్కలి, పాతపట్నం, ఇచ్ఛాపురంలలో శిక్షణాతరగతులను, ప్రచారమును గావింపుచున్నారు. వీరు ప్రజలకు అప్పనుండి విముక్తులు సులువుగాయగుటకు తమతమ అవసరములకు భూమితనఖాబ్యాంకులను ఉపయోగపఱచుకొనుటకు మెందలగు విషయములను విశదముగా తెల్పుచున్నారు.

ఉ॥ వి॥ జిల్లాతాత్కాలిక కాంగ్రెసుసంఘము

ఈసంఘముకూడు జిల్లాలో సంచారకార్యక్రమమును ఈనెల 26, 27 తేదీలనుండి ఏర్పాటు జేసి కాంగ్రెసు మెంబర్లను చేర్చుటయు, కాంగ్రెసు ప్రచారము గావించుటయు జరిపించునని తెలియవచ్చు చున్నది. ఇందు కొందఱు సభ్యులు పనిచేయరని తెలియుచున్నది.

ఆదవాని

శ్రీ నవచండీ యాగ
శ్రీ రుద్రస్వాహాకార
శ్రీ శంకరజయంతీ మహోత్సవములు

(స్వకీయవిలేఖరి)

ఈశ్వరనామ సంవత్సరము వైశాఖ శుక్ల 10 బుధవారము నుండి వైశాఖ శుక్ల 15 మంగళవార పర్యంతము ఏడుదినములు ఆదవాని గ్రామమునందు శ్రీవాలుకా శంకరాలయమునందు శంకర భక్త సమాజమువారును అద్వైత ప్రబోధక సంఘమువారును, ఇతర పౌరులును అందరును గలిసి, నవచండీ యాగము, రుద్రస్వాహాకార యాగము, శ్రీ జగద్గురు శ్రీ శంకరాచార్య జయంతీ మహోత్సవములు అతివైభవముతో జరిపిరి. ఈ సప్తాహమునందు ప్రతి దినము ఉదయము 6 గంటలనుండి 12 గంటలవరకు జప, హోమ, పారాయణ, పూజా, ప్రస్థాన త్రయ భాష్య ప్రవచనములును, మధ్యాహ్నము అశేష బ్రాహ్మణ సమారాధనము సాయంకాలము 4 గంటలనుండి 7 గంటలవరకు అద్వైతసిద్ధాంత మహోత్కృష్టతను గూర్చి పండితోపన్యాసములును, రాత్రి 9 గంటలనుండి హరికథా కాలక్షేపమును జరుగుచుండెడివి. ఈ ఉత్సవకార్య భారమును, బ్రహ్మశ్రీ హోలహర్వి భాస్కరాచార్య, శ్రీనివాసశాస్త్రులుగారులను, అలూరు సాధు శ్రీనివాసశాస్త్రులుగారును, మతాధికారి వెంకోబశాస్త్రులుగారును, కథాగానము చిదంబరభట్టుగారును, మహాసమర్థతతో నిర్వహించిరి. బ్రహ్మశ్రీ విద్వాన్ తొగర్చేటి భాస్కరశాస్త్రిగారును గడి హనుమంతభట్టుగారును, కోశిని, మూసలదొడ్డి జహగీర్దార్ రామచంద్రభట్టుగారును, యాడికి శుభ్రపటి తిప్పయ్యగారును సర్వవిషయములందు పాల్గొని పని చేయుచుండిరి. బ్రహ్మశ్రీ బల్లారి వేదాంత విద్వచ్ఛిరోమణి, వెంకటరమణ శాస్త్రులుగారు అద్వైత మత రహస్యముల గూర్చి విపులముగా నుపన్యసించి, సభ్యుల నానందాబ్ధి నోలలాడించిరి. పూర్ణిమా మంగళవారము 25-5-37 రాత్రి శ్రీ జగద్గురు శంకరభగవత్పూజ్యపాదులవారి ఊరేగింపు టుత్సవముగ మహావైభవముగ జరిగినది. బ్రహ్మశ్రీ తొగర్చేటి సుబ్బరాశాస్త్రిగారు, మదరాసు శ్రీ ఓంకార దైవప్రచారిణీ సంఘమువారి గ్రంథములను, ఓంకార పటములను, సభ్యమహాశయుల కెల్లరకు బంచిపెట్టిరి.

అంతటితో నీ మహోత్సవములు సమాప్తి నందినవి.

రేపల్లె

నాయకులరాక

రేపల్లె, మే 26:—

నిన్న సాయంకాలము శ్రీయుత కల్లూరి చంద్రమౌళి యం. యల్. ఎ. గారు, నేతి చలపతిగారును క్రొత్తపట్టణములో అరెస్టు అయి రేపల్లె సబ్ జైలులో వుంచబడినవారి సౌకర్యమును విచారించుటకు రేపల్లెకు విచ్చేసిరి. (స్వ. వి.)

రాజమండ్రి

(స్వకీయవిలేఖరి)

సుడిగాలి

రాజమండ్రి, మే 25:—

నిన్న రాత్రి, ఎనిమిది గంటల ప్రాంతమందు తీవ్రమగు సుడిగాలి బయలుదేరెను. కొద్దిగా వానకూడ నుండెను. ఈగాలివానచే పట్టణములో అనేకచెట్లు వేళ్లతోకూడ కూలిపోయెను.

క్రొత్తపట్టణము లాఠీచార్జిబహిరంగసభ

క్రొత్తపట్టణము లాఠీచార్జిని ఖండించుటకుగాను ఆదివారము సాయంకాలము మ-రా-శ్రీ, నండూరి ప్రసాదరావుగారి అధ్యక్షత క్రింద శ్రద్ధావంత ఘాటులో బహిరంగసభ జరిగెను. మ-రా-శ్రీ, రామచంద్రుని వెంకటప్పగారును, పారుపూడి సత్యనారాయణగారును, తదితరులును దొరతనమువారియొక్కయు, పోలీసువారియొక్కయు చర్యను ఖండించుచు ఉపన్యసించిరి.

తిలకుటూర్న మెంటు

తిలకుటూర్న మెంటు యీనెల 22 తో పూర్తి అయ్యెను ఆనాడు బంతి ఆటలో ఘయినల్సు ఆడబడెను. స్పోర్టుమన్ క్లబ్బువారు రైజింగ సన్ను ఒక గోలుతో ఓడించిరి. ఆటల యనంతరము బహిరంగసభ జరిగెను. ఈసభకు పోలీసు డిప్యూటిసూపరింటెండెంటుగారగు శ్రీయుత ఎస్. విజయరంగం నాయుడుగారు అధ్యక్షతి వహించిరి. ఆటలలో గెలుపొందినవారికి అధ్యక్షులు బహుమతుల నిచ్చివేసిరి.

కీ॥ శే॥ వల్లూరి సూర్యనారాయణరావు పంతులుగారు

రావుసాహెబు అదుర్తి రామారావు, ఎడ్యుకేషనలు చారిటీసు యొక్క ట్రస్టీలు 28 వ తేదిని సమావేశమై మ-రా-శ్రీ, వల్లూరి సూర్యనారాయణరావు పంతులుగారి మరణమునకు తమ విషాదరమును వెలిబుచ్చిరి.

నరసాపురం

